# క్రాంతి

లోపలి పేజీల్లో....


ఆయిల్‌పూల్ .... ..... 7

పెండింగ్‌ఫైళ్ళు .... .... 15

సునీత్‌కువార్ ఘోష్ ఇంటర్‌వ్యూ .... .... 22



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధికార పత్రిక

సంపుటి : 20 సంచిక : 5, 6 సెప్టెంబరు – డిసెంబరు 1997 వెల : రెండు రూపాయలు


## సామ్రాజ్యవాద వ్యతిరేక

# స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకుపోదాం !

# సామ్రాజ్యవాదం, ప్రతీఘాతుక శక్తులన్నింటి బారి నుండి మన దేశాన్ని విముక్తిచేద్దాం !!

అధికార మార్పిడి జరిగి యాభై సంవత్సరాలైన తర్వాత కూడా భారతదేశం **1947**కి ముందుకాలంలో వలె సామ్రాజ్యవాదులకు ఊడిగం చేయడాన్ని కొనసాగిస్తూనే వుంది. అప్పటికీ యిప్పటికీ తేడా ఏందంటే, సామ్రాజ్యవాదులిపుడు తెరవెనక వుండి దారాలు లాగుతుండగా వారి భారతీయ ఏజెంట్లు సామ్రాజ్యవాదుల బాణీకి అనుగుణంగా భారత రాజకీయ, ఆర్థిక రంగస్థలంమీద తోలుబొమ్మలాట ఆడుతున్నారు. బ్రిటీషువారి స్థానంలో ప్రపంచంలో ఏది అత్యంత బలమైన శక్తి అన్న ప్రాతిపదికమీద వివిధ సామ్రాజ్యవాద శక్తులు యిపుడు మన దేశంపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ప్రపంచ అధికార శక్తిగా బ్రిటన్ క్షీణించిపోవడంతో **1947** తర్వాత భారత ఆర్థిక వ్యవస్థపై, రాజకీయాల్లో అమెరికా పెత్తనం మొదలైంది. **1960**ల చివరలో ఒక నూతన సూపర్‌పవర్ ఆవిర్భావంతో భారతదేశంపై సోవియట్ సామ్రాజ్యవాద ఆధిపత్యం గుర్తించదగ్గ అంశంగా నిలిచింది. **1980**లలో బలహీనపడి **1989**లో సోవియట్ యూనియన్ కుప్పగూలేంతవరకు యీ పరిస్థితి కొనసాగి తిరిగి మరోసారి మనదేశంపై అమెరికా సామ్రాజ్యవాదుల ఆధిపత్యం మొదలైంది. నేడు అమెరికా ఆర్థికశక్తి క్షీణించి జపాన్, యూరప్‌లు ప్రధాన పోటీదారులుగా ఎదుగుతుండడంతో అమెరికా ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ వివిధ సామ్రాజ్యవాద శక్తుల మధ్య తీవ్రమైన కుమ్ములాట జరుగుతోంది. అందుచేత దాదాపు వెనకబడిన దేశాలన్నింటిలాగే భారతదేశం కూడా సామ్రాజ్యవాదులు మన సంపదలను లూటీచేయడానికి సహజవనరులను దోచుకోవడానికి, శ్రామికులను కారుచౌకగా కొల్లగొట్టడానికి తగిన వేదికగా, ఆటస్థలంగా మారిపోయింది. సామ్రాజ్యవాదుల ఏజెంట్లూ, శ్వేతపాలకుల నమ్మినబంట్లూ, దేశాన్ని తెగనమ్మడానికీ సామ్రాజ్యవాద రక్కసి పాదాలకు మన ప్రజలను కట్టిపడెయ్యడానికి కుమ్మక్కు అయిపోవడం ద్వారానే యిది సాధ్యమవుతుంది. కేవలం యీ లక్ష్యసాధనకోసమే సామ్రాజ్యవాద తొత్తులు భారతదేశంలోనే కాదు విదేశాల్లోనూ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలను ఘనంగా జరపాలని చూస్తున్నారు.

అయితే దేశంలోని విశాల ప్రాంతాల్లోని ప్రజానీకం వీరి దుష్టపన్నాగాలకు తలవొగ్గడంలేదు. ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ భవనాలన్నింటినీ అలంకరించి అన్ని పాఠశాలలకు, ప్రభుత్వ సంస్థలకు, ప్రభుత్వాంగాలకు స్వర్ణోత్సవాలను పెద్దయెత్తున జరపాలని ఆదేశించగా మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో ఆగస్టు **15, 1997**ని ప్రజలు చీకటిదినం (బ్లాక్‌డే)గా జరుపుకున్నారు. ఈ గత యాభై సంవత్సరాల స్వాతంత్ర్యం దేశప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదనీ, సోకాల్డ్ ప్రజాస్వామ్యపు కపట నాటకాన్ని స్వాతంత్ర్య బూటకపు స్వభావాన్ని చాటిచెప్పేందుకు, మన దేశ ప్రజలపై కొనసాగుతున్న దోపిడీ, అణచివేతలను వ్యతిరేకించేందుకు బ్లాక్‌డే ఒక చిహ్నంగా నిలుస్తోంది.

## దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు

సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) పార్టీ నల్లజెండాలను ప్రతిష్టించి వేలాది గ్రామాల్లో, బస్తీల్లో, ఫ్యాక్టరీల్లో, గనుల్లో ప్రదర్శనలతో ఊరేగింపులతో, బహిరంగసభలతో ఆగస్టు 15ని బ్లాక్‌డేగా పాటించింది. పార్టీ తనకు పలుకుబడి వున్న ప్రాంతాల్లో స్వర్ణోత్సవాలను బహిష్కరించమని, నల్లజెండాలను వేలాడదీయాలని స్థానిక ప్రభుత్వాంగాలను హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో స్థానిక అధికారులు ముఖం చాటేయడం ద్వారాగానీ, ఎలాంటి చొరవా ప్రదర్శించకపోవడం ద్వారా గానీ అనేక ప్రభుత్వాంగాలూ, సంస్థలూ స్వర్ణోత్సవాలను జరుపుకోలేకపోయాయి.

మణిపూర్‌లో నాలుగు అజాఉత ఉద్యమ సంస్థలు ఆగస్టు 14 రాత్రి 7 గంటల నుంచి 23 గంటలపాటు ప్రజా కర్ఫ్యూ పాటించాలని సంయుక్తంగా పిలుపునిచ్చాయి. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌పై యీ పిలుపు విశేషంగా ప్రభావం చూపింది. అస్సామ్, త్రిపుర రాష్ట్రాల్లో బాయ్‌కాట్‌లు, బంద్‌లు, ప్రజాకర్ఫ్యూ పిలుపుల మధ్య మిలిటెంట్లు ఒక వంతెనను పేల్చివేసి ఆరుగురిని చంపారు. అస్సాంరాష్ట్రం మొత్తంపై యీ బంద్ ప్రభావం విశేషంగా పడింది. ఉల్ఫా ఆగస్టు 15 ఉదయం నుండి ఆరు గంటల పాటు జనతా కర్ఫ్యూకి పిలుపివ్వగా, అఖిల బోడో స్టూడెంట్స్ యూనియన్ (ABSU) 36 గంటల బంద్‌ని ప్రకటించింది. దీని ఫలితంగా స్వర్ణోత్సవాల సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి పాల్గొన్న ఒక ప్రదర్శనలో కేవలం 250 మంది మాత్రమే పాల్గొన్నారు.

1947 స్వాతంత్ర్య ప్రహసనంలో తామొక భాగమని ఎన్నడూ భావించని నాగాలాండ్‌లో యిటీవల శాంతి ఒప్పందాలు జరిగినప్పటికీ ముఖ్యమంత్రి స్వాతంత్ర్యోత్సవ ఉపన్యాసం సాంప్రదాయికంగా జరిగే ధన్యవాద సమర్పణ కార్యక్రమంతో కాక బాంబుపేలుళ్ళతో ముగిసింది. నిజానికి నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఇసాక్-ముయ్‌వా) పార్టీ ఆగస్టు 14న నాగా స్వాతంత్ర్య దినం 50వ వార్షికోత్సవాన్ని జరిపింది. 50 సం॥ల క్రితం యిదేరోజున నాగా తిరుగుబాటు నాయకుడు ఫిజో నాగాలు స్వతంత్రులని ప్రకటించాడు. ఈ సంవత్సరం ఆగస్టు 14న నాగా జాతీయ పతాకను ఆవిష్కరించడమేకాదు, నాగా ఉద్యమ స్థావర ప్రాంతాల్లో ఇసాక్ సువు ప్రసంగాన్ని చదివి వినిపించారు. మొత్తం కాశ్మీర్‌కే అదొక నిరసనదినం. ఆరోజు పేలుళ్ళు, విస్ఫోటనాలు మాత్రమే స్వర్ణోత్సవాలను నడిపించాయి. దీనికితోడుగా దేశంలోని పలు ప్రాంతాల్లో దళితులు ఆగస్టు 15ని బ్లాక్‌డేగా జరపమని ప్రకటించి నల్లజెండాల ప్రదర్శనలు నిర్వహించారు. తాము ఆనాడు ఎందుకోసం పోరాడామో ఆ విధంగా నేటి భారతదేశం లేదని ప్రకటిస్తూ, పెద్ద సంఖ్యలో స్వాతంత్ర్య పోరాటకారులు ప్రజాస్వామిక సంస్థలు, దేశభక్తిపరులు స్వర్ణోత్సవాలకు వ్యతిరేకంగా ప్రకటనలిచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. బెంగళూరులో సైతం కర్నాటక రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్మికులు ప్రభుత్వ రవాణావ్యవస్థను విభజించడానికి వ్యతిరేకంగా ఆగస్టు 14 నుంచి ఆరు రోజులు సమ్మెను నిర్వహించారు. ఒకవైపు స్వర్ణోత్సవాలు కొనసాగుతుండగా వందమంది కార్మికుల్ని అరెస్టుచేయడమేగాక యూనియన్ ప్రధాన కార్యదర్శిని జైలుకి పంపించారు.

మహారాష్ట్రలో ఉపముఖ్యమంత్రి గోపినాథ్ ముండే నాగపూర్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తుండగానే రాజు గణపత్ మేశ్‌రామ్ అనే దళిత యువకుడు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంకా యిలా నిరసన రిపోర్టులెన్నో వస్తున్నా పత్రికలు స్వర్ణోత్సవాలకిచ్చినంత ప్రాధాన్యతను వాటికి యివ్వలేదు.

వాస్తవానికి ప్రతి ఆగస్టు 15 నాటికి నిరసన ప్రదర్శనల సంఖ్య పెరుగుతూండడమేగాకుండా కుహనా స్వాతంత్ర్యాన్ని, తప్పుడు ప్రజాస్వామ్యాన్ని గ్రహించే ప్రజల సంఖ్య కూడా మరింతగా అధికమవుతూవస్తోంది. ఈ దేశం మొత్తంగా కింది నుండి తిరుగుబాట్లకు దిగడమేకాదు, అన్ని రాజకీయ పార్టీల దగాకోరు, దురాశా, గూండాగిరి పద్ధతులు పూర్తిగా చీదర కల్గించడమేగాదు, తెల్లదొరలకు ఊడిగంచేస్తున్న పాలకుల బానిసత్వం వికారం కల్గించడమేకాదు, వీటన్నింటికంటే మించి యీ 50 సం॥లలో ప్రజల పరిస్థితి మరింతగా దిగజారిపోతూ వస్తోంది. గిరిజనులు, రైతాంగం, కార్మికులు చివరకు మధ్యతరగతిలోని పలు పెద్ద విభాగాలపై దోపిడీ అణచివేతల భారం కూడా పెరుగుతూంది. ఈశాన్య భారతం, కాశ్మీర్, పంజాబ్‌లలో అణచివేయబడిన జాతులు తీవ్ర నిరగింధాన్ని చవిచూడడమేగాక భారత సైన్యంచే భౌతికంగా నిర్మూలింపబడుతున్నాయి. ఇంకా యితర జాతులెన్నో తమ ఉనికి అణచివేతకు గురవడం ద్వారా, తమ సాంప్రదాయిక భాషలపై హిందీ, ఇంగ్లీషులను రుద్దే కేంద్ర విధానాల ఆధిపత్య ధోరణుల ద్వారా పలు అవమానాల పాలవుతున్నాయి. దళితులు అవమానాలకు, కులపరమైన అగౌరవాలకు గురవడం, అగ్రకుల భూస్వామ్యశక్తుల, పోలీసులచేత చంపబడడం కూడా కొనసాగుతోంది. స్త్రీలు పితృస్వామిక అణచివేతతో పాటు సామ్రాజ్యవాద సంస్కృతి, మార్కెట్ ఎకానమీల పెనుదాడుల ద్వారా లైంగిక దోపిడీకి కూడా గురవడం పెరుగుతోంది. మరోసారి ముస్లిం వ్యతిరేక, సిక్కు వ్యతిరేక కార్యక్రమం ఎప్పుడు విరుచుకుపడతాయో తెలియని పరిస్థితుల్లో మైనారిటీలు నేడు పెరుగుతున్న అభద్రతా భావంతో జీవిస్తున్నారు. ఇంకా ఉపాధి కరువవుతున్న భయంకర భవిష్యత్తును విస్తృతసంఖ్యలో యువత చవిచూస్తోంది. మన దేశంలోని మెజారిటీ ప్రజలకు 50 సం॥ల స్వాతంత్ర్యం అంటే అర్థం యిదే.

## ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్యం

నెహ్రూ అధికారంలోకి వచ్చీరాగానే ప్రభుత్వం జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతున్న తెలంగాణా రైతాంగంపైకి సాయుధ బలగాలను దింపింది. ఫ్యూడల్ అణచివేత బంధనాల నుండి విముక్తికాకుండా విశాల రైతాంగానికి 'స్వాతంత్ర్యం', 'ప్రజాస్వామ్యం' వంటివి అర్థంపర్థంలేని పదాల్లాగే వుంటాయి. వాడు గ్రామీణ ప్రజల్ని భయభ్రాంతులను చేయడానికై కమ్యూనిస్టులను ఉరితీసి చెట్లకు వేలాడదీయడం వంటి నిరగింధ చర్యల పాశవికత బ్రిటన్‌వారిని తలపించింది. మూడు దశాబ్దాల

పొడవునా భూసంస్కరణలను వాగ్దానంచేస్తూవచ్చాక నూతన ప్రభుత్వం జమీందార్లను రక్షించేందుకు నడుంకట్టింది.

ఇక కాశ్మీర్‌లో ప్లెబిసైట్ – ప్రజాభిప్రాయ సేకరణ – జరిపిస్తామని ఐక్యరాజ్యసమితిలో ప్రమాణంచేశాక **1953**లో నెహ్రూ ప్రభుత్వం కాశ్మీరీయులను అణచేందుకై సైన్యాన్ని దింపి కాశ్మీర్ అప్పటి ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లాని **22** సం॥ల సుదీర్ఘకాలంపాటు గృహనిరగింధంలో వుంచింది.

**1948**లో నాగా జాతీయ కౌన్సిల్‌లో **9** సూత్రాల ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత కేంద్రప్రభుత్వం దాన్ని ధిక్కరించి **1953**లో నాగాలాండ్‌లో సైన్యాన్ని దింపింది. ప్రతిఘటిస్తున్న నాగాలపై సైన్యం కొనసాగించిన పాశవిక చర్యలూ, క్రూరత్వం బ్రిటీషు పాలనను సైతం తలదన్నింది. అంతకుముందు నాగా జాతీయ కౌన్సిల్ జరిపిన రెఫరెండంలో **99.9%** ప్రజలు తామెన్నడూ భాగంకాని భారతదేశం నుండి స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఓటువేశారు. తర్వాత సైన్యం రాకతో గ్రామాలన్నీ నేలమట్టమైపోయాయి. స్త్రీ పురుషులు, పిల్లలు కసాయికోతకు గురైనారు. స్త్రీలు అత్యాచారాలపాలైనారు. చర్చిలను బాంబులతో పేల్చి దహనంచేశారు. వియత్నాంతరహా 'వ్యూహాత్మక కుగ్రామాలు'గా గ్రామాలను పునర్విభజించారు. అయినా పోరాటం కొనసాగి విస్తృతమైంది. **1955**లో అస్సాం కల్లోలిత ప్రాంతాల చట్టం ఉనికిలోకి వచ్చింది. **1958**లో సాయుధ బలగాల ప్రత్యేకాధికారాల చట్టం, టెర్రరిస్టు విధ్వంసక కార్యకలాపాల నిరోధక చట్టం జాతీయ భద్రతా చట్టం వెంటవెంటనే వచ్చాయి. వీటన్నింటికి పరాకాష్టగా నాగాలాండ్‌లో రెండు లక్షల సైన్యాన్ని దింపారు. **1958–59** ఒక సంవత్సర కాలంలో **1600** మందికి పైగా నాగాప్రజలు చంపబడ్డారు.

ఈ కాలంలోనే భాషా ప్రాతిపదికమీద రాష్ట్రాల పునర్విభజనకై జరుగుతున్న ఉద్యమాలపైన, రైల్వేసమ్మె, తదితర కార్మిక ఉద్యమాలమీద దేశమంతటా, భూమికోసం పెల్లుబికిన రైతాంగ ఉద్యమాలమీద, హిందీ వ్యతిరేక ఉద్యమంమీద ఇంకా స్వల్పస్థాయి అసమ్మతి ధోరణులపై కూడా పోలీసుచర్యలు విరుచుకుపడినాయి. ఈ చర్యలన్నింటిలో వేలాదిమంది ప్రజలు నిరగింధింపబడగా వందలకొద్ది సంఖ్యలో పోలీసు కాల్పుల్లో నేలకొరిగారు.

ఇలా ప్రజాపోరాటాల శకం, రాజ్యనిరగింధం **1947**లో అంతంకాకపోగా, 'స్వతంత్ర భారతం'లో కూడా అవి కొనసాగాయి. ఈ సోకాల్డ్ ప్రజాస్వామ్యం ప్రజలను బురిడీలు కొట్టించి వారి పోరాటాలను పక్కతోవ పట్టించేందుకై ఒక 'ఆటబొమ్మ'లా ఉపయోగపడింది. వలసవాదపు నియంతృత్వ నిర్మాణం మొత్తంగా పార్లమెంటు, అసెంబ్లీల రూపంలో కుదురుకుంది. తీవ్రంగా అసహ్యించుకోబడిన 'ఇండియన్ సివిల్ సర్వీస్' నిరంకుశత్వం 'ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్' అనే ఒక పేరు మార్పు తప్ప అన్నింటిలోనూ అదే రూపంలో కొనసాగుతూవచ్చింది. వలసపాలనా పోలీసు యంత్రాంగపు సకల హింసాత్మక పద్ధతులనూ స్వతంత్ర భారత పోలీసు యంత్రాంగం కొనసాగించింది. పోలీసు ట్రెయినింగ్ కాలేజీలు, వాటి సిలబస్ మొత్తంగా పాత రూపంలోనే వుండి ఇండియన్ పోలీసు సర్వీస్ పేరు కూడా అలాగే నిలిచింది. గతంలో వలె యిది కేంద్రం అదుపులోనే కొనసాగింది. సివిల్, క్రిమినల్ చట్టాల నిర్మాణంలో అణుమాత్రం మార్పులేదు. రాజ్యానికి సంబంధించిన శక్తివంతమైన సాయుధ బలగాలన్నీ బ్రిటీషు వలసపాలనా సాంప్రదాయాలను యే యితర పాలనాంగాలకంటే కట్టుదిట్టంగా కొనసాగించాయి. ఈ నిరగింధ యంత్రాంగాలన్నీ విస్తరించడమేగాక బలోపేతమైనాయి. ప్రజా పోరాటాలను అణచివేసేందుకు పోలీసుశాఖకు తోడుగా పారా మిలిటరీ బలగాలు అదనంగా ఏర్పర్చబడ్డాయి. అస్సాంరైఫిల్స్, రాష్ట్రీయ రైఫిల్స్ వంటి కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ప్రత్యేక విభాగాలు వచ్చి చేరాయి. ప్రముఖ వ్యక్తుల రక్షణ కోసం బ్లాక్ క్యాట్స్, NSG, SPG వంటి అత్యున్నత కమెండో బలగాల్ని రూపొందించారు. ప్రత్యేకించి లెక్కలేనన్ని రహస్య నిధులతో ఇంటెలిజెన్స్ బ్యూరో, సి.బి.ఐ., రా (RAW) వంటి నేర పరిశోధక సర్వీసులు తీవ్రంగా విస్తృతం చేయబడ్డాయి. అప్పటికే వునికిలోవున్న వలస పాలనా శకపు అప్రజాస్వామిక చట్టాలకు పచ్చి నియంతృత్వ పద్ధతులు కూడా తోడై ప్రజలను ఇష్టానుసారం నిరగింధించేందుకు, హింసించేందుకు, పోలీసు, సైనిక బలగాలకు అపరిమితాధికారాలు యివ్వబడినాయి.

దేశంలో ప్రజాపోరాటాలు పెరిగేకొద్దీ యీ భారీస్థాయి అణచివేత యంత్రాంగానికి చట్టాలకు అతీతంగా హత్యలకు పాల్పడే పద్ధతులు తోడైనాయి. తరచుగా రాజ్యం ఏర్పర్చిన ఫాసిస్టు గూండా గ్యాంగులతో కూడిన అధికార బలగాలు కానీ, చివరకు వ్యక్తిగతంగా భూస్వాములూ, దళారీ బూర్జువాశక్తులూ కూడా ఈ పద్ధతులను చెలాయించగలరు. అత్యధిక సంఖ్యలో మానవ హక్కుల కార్యకర్తలు, లాయర్లు, జర్నలిస్టులు, డాక్టర్లు యిలా క్రూరంగా చంపబడ్డారు. కల్లోలిత రాష్ట్రాలు, వెనకబడ్డ భూస్వామ్య ప్రాంతాల్లోనే కాకుండా నాగరికపు నగర వాతావరణంలో కూడా యివి సంభవించాయి. ప్రైవేటు, ప్రభుత్వ రంగాలకు చెందిన, బడా ఫ్యాక్టరీలకు చెందిన మేనేజ్‌మెంట్లు అన్నీ సొంత మాఫియా ముఠాలు నిర్వహించాయి. వీటిలో ధన్‌బాద్ మాఫియా (బీహార్) పేరుగాంచినది. ఈ ముఠాలు, ఎదిరించే కార్మికులను కొట్టడం, రెక్కలు విరిచేయడం, చంపడం, లొంగిరాని యూనియన్ నాయకులను మరుగుతున్న బాయిలర్‌లోకి తోయడం వంటి పనులు చేపడితే పోలీసులు, న్యాయవ్యవస్థ కబోధి లాగా వ్యవహరిస్తాయి. నియోగి, సామంత్ వంటి ప్రజాదరణ పొందిన నాయకులే పట్టపగలే దారుణంగా చంపబడితే (నియోగి తన యింట్లో చంపబడినాడు) యిక స్థానిక కార్మిక నాయకుల గతి ఏమిటో ఎవరైనా ఊహించుకోవచ్చు. నేటి భారతదేశంలో గూండా స్క్వాడ్‌లు, కిరాయి మాఫియా ముఠాలు జరుపుతున్న ఎన్‌కౌంటర్ హత్యలు, మిస్సింగ్‌లు, మారణకాండలు క్రూర నియంతల కిరాతకాలను కూడా బహుశా మరిపిస్తాయి. అయినా మనది ప్రపంచంలోకెల్లా అత్యంత పెద్ద ప్రజాస్వామ్యమే. గత **15** సం॥లలో కాశ్మీర్‌లో **40** వేల మంది ఊచకోతకు గురైనారు. అదే సంఖ్యలో పంజాబ్ ప్రజలు బలైనారు. 'ఆపరేషన్ బ్లూస్టార్'లో చంపబడిన ఐదు వేల మందిని, ఇందిరాగాంధీ హత్య నేపథ్యంలో సిక్కు వ్యతిరేక కార్యక్రమంలో చంపబడ్డ ఐదు వేల మందిని కూడా

యీ సంఖ్యకు జతకలపాలి. ఇక ఈశాన్య భారతంలో 50 వేల మందికి పైగా చంపబడగా, నక్సలైట్ ఉద్యమం తొలి సం॥లలోనూ, ప్రస్తుతం ఆంధ్రా, బీహార్, దండకారణ్య ప్రాంతాల్లో వేలాదిమంది చంపబడ్డారు.

కేవలం వయోజన ఓటింగ్ హక్కు వున్నంతమాత్రానే (రిగ్గింగ్, ఓట్ల కొనుగోలు, పోలింగ్ బూత్‌ల ఆక్రమణతో సహా) ఇండియా ప్రజాస్వామిక దేశమని అర్థంకాదు. నియంతృత్వ రాజ్య నిర్మాణం ఉనికిలో వున్నంతవరకూ ప్రజాస్వామ్యానికి అర్థంలేదు. ఈ ఫాసిస్టు రాజ్య యంత్రాంగానికి తోడుగా కొనసాగుతున్న అర్థభూస్వామ్య సంబంధాలు నాగరిక సమాజంలోకి అధికార నిర్మాణపు దొంతరలను తమకు తాముగా నిర్మిస్తున్నాయి. గ్రామీణ భారతంలో భూస్వామ్య వర్గాల అధికారం కులవ్యవస్థ దొంతరలను పెంచి పోషిస్తున్నది. ఇక అంటరానితనపు అమానుష వ్యవస్థ ప్రజాస్వామ్యం వంటి బరువైన పదాలనలా వుంచితే మానవ గౌరవానికి చెందిన అత్యంత ప్రాథమిక రూపాన్ని సైతం గేలిచేస్తున్నది. ఇక మొత్తం మహిళా జనాభాపైనే నిరగింధాన్ని, హింసను ప్రయోగిస్తూ యింటి నాలుగు గోడల మధ్య వారిని ఖైదు చేస్తున్న పితృస్వామిక కుటుంబం ఒంటరితనం, తన్నులు చివరకు హత్యలతో సహా మన జనాభాలో 50 శాతాన్ని తీవ్ర నిరగింధంలో ముంచుతున్నపుడు ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్థమే లేదు.

కాబట్టి ఒక ఫాసిస్టు రాజ్యం, ఒక నియంతృత్వపు అర్థభూస్వామ్య పౌరసమాజం ఉనికిలో వుంటుండగా 'ప్రజాస్వామ్యం' గురించి టముకు వాయించడం అంటే అదో క్రూరమైన జోక్‌గానే వుంటుంది. భారత పార్లమెంటు అన్నది బీటలువారుతున్న పునాదులపై ఒక సుందర భవనాన్ని సృష్టించి దాన్ని 'అదౌగిత నిర్మాణం' అంటూ ప్రశంసించడం లాగా ఉంటుంది. ఈ అదౌగిత కట్టడాన్ని చూడడానికి చాలా బాగుంటుందికానీ దానిలో జీవించడం మాత్రం ప్రమాదకరమే. అయితే తుపాకి మొన మీంచి ఎన్నికలు జరుపుతున్న దానితో పని లేకుండానే యీ ప్రజాస్వామ్య సౌధం తప్పనిసరిగా సామాన్యులు తాకడానికి కూడా వీల్లేని విధంగా వుంటుంది. అయినా గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్యం అనే సామ్రాజ్యవాదుల సర్టిఫికేట్ విలువ లేనిదే.

'భారతదేశపు ప్రధాన విజయాలు', 'టెక్నాలజీలో భారతదేశపు పెను గెంతు', 'ఆర్థికాభివృద్ధికై భారతదేశపు తీవ్ర ప్రయత్నం' వగైరా అంశాలపై స్వర్ణోత్సవ సంబరాలు కేంద్రీక రిస్తుండగా మనం గత 50 సం॥లుగా భారత ప్రజల జీవితం, వారి అభివృద్ధి గురించి పరామర్శించుకుందాం!

## 50 సంవత్సరాల స్తబ్దత

విజయాలు అనేవి ఫ్యాక్టరీలు, టెక్నాలజీ, ఉత్పత్తి వంటి చలనంలేని వస్తువులతో లెక్కించబడవు. ఉత్పత్తిలో పెరుగుదల అన్నది మన సమాజ అభివృద్ధికిగాను నిస్సందేహంగా ప్రధానమైనదే కానీ అది ప్రజలకనుకూలంగా వుండాలి. అభివృద్ధిలో యీ అంశానికి ఏ మేరకు స్థానముందో చూద్దాం.

## రైతాంగం

మన సమాజ జనాభాలో అత్యధిక భాగం పల్లె ప్రాంతాల్లోనే జీవిస్తూండడం, మన ఆర్థిక వ్యవస్థలోని కీలకాంశం. స్థూల దేశీయోత్పత్తిలో – జి.డి.పి. – వ్యవసాయరంగం వాటా 1947లోని 64% నుండి యిపుడు కేవలం 23 శాతానికి పడిపోయినా మరోవైపు వ్యవసాయంపై ఆధారపడిన జనాభా 1947లో 74% వుండగా, యిపుడు 68 శాతానికి అతి స్వల్పంగా మాత్రమే తగ్గింది. మరోలా చెప్పాలంటే వ్యవసాయంపై ఆధారపడిన ప్రజలు 1947లో 27 కోట్ల మంది వుంటే (అప్పుడు మొత్తం జనాభా 35 కోట్లు) యిప్పుడు 64 కోట్ల మంది వున్నారు. ఇంత భారీ పెరుగుదలకు కారణం పెరిగిన జనాభా కాక పారిశ్రామికాభివృద్ధి యొక్క చెదిరిపోయిన స్వభావమే దీనికి కారణం. సామ్రాజ్యవాదం రూపొందించిన 'అభివృద్ధి ఫలితం'గా జి.డి.పి.లో ఉత్పత్తి, సర్వీసు రంగాల శాతం 36 నుండి 77%కి భారీగా నేడు పెరిగిపోయినా యిది ఉపాధి పెరుగుదలపై ఏమంత గుర్తించదగ్గ ప్రభావాన్ని కల్పించలేకపోయింది. అందువల్లే జనాభాలోని అత్యధికభాగం గ్రామీణ భారతంలోని అర్థభూస్వామ్య పరిస్థితుల దిగజారుడు తనంలోనే యిప్పటికీ బతుకుతున్నారు. సాగుభూములపైనా, ముక్కలైపోయిన చిన్న కమతాలపైనా ఇంత పెద్ద వొత్తిడి పడడంతో గ్రామీణ జనాభాకి తిండిగింజలు సంపాదించడమే పెను కర్తవ్యమై పోయింది. వ్యవసాయ కార్మికుల సంఖ్య యీ 50 సం॥లలో 2.8 కోట్ల నుండి 7.4 కోట్లకు అంటే మూడు రెట్లకు పైగా పెరిగిపోయింది. దీనికి తోడుగా రెండు ఎకరాలకంటే తక్కువ భూమి కలిగిన సన్నకారు రైతుల సంఖ్య కూడా యింతకంటే ఎక్కువగా పెరిగిపోయింది. ఇంత భారీస్థాయిలో జన కేంద్రీకరణ వల్ల మన జనాభాలోని ఐదింట ఒక వంతు భాగం జీవన పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయి.

అయితే వ్యవసాయదారుల సమతూకం కూడా (ఒక శాతం ప్రధాన భూస్వాములను, బడా రైతులను మినహాయిస్తే) స్తబ్దంగా వుండిపోయింది. మొత్తం వ్యవసాయభూమిలో 35% మాత్రమే సాగు అవుతుండగా, ప్రభుత్వం రానురాను, వ్యవసాయరంగంపై సవతిప్రేమను చూపిస్తుండగా (ప్రభుత్వం మొత్తం వ్యవసాయ రంగంపై పెరుగుతున్న ఖర్చు 1988–89లో జి.డి.పి.లో ఒక శాతం పైగా అంటే అప్పటికే అత్యంత స్వల్పంగా వుండగా యిది 1997–98 నాటికి 0.66%కి పడిపోయింది). వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు పూర్తిగా అననుకూలంగా వుండిపోయాయి. సాగుభూములు స్తబ్దతకు గురైనాయి. హెక్టారుకు తృణధాన్యాలు మన దేశంలో 2062 కిలోలు కాగా బంగ్లాదేశ్‌లో 2656, మయన్మార్‌లో 2808, ఇండోనేషియాలో 3864, చిలీలో 4299, చైనాలో 4482, ఈజిప్ట్‌లో 5921 కిలోలు పండు తున్నాయి. దీంతో గ్రామీణ జనాభాలోని అత్యధిక భాగం జీవన ప్రమాణాల్లో క్షీణించిపోయింది.

ఇదంతా వ్యవసాయంలోనూ, గ్రామీణ జనాభా చలనంలోనూ పెను సంక్షోభానికి దారితీసింది. 1950, 1960ల పొడవునా భూమిలేనివారి, పేదరైతుల, గిరిజనుల భూఆక్రమణ పోరాటాలు గ్రామీణ ప్రాంతాల్లో వెల్లువలా వ్యాపించాయి. ఇది అంతిమంగా

నక్సలగిరీ తిరుగుబాటుకు దారితీసింది. పేదప్రజల ఉద్యమం విప్లవకారుల నాయకత్వంలో కొనసాగుతుండగా 1970లలో 'హరితవిప్లవం' తీవ్ర సంక్షోభంపాలై 1980లలో రాజ్యానికి వ్యతిరేకంగా మధ్యతరగతి రైతులు ధనికరైతుల్లోని కొన్ని విభాగాలు ఉద్యమాలు పెను ఎత్తున వ్యాపించాయి. తమిళనాడులో నారాయణస్వామి నాయుడు నడిపిన ఉద్యమంతో యిది మొదలై తర్వాత మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లతో పాటు కర్నాటక, ఆంధ్ర, గుజరాత్ రాష్ట్రాలకు కూడా వ్యాపించింది. నాయకత్వంలోని రాజీధోరణివల్ల రైతాంగంలోని ప్రధాన శ్రేణిలోని ఒక విభాగం సామ్రాజ్యవాదులు ఏర్పర్చిన వ్యవసాయ వాణిజ్యంలోకి దూరిపోవడంవల్ల యీ రైతు ఉద్యమం దిగజారిపోయినా గిట్టుబాటు ధరలు, కరెంటు సక్రమ సరఫరా, సబ్సిడీల తగ్గింపు, వ్యవసాయ పెట్టుబడుల ధరల పెరుగుదలనూ వ్యతిరేకించడం వంటి అంశాలతో ఉద్యమం కొనసాగింది. ఈనాడు ప్రత్యేకించి ఆంధ్ర, బీహార్, దండకారణ్య ప్రాంతాల్లో విప్లవకారుల నాయకత్వంలో అత్యంత శక్తివంతమైన వ్యవసాయిక ఉద్యమం కొనసాగుతోంది.

## కార్మికవర్గం

నూతన ఆర్థికవిధానం మొత్తంగా పారిశ్రామిక అభివృద్ధిపైనే కేంద్రీకరించినా దాని ఫలితాలన్నీ వాణిజ్య అధిపతులకే దక్కడంతో కార్మికులకు శూన్యమైన భవిష్యత్తే మిగిలింది. గత ఐదు సం॥లలో ఆర్థిక వ్యవస్థ ఆరు శాతం, పరిశ్రమ 10 శాతం పెరుగుదలను సాధించినా సంఘటితరంగంలోని ఉపాధికల్పన కేవలం 0.4% మాత్రమే పెరిగింది. దీనికి తోడుగా చిన్న తరహా పరిశ్రమలోకి విదేశీ పెట్టుబడులు మరింతగా చొచ్చుకురావడం ప్రభుత్వ రంగంలో పథకం ప్రకారం ఉద్యోగులను తొలగించడం (వాటిని సమర్థంగా నడపండి లేకుంటే మూసేయండి) వల్ల ఉపాధి రంగంలో పెరుగుదల మరింత క్షీణిస్తూంది. ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్యసంస్థల, ప్రపంచబ్యాంకులతో కుమ్మక్కై ఎస్.ఏ.పి. విధానాలను అమలుచేస్తున్నందువల్ల కార్మికుల నిజవేతనాలు పథకం ప్రకారం పడిపోవడం, మొత్తం విలువలో వేతనాల శాతం తీవ్రంగా పడిపోతోంది. వేతనాలు స్థంభించి పోవడం, సౌకర్యాల్లో కోతలు, తీవ్ర ద్రవ్యోల్బణం, ప్రత్యేకించి నిత్యావసర వస్తువుల ధరలు గత సం॥లో 20% పెరగడం, బోనస్‌లో కోతలు, ప్రావిడెంట్ ఫండ్‌లో సగాన్ని కొల్లగొట్టడం వంటివి కొనుగోలుశక్తిని గణనీయంగా క్షీణింపజేశాయి. ఐదవ వేతన కమిషన్‌కి తోడుగా ప్రైవేటీకరణ, కాంట్రాక్టు లేబర్ బాగా పెరిగిపోవడం, ట్రేడ్‌యూనియన్ హక్కులన్నింటినీ పద్ధతి ప్రకారంగా తొలగించడం వంటివి. కార్మికవర్గ పోరాటంలో పెను మంటల్ని రగుల్కొల్పుతున్నాయి.

గతంలో కార్మికవర్గం 1955లో కాన్పూర్‌లో టెక్స్‌టైల్ వర్కర్ల సమ్మె, 1958లో టిస్కో సమ్మె, 1960, 1974లో రైల్వే కార్మికుల సమ్మె, 1982లో బొంబాయి టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె, యింకా పలు యితర సమ్మెలలో చారిత్రాత్మక పోరాటాన్ని నడిపింది. ఈ పోరాటాలవల్ల కార్మికులు కొన్ని హక్కులను సాధించుకున్నారు. కానీ ఈరోజు 'పెట్టుబడి' ఎదురుదాడితో, విధానాలతో కార్మికవర్గం కష్టపడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం తొలగించడానికి పూనుకుంటున్నది. ఈరోజు లక్ష మందికి పైగా సింగరేణి బొగ్గుగని కార్మికులు విప్లవ నాయకత్వంకింద చేస్తున్న వీరోచిత పోరాటాలే భారత కార్మికవర్గం ముందు నూతన పంథాని ఆవిష్కరిస్తున్నాయి.

## జాతులు

స్వాతంత్ర్యం తొలినాళ్ళలో సమాఖ్య నిర్మాణం గురించి వాగ్దానంచేసినా, 1950 రాజ్యాంగం ఏక కేంద్ర రూపాన్ని చేపట్టింది. అంతకుమించి గత 50 సం॥లుగా వెంటవెంట రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్రప్రభుత్వానికి మరిన్ని అధికారాలు ఒనగూడాయి. దీంతో రాష్ట్రాలు డిఫాక్టో (అధికారం లేని) మునిసిపాలిటీల స్థాయికి కుదించబడ్డాయి. రాష్ట్రాల ప్రజలు తమ వనరులపై మరింత అదుపుకై డిమాండుచేస్తుండగా మరోవైపు కేంద్రం ఆర్థిక అధికారాలను మరింతగా గుప్పిట్లో పెట్టుకుంటోంది. ప్రజలు తమ సొంత సంస్కృతిని, భాషను వృద్ధిచేసుకోవాలని తపిస్తుంటే హిందీ, ఇంగ్లీషులు వారి మూపుల మీద స్వారీచేస్తున్నాయి. తమ సహజ వనరులు కొల్లగొట్టబడ కూడదని తమ ప్రాంతాలు వృద్ధిచెందాలని ప్రజలు డిమాండు చేస్తున్నా వాటిని లెక్కలేనట్లుగా నిర్లక్ష్యంచేస్తున్నారు. ప్రజలు ప్రజాతంత్ర హక్కులను డిమాండుచేస్తూ కేంద్రప్రభుత్వం పాశవిక బలంతో నిరగింధ సాధనాలతో కీలుబొమ్మ ప్రభుత్వాలను స్థాపిస్తున్నది. తమ హక్కుల కోసం ప్రజలు ఏకమైనపుడు వారిని అరెస్టులు, బుల్లెట్లు ఎదుర్కొంటున్నాయి. ఫలితంగానే ఈశాన్య భారత ప్రజలు, కాశ్మీరీయులు, పంజాబీయులు ఆయుధాలు చేపట్టారు. సాయుధపోరాటం కిందుమీదులవుతూ కొనసాగు తుంది. అయితే అన్ని జాతులకూ స్వయంనిర్ణయాధికార హక్కు విడిపోయే హక్కు లభించేటటువంటి నిజమైన సమాఖ్య నిర్మాణం లేకుండా యీ సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు. అంతవరకూ పోరాటాలు కొనసాగుతూనే వుంటాయి.

## షెడ్యూల్డ్ కులాలు, మైనారిటీలు

కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పటి నుండి హిందూతత్వంతో మునిగివుండడంతో షెడ్యూల్డ్ కులాలు, ముస్లిమ్‌లు ఎప్పుడూ దానితో సర్దుబాటు కాలేకపోయారు. గత పదిహేను సం॥లుగా రాజ్యం ఉద్దేశ్యపూర్వకంగా హిందూ దురహంకార వాతావరణాన్ని ప్రేరేపిస్తుండగా అన్ని పాలకవర్గ పార్టీలు దీంట్లో భాగం వహిస్తున్నాయి. ఈ విషయంలో బి.జె.పి., శివసేనలైతే మరింత ప్రధాన పాత్రలను పోషిస్తున్నాయి. ఈ హిందూ దురహంకారపు వైరస్, రాజకీయ పార్టీలతోనే కాక, నిరంకుశోద్యోగ వర్గం, పోలీసు, సైన్యం, న్యాయవ్యవస్థ వంటి రాజ్యానికి సంబంధించిన సకల విభాగాలలోకి చొచ్చుకుపోయింది. స్వర్ణ దేవాలయం, బాబ్రీ మసీదులపై దాడులలో, సిక్కు, ముస్లిమ్ వ్యతిరేక కార్యక్రమాలలో, ముస్లిమ్ వ్యతిరేక సిక్కు వ్యతిరేక మనోభావాలను రెచ్చగొట్టడంలో యిది ప్రతిఫలించింది.

హిందూ దురహంకారం బ్రాహ్మణ భావజాలాన్ని మరింతగా పెంచి కిందికులాల వ్యతిరేక సెంటిమెంట్లకు ఆజ్యంపోసింది. ఇది దళితులపై దాడులు పెరగడానికీ, యితర వెనకబడిన కులాలకు వ్యతిరేకంగా వివక్షతకీ దారితీసింది. మండల్ వ్యతిరేక విషజ్వాలలు పెరుగుతున్న యీ సంకుచిత దృక్పథంలో ఒక భాగమే. దీనికి తోడుగా దళితుల్లో ఉన్నత విద్య, ఆత్మగౌరవతత్వం పెరగడం, అగ్రకులాలలోని భూస్వామ్య సెక్షన్‌లలో తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. అయితే దళితుల మిలిటెంట్ పోరాటాలు, మండల్ నివేదికవైపుగా దళితుల సమీకరణవల్ల హిందూ దురహంకారులు ఆత్మరక్షణవైపుకి నెట్టబడినారు. అయినా వారి దాడులు కొనసాగు తూనే వున్నాయి. ఇందులో పోలీసుశాఖ ప్రధానపాత్ర వహిస్తోంది.

నిజమైన లౌకికవాదానికి అర్థం అన్ని మతాలనూ ప్రోత్సహించడం అని కాదు. రాజ్యం నుండి మతాన్ని వేరు చేయడమే. అస్పృశ్యత అన్నది కులవ్యవస్థే దానికి కారణమైన భూస్వామ్య పునాదియొక్క సంపూర్ణ విధ్వంసనంలోనే అంతరిస్తుంది.

## మహిళలు

మన సమాజంలో సగభాగంగా వున్న మహిళలు రెండవ తరగతి పౌరులుగానే మనుగడ సాధిస్తున్నారు. ఉన్నతోద్యోగాలలో వేళ్ళమీద లెక్కించగల కొద్ది సంఖ్యలో మహిళలను నియమించడం వంటి తళుకు, బెళుకు (కాస్మోటిక్) మార్పులను పక్కనబెడితే మహిళా ఉద్యోగులలో **94%** మంది అసంఘటిత రంగంలోనే కనాకష్టపు జీవితాలతో నియమింపబడినారు. దీనికి తోడుగా వారిపై పెనుభారంలా పడుతున్న యింటిపనికి ఎలాంటి గుర్తింపూ లేకుండాపోయింది. మహిళలు అవమానాలకు, ఒంటరితనాలకు, శారీరక హింసకు, తుదకు హత్యలకు కూడా గురవుతూండగా కుటుంబంలో పితృస్వామిక సంబంధాలు కొనసాగుతున్నాయి. **60%** మంది మహిళలు నిర్లక్ష్యానికి గురై రక్తహీనతలకు గురై ప్రతి సంవత్సరం లక్షా ఇరవై వేల మంది మహిళలు ప్రసూతి మరణాల పాలపడుతున్నారు. **1980**లలో కేవలం ఒక దశాబ్దకాలంలో లైంగిక ప్రాతిపదికతో కూడిన అబార్షన్ వల్ల, జన్మానంతర హత్యల వల్ల నలభై లక్షల మంది ఆడపిల్లలు జన్మించకుండా నిరోధింపబడ్డారు లేక హత్యచేయబడ్డారు. ఇంకా మన దేశంలోని **61%** మంది మహిళలు యిప్పటికీ నిరక్షరాస్యులే. **50** సం॥ల స్వాతంత్ర్యం మన మహిళల భయంకర పరిస్థితులను తొలగించడానికి ఏ ప్రయత్నమూ చేయలేకపోయింది. తదిగ్నంగా 'నూతన ఆర్థిక విధానాలు' యిప్పటికే ఉనికిలోవున్న పితృస్వామిక ఆధిపత్యానికి మరిన్ని లైంగిక అణచివేత రూపాలను జతకలిపాయి. మహిళలు యిపుడు సరుకుగా మార్చబడి సెక్స్ వ్యాపారపు ప్రతిరూపాలుగా మలచబడ్డారు. మహిళలను వేధించడం, పోర్నోగ్రఫీ (బూతు చిత్రాలు), అత్యాచారాలు, వ్యభిచారం వంటివి మరింత పెరిగాయి. ప్రపంచంలోకెల్లా బాల వ్యభిచారులు, భారతదేశంలోనే ఎక్కువగా ఉన్నారు. అందాలపోటీలు ఆధునికతా చిహ్నాలుగా నిర్వహించ బడుతున్నా వాస్తవానికి అవి సెక్స్ సంబంధ పరిశ్రమకి దోహద పడుతూ, సౌందర్యమొక్కటే ప్రధానమవుతున్న స్థితిలో మహిళలను సరుకులుగా మార్చి దిగజార్చివేస్తున్నాయి.

అయితే మహిళలు పోరాడుతున్నారు. మహిళలలో పెరుగుతున్న వ్యక్తిగత వికాసమే కనీసమాత్రపు సంస్కరణలను తీసుకురావడానికై ప్రభుత్వాన్ని ఒత్తిడిచేస్తోంది. మన దేశ మహిళలు ఎల్లప్పుడూ వ్యవసాయ, కార్మికవర్గ, విద్యార్థి ఉద్యమాలలో, పురుషులతో భుజంభుజం కలిపి పోరాడుతూ వచ్చారు. చివరకు పితృస్వామ్యం, సామ్రాజ్యవాద సంస్కృతి వంటి మహిళలపై నేరుగా ప్రభావంచూపే తదితర సమస్యలన్నింటిపైనా పోరాడడానికి వారు సిద్ధమవుతున్నారు.

## స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగిద్దాం

ఈ విధంగా యిది మన దేశ ప్రజల బాధామయ వేదనల, అవమానాల, దోపిడీల యుగం. అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల పోరాటాల యుగం కూడా. అధికార మార్పిడియొక్క యీ స్వర్ణోత్సవ సందర్భంగా పత్రికా ప్రచార ఆర్భాటాల ప్రభావంలో పడి మనం ప్రజల వాస్తవ జీవన పరిస్థితులను విస్మరించరాదు. దేశం యింతవరకు సాధించిన అభివృద్ధి అంతా ఉన్నతవర్గాల్లోని అతి చిన్న విభాగానికే ప్రయోజనం చేకూర్చగా విశాల ప్రజానీకం జీవనపతనం, స్తబ్దత కొనసాగుతూనే వున్నాయి. ప్రస్తుత పాలకవర్గాల విధానాలు పరిస్థితులను మరింతగా దిగజార్చివేస్తూ **1947** ముందు నాటి దుర్భర దారిద్ర్య పరిస్థితులలోకి దేశాన్ని తీసుకుపోతున్నారు. నేడు సామ్రాజ్యవాదుల అనధికారికం మన జీవితాల్లోని సకల పార్శ్వాలను నియంత్రిస్తూ, ప్రభుత్వ విధానాలన్నింటినీ వాస్తవంగా నిర్దేశిస్తూ వున్న దశలో స్వాతంత్ర్యం అన్నది లేనేలేదు. ఈ పరిస్థితి కొనసాగినంతకాలం మన దేశంలో అభివృద్ధి వుండదు.

అందుచేతనే నిజమైన దేశభక్తులు మన దేశ ప్రజల సమస్యలపై సానుభూతిగల వారందరూ ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక, సామ్రాజ్యవాద అనుకూల విధానాలపై పోరాడడమే కర్తవ్యంగా పెట్టుకోవాలి. సామ్రాజ్యవాదులను, బహుళజాతి కంపెనీలను (టి.ఎన్.సి., ఎమ్.ఎన్.సి.) దేశంలోపలి వారి ఏజెంట్లను తన్ని తగలేయడం ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం, అభివృద్ధి లభిస్తుంది. ఆంధ్రా, బీహార్, దండకారణ్య అడవుల్లో, మైదానాల్లో అటువంటి స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతోంది. ఈ పోరాటాల్లో పాల్గొంటున్నవారే **1947**కి ముందు పోరాటాల్లో తమ జీవితాలను అర్పించిన అమరులకు నిజమైన వారసులవుతున్నారు. మధ్యభారతదేశం నుండి వస్తున్న పోరాట పెనుమంటలు ఓ వినూత్న క్రాంతిని తీసుకువస్తున్నాయి. అవి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, ప్రగతిలకు సంబంధించిన ఒక నూతన పంథాని జ్వలింపజేస్తున్నాయి.

(ఇది సోకాల్డ్ భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల - **50** సం॥ల - సందర్భంగా తీసుకువస్తున్న మూడు భాగాల సీరియల్‌లో తొలిభాగం. తక్కిన భాగాలు తదుపరి క్రాంతి సంచికలలో వస్తాయి).

# ''ఆయిల్‌పూల్ అకౌంట్'' లోటు పేరుతో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతూ దేశీయ ఇంధన వనరులను సామ్రాజ్యవాద గుత్తసంస్థల హక్కు భుక్తంచేస్తున్న ఐక్యఫ్రంట్

ప్రజలు మరిన్ని త్యాగాలకు సిద్ధంకావాలి అంటూ ఐదేళ్ళ క్రితం పి.వి. ప్రభుత్వం వల్లించిన పదబంధం అప్పట్లో ప్రజల్ని ఎంతగా భయపెట్టిందో 'ఆయిల్‌పూల్ అకౌంట్' అనే పదం యిప్పుడంతగా ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. మన్‌మోహన్‌సింగ్ పాచిపాటను ఆర్థికమంత్రి చిదంబరం మళ్ళీమళ్ళీ పాడుతూ దేశభవిష్యత్తు అంతా ఆయిల్‌పూల్ అకౌంట్‌తో లోటును పూరించడంమీదే వుందని బెదిరింపులకు దిగుతున్నాడు. ఎప్పుడూ లేనంత విస్తృతంగా ప్రచారం అయిన 'ఆయిల్‌పూల్ అకౌంట్'లో ఏర్పడిన లోటును తానే భరిస్తానని ప్రజలపై ఆ భారం వేయనని ఏడాది పొడవునా చెప్తూవస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, యిప్పుడు నాలుకమీది నరం తెగిన చందంగా భాణీ మార్చి యీ లోటును మొత్తాన్ని (18,000 కోట్ల రూ॥లు) ఐదు–ఏడు సం॥లలోగా ప్రజల నుంచే గోళ్ళు ఊడగొట్టి వసూలుచేయాలని సంకల్పించింది. 1997 సెప్టెంబరు 1న కత్తి ఝుళిపించి పెట్రోలియం ఉత్పత్తుల ధరను మెత్తగా ప్రజలమీదికి దింపింది. కిరోసిన్‌ని మినహాయిస్తున్నానంటూ అదేదో విప్లవకర చర్యలాగా భుజాలు తడుముకున్న సంకీర్ణ ప్రభుత్వం డీజిల్ ధరలను 20%, వంటగ్యాసుని 12%, పెట్రోల్‌ని 5% మేరకు పెంచివేసింది. ఫలితంగా లీటర్ పెట్రోల్‌పై ఒక రూపాయి, డీజిల్‌పై 1.80 రూ॥లు, సిలిండర్ గ్యాస్‌పై 15 రూ॥ల అదనపు భారం ప్రజలపై పడింది.

## ఆయిల్‌పూల్ అకౌంట్ మాయాజాలం

ఆయిల్‌పూల్ లోటు అన్నది ఎవ్వరికీ అర్థంకానంత మార్మిక పదబంధంగా మార్చివేశారు. దేశంలో ఆయిల్ ధరలను స్థిరంగా వుంచి ప్రజలకు ప్రయోజనం కలిగించేందుకుగాను 1975లో కేంద్రప్రభుత్వం ఆయిల్‌పూల్ అకౌంట్ నిధిని ఏర్పర్చినట్లుగా చెప్పుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరుగుతూ తగ్గుతూ వుంటాయి. కూరగాయల ధరల హెచ్చుతగ్గుల లాగా కాకుండా యీ క్రూడాయిల్ ధరల్లో వచ్చే మార్పులు ఒక్కోసారి దేశాల ఆర్థిక వ్యవస్థలపైనే తీవ్రప్రభావం వేసేంత ప్రమాదకర పరిస్థితుల్ని కల్పిస్తుంటాయి. 1973లో గల్ఫ్ చమురు ఉత్పత్తి దేశాలు క్రూడాయిల్ ధరలను మూకుమ్మడిగా పెంచివేసినపుడు అమెరికా, యూరప్ దేశాలతో సహా ప్రపంచం మొత్తంగా ఆర్థిక వ్యవస్థల్లో కల్లోలం చెలరేగింది. దీని తర్వాత అన్ని దేశాల ప్రభుత్వాలూ, చమురు సరఫరాలో ఒడిదుడుకులను అధిగమించడానికై చమురు క్రమబద్ధీకరణ పద్ధతులను చేపట్టాయి. అలాంటి కల్లోల పరిస్థితులకు భవిష్యత్తులో మన దేశం గురికాకుండా బ్యాలెన్స్ చేసేందుకుగాను యీ 'ఆయిల్‌పూల్ అకౌంట్'ని ఏర్పర్చారు. దీని లక్ష్యాలు ఏమిటంటే, 1) ప్రపంచ మార్కెట్‌లో ఆయిల్ ధరవరల్లో వచ్చే ఎగుడుదిగుళ్ళతో నిమిత్తం లేకుండానే స్థానిక పన్నులకతీతంగా, దేశీయంగా ఆయిల్ ధరలను స్థిరంగా వుంచడం; 2) దేశంలోని వివిధ వర్గాల ప్రజల ప్రయోజనాలను బ్యాలెన్స్ చేసే సామాజిక లక్ష్యంతో పెట్రోల్ లాంటి వాటికి ఎక్కువ ధరలు పెట్టి, కిరోసిన్, డీజిల్ వంటి కొన్ని ఉత్పత్తులకు ధరల స్థాయిని తక్కువలో వుంచడం. ఇలా పెట్రోల్, విమాన ఇంధనం వంటి ఉత్పత్తులపై అధిక ధరలను విధించడం ద్వారా ఏర్పడే మిగులుతో, కిరోసిన్, డీజిల్, వంటగ్యాస్ వంటి ఉత్పత్తులను సబ్సిడీ ధరలకు అందించడం ద్వారా మొత్తం పెట్రోలియం ఉత్పత్తుల ధరలను సమతుల్యం చేయవచ్చు. రైతాంగాన్ని ప్రోత్సహించేందుకుగాను ఎరువుల పరిశ్రమలో వాడే నాఫ్తా వంటి ఉత్పత్తుల ధరలను కూడా అప్పట్లో తగ్గించి అందించాలని లక్ష్యం పెట్టుకోవడం; 3) పెట్టిన పెట్టుబడులపై రాబడిరేటును ఆకర్షణీయంగా వుండేటట్లు చూడడం. ఇవీ ఆయిల్‌పూల్ లక్ష్యాలు.

## పెట్రోలియం సబ్సిడీ – ధరల పెరుగుదల మతలబూ

దేశంలోని పెట్రో ఉత్పత్తులపై సబ్సిడీలిచ్చామని, అంటే ఉత్పతి ఖర్చులన్నా తక్కువ ధరలకు వాటిని విక్రయించామని, పంపిణీచేశామని, దేశవాళీ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచకుండా కృత్రిమంగా తొక్కిపెడుతున్నందువల్ల ఆయిల్ దిగుమతులు పెరుగుతున్నాయనీ, సబ్సిడీలను యికనుంచైనా తొలగించకపోతే ప్రభుత్వ బొక్కసం ఖాళీ అవుతుందని పాలకులు చెబుతున్నారు. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచిన తర్వాతే 'ఆసియాలోకెల్లా సమర్థ ఆర్థిక మంత్రి'గా చిదంబరంకు బహుళజాతి సంస్థల ట్రస్టులు అవార్డు ప్రసాదించాయన్నది గమనార్హం.

పెట్రో సబ్సిడీల గురించిన వాస్తవాలు యిందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయి. చమురు ఉత్పత్తులకు సబ్సిడీ యివ్వడం అంటే అర్థం. ఉత్పత్తిచేయడానికి అవసరమవుతున్న ఖర్చుకంటే తక్కువ ధరలకు అమ్మితే అందువల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు చెల్లిస్తే అప్పుడు అది సబ్సిడీ అవుతుంది. కానీ ప్రభుత్వానికి చెందిన పెట్రోల్ సహజవాయువుల కమీషన్ (ఒ.ఎన్.జి.సి.) తను వెలికితీసిన క్రూడాయిల్‌ను ఉత్పత్తి ఖర్చులకన్నా ఎక్కువ ధరలకే ఆయిల్‌శుద్ధి, పంపిణీ కర్మాగారాలకు అమ్ముతోంది. ఉదాహరణకు, 'బొంబాయి హై' చమురుక్షేత్రంలో క్రూడాయిల్ ఉత్పత్తికి సగటున బ్యారెల్‌కి నాలుగు డాలర్లు అవుతుండగా దీనిని ఒ.ఎన్.జి.సి. 8 డాలర్లకు, రిఫైనరీలకు అమ్ముతోంది. అంటే సగానికి సగం ఎక్కువ ధరకే అమ్ముతున్నది. పైకి మాత్రం ప్రపంచమార్కెట్ ధరకన్నా సగానికి సగం తక్కువకే అమ్ముతున్నానని చెబుతున్నది. అలా చూసినా దానికి రెట్టింపు

లాభమే. రిఫైనరీలు కూడా తమ పెట్టుబడులూ, ఖర్చులపైన సాలుసరి **12%** లాభం వచ్చే విధంగా శుద్ధిచేసిన పెట్రోసరుకుల ధరలను నిర్ణయిస్తున్నాయి. దీనికి ప్రభుత్వం విధిస్తున్న సుంకాలూ, పన్నులూ, సెస్సులూ, యితర చార్జీలు కలిపి తర్వాతే పెట్రో ఉత్పత్తుల ధరలు నిర్ణయిస్తున్నారు. ఇలా ఆయిల్‌పూల్ 'లోటు'లో కొంత భాగం ఆయిల్ కంపెనీల లాభాలకోసం సర్దుబాట వుతోందని గమనించాలి. దీన్నంతటినీ పరిశీలిస్తే పెట్రో ఉత్పత్తులకు సబ్సిడీలు (ఉత్పత్తిఖర్చుల కంటే తక్కువ ధరలకు) యిస్తున్నామని చెప్పుకోవడమే పెద్ద బూటకం అవుతుంది. ఇంకొక విషయం ప్రపంచ మార్కెట్‌లోకంటే తక్కువ ధరలకే పెట్రోల్‌ని అమ్ముతున్నామని చెబుతున్నది కూడా వాస్తవ విరుద్ధమే. బ్యారెల్ క్రూడాయిల్ ఉత్పత్తిఖర్చు మన దేశంలో నాలుగు డాలర్లు కాగా అమెరికాలో పది డాలర్లవుతోంది. అయినా అమెరికాలో పెట్రోల్ ధర ఇండియాలోని డీజిల్ ధరకంటే తక్కువగా వుంది. దీన్నిబట్టి చూసినా పెట్రో ఉత్పత్తుల ధరలు మన దేశంలో ఎంత ఎక్కువగా వున్నాయో బోధపడుతోంది. కారణం ఏమిటంటే దేశాల ఆర్థిక వ్యవస్థలకు జీవనాడిగా వున్న పెట్రో ఉత్పత్తులను తన ఆదాయానికి పెద్ద వనరుగా ప్రభుత్వం లెక్కించడమే. చమురు పద్దుపైన కస్టమ్స్, ఎక్సయిజ్ సుంకాల ద్వారా ప్రభుత్వం ప్రతి ఏటా **16,000** కోట్ల రూ॥లు కొల్లగొడుతోంది. ఇంకా యీ ఉత్పత్తులపైన రాయల్టీ, సెస్సు, అమ్మకంపన్ను, ఆక్ట్రాయ్ కూడా వసూలుచేయడం ద్వారా మరో **18,000** కోట్లు అంటే మొత్తం **34,000** కోట్ల రూ॥ల ఆదాయం కేవలం చమురుఖాతా నుండే ప్రభుత్వం సంపాదిస్తోంది. ఇదంతా చమురు ఉత్పత్తి ధరలను ప్రతి సంవత్సరం పెంచివేయడం ద్వారా వసూళ్ళలో భాగమే. దీంట్లో ప్రభుత్వ దోపిడీ ఎంత దారుణంగా వుందంటే **1990-91**లో పెట్రో పద్దుపై వసూలు చేసిన కస్టమ్స్, ఎక్సయిజ్, సుంకాల మొత్తం **6,001** కోట్ల రూ॥లు కాగా **1996-97**లో యిది **18,000** కోట్లకు దాటింది. అంటే యీ రెండు పన్నుల వల్ల రాబడి గడిచిన ఆరేళ్ళలో **220%** పెరిగిపోయింది. ఇక అమ్మకంపన్ను ఒక్కటే **9,900** కోట్ల రూ॥లు వున్నది.

ఇంత భారీ మొత్తాన్ని పెట్రోల్ ఉత్పత్తులపై పన్నుల పేరిట కొల్లగొడుతున్న ప్రభుత్వం ఆయిల్‌పూల్ అకౌంట్‌లోటు పేరుతో మళ్ళీ ధరలు పెంచడమేగాక కిరోసిన్‌కి యిస్తున్న సబ్సిడీ మోయలేని భారమైందని, దుర్వినియోగమవుతున్నదని దుష్ప్రచారం లంకించుకుంది. నిజంగా కూడా కిరోసిన్ లీటర్ ధర తక్కువగానే వున్నదని ఎవరికైనా కనబడవచ్చు. కానీ, అమెరికాలో యీ ధరకు డీజిల్‌ని అమ్ముతున్నారు. కిరోసిన్‌కి మన దేశంలో ఎంత ప్రాముఖ్యం వుందంటే గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా కిరోసిన్ వాడకం అన్నది కోట్లాదిమంది పేదప్రజలకు ఆలంబనగా వుంది. గ్రామాలలో **70%** కుటుంబాలు, పట్టణాల్లో **24%** కుటుంబాలు **30** లక్షల టన్నుల కిరోసిన్‌ను దీపాలకోసం వాడుతుండగా, పట్టణాలు, నగరాలలో కోటీ **20** లక్షల కుటుంబాలు **60** లక్షల టన్నుల కిరోసిన్‌ను వంటకు ఉపయోగిస్తు న్నారు. కిరోసిన్‌పై సబ్సిడీ యీ సంవత్సరం అంతానికి దాదాపు ఐదు వేల కోట్ల రూ॥లకు చేరుకుంటుందని గణాంకాలు పట్టికలు కుమ్మరిస్తున్న ప్రభుత్వం **34** వేల కోట్ల రూ॥లను పెట్రో ఉత్పత్తులపై వివిధ రకాల పన్నుల పేరిట ప్రజల నుండి దిగమింగుతున్న విషయాన్ని చల్లగా దాచిపెడుతున్నది. చమురు పద్దుపై యింత భారీమొత్తం పన్నులను విధించి సంపాదిస్తున్నా, ఆయిల్‌పూల్ అకౌంట్‌లో లోటు పెద్దమొత్తంలో ఏర్పడడం అన్నది మన దేశ పాలకవర్గాలు సృష్టిస్తున్న మర్మమే. పైగా **1997-98** కేంద్రబడ్జెట్‌లో పెట్రోలియం ఉత్పత్తులపై **12,093** కోట్ల రూ॥ల కస్టమ్ **6,000** కోట్ల రూ॥ల ఎక్సయిజ్ పన్నులను విధించడం ద్వారా గతంలోకంటే అధిక రాబడిని సాధించాలని నిర్ణయించినందు వల్ల పెట్రోధరల పెంపుదల అనివార్యమైపోయింది. ఇది 'ఆయిల్ పూల్'గా కాక గోతికాడ గుంటనక్కల్లా కాచుకునివుండే ప్రభుత్వాల 'సెస్ (పన్నుల) పూల్'గా మారిపోయింది.

## ఆయిల్‌పూల్ లోటు పాలకవర్గాల సృష్టే

**1980**లలో ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినందువల్ల ఆయిల్‌పూల్ అకౌంట్‌లో నిధులు మిగులుగా వుండేవి. దాదాపు పది సం॥ల పాటు యీ మిగులు యిలాగే కొనసాగింది. **1989** నాటికి యిలా ఏర్పడిన మిగులునిధి **8,900** కోట్ల రూ॥కు చేరుకుంది. **1985** నుండే రాజీవ్‌గాంధీ పాలనలో విదేశీ సంస్థలకు, విదేశీ సరుకులకు టెక్నాలజీకి తలుపులు బార్లా తెరిచే శకం మొదలైన ఫలితంగా ప్రభుత్వ ఆదాయం తరిగిపో సాగింది. ఈ పరిస్థితిలో బడ్జెట్‌లోట్లు బాగా పెరిగిపోవడంతో **1989** నుండి ప్రభుత్వాలు ఆయిల్‌పూల్ అకౌంట్ మిగులు నిధులను తమ బడ్జెట్‌లో ఆదాయంగా చూపుకుని ఖర్చుపెడుతూ వచ్చాయి. ఈ అకౌంట్‌ని ఏ యితర అవసరాలకూ వాడరాదన్న తన నిర్ణయానికి ప్రభుత్వమే గండికొట్టింది. తాము వాడుకున్న నిధులను తిరిగి చెల్లించివేయడం అనే సాధారణ విషయాన్ని కూడా వివిధ ప్రభుత్వాలు ప్రక్కనబెడుతూ వచ్చాయి. మొదట్లో యీ నిధులను వివిధ ప్రభుత్వ స్కీములకు మళ్ళించి అందుకుగాను అధిక వడ్డీరేట్లను చెల్లిస్తూవచ్చిన ప్రభుత్వం తర్వాత ఐదు శాతం వడ్డీలే పరిమితంచేసింది. **1987** నుంచి దీన్ని కూడా రద్దుచేసి మిగులును కేంద్రప్రభుత్వ ఆదాయ వనరుగా మార్చుకుంది. **1989-93** మధ్యకాలంలో మొత్తం చమురుపద్దు మిగులు అంతటిని కేంద్ర ఆర్థికశాఖ కొల్లగొట్టింది. ప్రభుత్వశాఖల మధ్య నిధులు వాడుకుంటే వడ్డీరేటుతో సహా వాటిని తిరిగి చెల్లించడం అనే పద్ధతి యిక్కడికొచ్చేసరికి గాలికెగిరిపోయింది. ఇలా వాడుకున్న అకౌంట్ నిధులకు వడ్డీరేటు కలిపిచూస్తే **1997** ఆర్థిక సంవత్సర ప్రారంభం నాటికి (ఏప్రిల్ **1**) దాదాపు **28** వేల కోట్ల రూ॥లు అవుతుంది. **1991** గల్ఫ్ యుద్ధం కాలం నుంచి ప్రపంచ మార్కెట్‌లో ధరలు పెరుగుతూపోయినందువల్ల, ప్రభుత్వం చేతలవల్ల అప్పటికే వట్టిపోయి వున్న ఆయిల్‌పూల్ అకౌంట్‌లో లోటు ఏర్పడసాగింది. ఈ లోటు **1997** మధ్యనాటికి **15,000** కోట్ల రూ॥ల మేరకు చేరుకుందని ప్రభుత్వ అంచనా. అయితే ప్రభుత్వం దిగమింగిన మిగులు నిధులను వడ్డీతో సహా లెక్కిస్తే అయిన **28,000** కోట్ల రూ॥లు అకౌంట్‌లోనే వుంది. పైగా సబ్సిడీల ప్రాథమిక సూత్రాన్నే పక్కనబెట్టి పెట్రో ఉత్పత్తులపై మొత్తం **34,000** కోట్ల రూ॥లను పన్నులుగా మెక్కుతున్న ప్రభుత్వం ఒక్క సంవత్సరం ఆ పన్నులను వదులుకున్నా

చమురునిధిలో లోటుమొత్తం తొలగిపోయి యింకా ఇరవై వేల కోట్ల మిగులు ఏర్పడుతుంది. కానీ యీ రెండింటిలో దేనికీ సిద్ధంగాలేని ప్రభుత్వం **1989**లో మళ్ళించిన అకౌంట్ నిధుల్లో దాదాపు సగాన్ని అంటే **4,429** కోట్ల రూ॥లను తిరిగి అకౌంట్‌కి చెల్లించినాసరే ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యలోటును అది **0.45%** మేరకు పెంచి వేస్తుందని ప్రకటిస్తూ భయపెడుతోంది. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో చమురుధరలు పెరిగితే మహదానందంతో ఉబిగితబిగియ్యేది కేంద్ర ఆర్థికశాఖేనంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎందుకంటే యిలా పెరిగిన ధరల బూచి చూపి దేశంలోని ఆయిల్ ధరలను, పన్నులను అమాంతంగా పెంచివేయడానికి ప్రభుత్వం మంచి సాకుగా తయారయ్యింది.

దీనికితోడు **1991** నుండి దశలవారీగా పతనమవుతున్న రూపాయి విలువ ఆయిల్ దిగుమతుల ఖర్చును గణనీయంగా పెంచివేసింది. ఆర్థికశాఖ ఈ ద్రవ్య విలువ పతనం సగటు మనిషిపై వేసిన పెనుభారాన్ని గుర్తించి తడుముకుండా ఎగుమతుల ద్వారా ఇండియాను మరింత పోటీగా మార్చడమెలా అని మల్లగుల్లాలు పడుతోంది. దేశంపై ప్రపంచబ్యాంకు, ఐ.ఎమ్.ఎఫ్. శీతకన్ను పడిన మరుక్షణమే రూపాయి విలువ పతనమైపోయిందన్నది జగమెరిగిన సత్యం.

## దేశీయ ఇంధన వనరులు విదేశీ కంపెనీలకు ధారాదత్తం

**1994**లో ప్రభుత్వం దేశంలో కొత్తగా కనుగొన్న మూడు చమురుక్షేత్రాలను పన్నా-ముక్తా, తపతి, రవ్వ ఉత్పత్తిలో వాటా ఒప్పందాలను ప్రకటించి వాటిని వరుసగా ఎన్రాన్, రిలయెన్స్‌లకు వీడియోకాన్, కమాండ్ పెట్రోలియం, రవ్వ ఆయిల్‌లలో కూడిన కన్సార్టియంకి అప్పగించింది. వీటిలో ఎన్రాన్ ఆయిల్ అండ్ గ్యాస్ లిమిటెడ్ అమెరికాకి, రవ్వ ఆయిల్ ప్రైవేటు లిమిటెడ్ జపాన్ మరుబెనీ సంస్థకు చెందినవి. **1994** నుంచే బాంబేహై నీలమ్ క్షేత్రాలను కూడా తదుపరి అభివృద్ధికిగాను విదేశీ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు జరిగాయి. అయితే యివన్నీ అదనపు చమురును వెలికితీసే లక్ష్యంతోగాక యిప్పటికే కనుగొని వృద్ధిచేసిన పన్నా-ముక్తా, మధ్య, దక్షిణ తపతి, రవ్వ (కృష్ణా-గోదావరి బేసిన్) క్షేత్రాలను ప్రైవేటు కంపెనీలకు స్వాధీనపర్చడంపై దేశంలో పెద్ద అలజడి చెలరేగింది. ఇంతాచేసి సాధిస్తున్నదేమంటే విదేశీ కంపెనీల చూపంతా సులువుగా డబుగి కొల్లగొట్టుకపోవడంమీదేగానీ దేశీయ చమురురంగపు దీర్ఘకాలిక అభివృద్ధిని లెక్కచేయడంలేదు. **1996** మార్చికి ఓ.ఎన్.జి.సి.లో **3.38%**, ఇండియన్ ఆయిల్‌లో **7.96%**, గ్యాస్ అథారిటీలో **3.37%**, భారత పెట్రోలియంలో **3.38%**, బొంగైగావ్ రిఫైనరీలో **25%**, హిందుస్తాన్ పెట్రోలియంలో **49%** షేర్లను ప్రభుత్వం విదేశీ కంపెనీలకు అమ్మివేసింది. విదేశీ ఆధిపత్యం పెరుగుతున్న యీ కంపెనీలకు లాభాలను చేకూర్చిపెట్టేందుకే పెట్రో ధరలను పెంచుతూ దాన్ని దాచిపెట్టేందుకు అబద్ధాల పెనుపుట్టలను వెలికితీస్తున్న ప్రభుత్వం దేశీయ పెట్రోలియం వనరులను సామ్రాజ్యవాద కంపెనీలపరం చేస్తూ యీ దోపిడీ భారమంతా భారత ప్రజలపై మోపుతోంది. ఇంకా దారుణమేమంటే, చమురు అన్వేషణకిగాను కేటాయించ బడిన నిధులను గత సంవత్సరం తగ్గించివేశారు. అంతేకాదు, రిలయెన్స్, ఎన్రాన్ కంపెనీలు పై క్షేత్రాల నుంచి వెలికితీసే క్రూడాయిల్‌ని అంతర్జాతీయ ధరలకు అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వం చేతులు కట్టుకుని మరీ కల్పించింది. దీని ఫలితంగా ఒక మెట్రిక్ టన్ను దేశీయ క్రూడాయిల్‌కి యింతవరకూ **2,500** రూ॥లు చెల్లిస్తుండగా ఎన్రాన్ యిక **6,800** రూ॥లను నిరగింధంగా వసూలుచేస్తుంది. ఓ.ఎన్.జి.సి.కి కేటాయించాల్సిన నిధులపై కూడా కోత విధించిన ప్రభుత్వమే ఆయిల్‌పూల్ అకౌంట్ లోటుపేరుచెప్పి పెట్రో ధరలను ప్రతి ఏటా పెంచే పథకాల కల్పనలో తలమునకలయి వుంది. చమురు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి మాట ఏమోగానీ, ప్రభుత్వానికి 'పన్నుల స్వయం సమృద్ధి'కిగాను ఆయిల్‌పూల్ అకౌంట్ తిరుగులేని సాధనంగా మారిపోయింది.

ఇలా ప్రతి అంశంలోనూ అభివృద్ధి సాధించడానికిగాను సంపన్నులకు పన్నురాయితీలు తప్పనిసరి అంటూ మరోవైపు పేదలకందించే సబ్సిడీలే ద్రవ్యలోటుకు కారణమని చెబుతున్న పాలకవర్గాల స్వభావం ఎవరి అభివృద్ధిని కోరుకుంటున్నదో తేటతెల్లమవుతూనే వుంది. ప్రతి వంద రూ॥ల విలువైన చమురుపై **32%** కస్టమ్స్, దానిపై **20%** ఎక్సయిజ్ సుంకాలను విధిస్తూ వందకు **150** రూ॥లుగా చమురు విలువను పెంచి దానిని **120**లకు అమ్ముతూ తాను **36** రూ॥ల సబ్సిడీని చమురుకిగాను యిచ్చి నష్టపోతున్నామని చెప్తూ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న టక్కుటమారీ విద్యలను చూస్తే ఏ 'మాయలమరాఠీ' కూడా ప్రభుత్వం గారడీ ముందు సరిపోలలేడు. డీజిల్‌పై కేంద్రం విధిస్తున్న సవాలక్ష పన్నులను తొలగిస్తే లీటర్ డీజిల్‌ను మూడు రూ॥ల లోపుకే అందించవచ్చు. అయితే ఇంధన విధాన ప్రకటనలోని ప్రజా ప్రయోజనకర అంశాలను ఒకటొకటిగా దునుమాడుతున్న ప్రభుత్వం ఆదాయంపన్ను కార్పొరేట్ పన్నుల తగ్గింపు ద్వారా సంపన్నులకు **20,000** కోట్ల రూ॥ల రాయితీలను అప్పనంగా వదిలిపెడుతున్నది.

## ఆయిల్‌పూల్ సమస్యకు పరిష్కారం

ఆయిల్‌పూల్ నిధిని మొత్తంగా మింగేసింది కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖే కాబట్టి **1989** నుంచి **1993** వరకు అది కొల్లగొట్టిన **8,900** కోట్ల రూ॥ల పూల్ నిధిని మామూలు ప్రకారం ఐదు శాతం వడ్డీరేటుతో యిపుడు చెల్లించేసినా లోటు మటుమాయమవడమే కాకుండా **4,429** కోట్ల రూ॥ల మిగులు ఏర్పడుతుంది. అల్లే చమురురంగం నుండి **1997-98** సం॥కి వసూలుచేయాలని ప్రభుత్వం నిర్దేశించిన **20,000** కోట్ల రూ॥ల పన్నులలో పావు శాతాన్ని అకౌంట్‌కి మళ్ళించినా ఆయిల్‌పూల్ అకౌంట్ లోటు గణనీయంగా పూడుతుంది.

అయితే సమస్యను సృష్టిస్తున్నదీ, ఆ భారాన్ని ఎటుతిరిగీ ప్రజల మూపులపై మోపుతున్నదీ కూడా ప్రభుత్వమే కాబట్టి ఆయిల్‌పూల్ అకౌంట్ అనే బంగారు బాతుగడ్లను కొల్లగొట్టకుండా అది ప్రజా ప్రయోజనాలకు కాపాడుతుందన్న ఆశలు ఎవ్వరికీ లేవు. యునైటెడ్ ఫ్రంట్‌ను తమ చెట్టు కాయలాగా భావించే సి.పి.ఐ., సి.పి.ఎమ్. రివిజనిస్టుల పార్టీలకు తప్ప మరెవ్వరికీ యిలాంటి

## సామ్రాజ్యవాదం అంటించిన కార్చిచ్చులో మసి అవుతున్న ప్రపంచ మహారణ్యాలు

## ఆగ్నేయాసియా ప్రాంతంపై దట్టంగా కమ్ముకున్న పొగమేఘాలు

## పశ్చిమ ఆస్ట్రేలియా – బ్రెజిల్, అమెజాన్ అడవుల్లో కార్చిచ్చు

ప్రపంచ పెట్టుబడిదారీ విధానం విసిరిన పెనుమంటలకు తూర్పు ఆగ్నేయ ఆసియా దేశాల కరెన్సీలూ, స్టాక్ మార్కెట్లే కాక వాటి అమూల్యమైన మహారణ్యాలు కూడా నిలువునా అంటుకు పోతున్నాయి.సామ్రాజ్యవాదపు ఎగుమతి జోన్లగా విస్తారమైన అటవీ సంపదల సరఫరా కేంద్రాలుగా, పశ్చిమదేశాల సెక్స్ టూరిజం కేంద్రాలుగా గత కొన్ని దశాబ్దాలుగా అవతరించిన ఆగ్నేయాసియా దేశాలు (ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేషియా, ఫిలిప్పైన్స్,) గ్లోబలైజేషన్ అనివార్య ఫలితంగా మహా అర్థిక, సామాజిక విపత్తుల పాలబడటమే గాక ప్రపంచ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని పర్యావరణ ఉత్పాతానికి కూడా గురయినాయి. ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇండోనేషియా కీకారణ్యాలలో బహుళజాతి కలప తయారీ సంస్థలు ప్లాంటేషన్ –తోటల పెంపకం –కంపెనీలూ దురాశతో సృష్టించిన పెనుమంటలు ఆగ్నేయాసియాలోనూ, కొన్ని తూర్పు ఆసియా దేశాల పొడవునా దట్టమైన పొగమేఘాలను సృష్టించాయి. ప్రకృతి వైపరీత్యంగా, ఎల్‌నైనో (సముద్ర ఉష్ణజల ప్రవాహాల వ్యతిరేక చలనం) విపత్కర సృష్టిగా ఇంతవరకూ ఇండోనేషియా పాలకవర్గాలూ, ప్రపంచబ్యాంకూ దాని తైనాతీలూ అభివర్ణిస్తూ వచ్చిన ఈ మారణ ధూమమేఘాలు పెట్టుబడిదారీ విధ్వంసకర అభివృద్ధి దుష్ఫలితం మాత్రమే.

ఇండోనేషియా మహారణ్యాలలోకి స్థానిక ప్రజల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించి లక్షలాది ఎకరాలలో కలప నరికివేతకు, పామ్ ఆయిల్ తదితర సామ్రాజ్యవాద వ్యాపార పంటతోటల పెంపకానికి గాను మూడు దశాబ్దాల క్రితం లైసెన్సులు సంపాదించుకున్న **30** బహుళ జాతి కంపెనీలు ఎప్పటిలాగే రాబోయే సీజన్‌కి అడవిని సిద్ధంచేయటానికి గానూ విచ్చలవిడిగా అడవిని మేనెల నుండి తగులబెట్టడంతో ఈ విపత్తు ప్రారంభమయింది. అప్పటినుండి సుమిత్రా, కాలిమంథన్, ఇరీన్‌జావా ప్రాంతాల్లోని **8** లక్షల హెక్టార్ల మేరకు దట్టమైన అడవులను, వాణిజ్య పంట తోటలను, వ్యవసాయభూములను దహించివేసిన కార్చిచ్చు ఆగస్ట్ చివరకు దేశ సరిహద్దుల అవతలకి బ్రహ్మాండమైన పొగమేఘాలను వ్యాపింప జేసింది. ఇండోనేషియాలోని పై తొలి మూడు ప్రాంతాల్లో దట్టమైన పొగ మేఘాలవల్ల వారాల తరబడి పరిసరాలు కనిపించక పోవటంతో దేశీయ విమాన సర్వీసులను రద్దు చేశారు. సముద్ర జలాల్లోని ఓడల రాక పోకలను దారి మళ్ళించారు. జకార్తా నుంచి మెడాన్ కి పయనించే ఇండోనేషియా గరుడ విమానం సెప్టెంబర్ **26** రాత్రి దృశ్య లోపంతో నేలమీద దిగటానికి కొన్ని నిముషాల ముందు చెట్లకు ఢీకొని కూలిపోయి **12** మంది సిబగిందితో సహా **234** మంది ప్రయాణీకులు దుర్మరణం చెందటంతో కార్చిచ్చు ప్రభావం ప్రపంచమంతా ప్రచారమయింది. ఇండోనేషియా, మలేషియా సముద్ర జలాలగుండా తిరిగే నౌకల్లో కనీసం అరడజను సరుకు రవాణా నౌకలు పరస్పరం ఢీకొని మునిగిపోయాయి. ఆ రాత్రే మద్రాస్‌కి సంబంధించిన విక్రమన్ రవాణనౌక ఎదురుగుండా వచ్చే భారీ చమురు రవాణానౌకను ఢీకొని **29** మంది ప్రజలు చనిపోయారు.

సెప్టెంబర్ **15** నుంచి **28** లోపు ఈ పొగమేఘాలు మలేషియా, సింగపూర్, పిలిప్పైన్స్, దక్షిణ థాయ్‌లాండ్,

---

భ్రమలు లేవు. అధికాదాయం ఆస్తులు వున్నందుకుగాను ధనికవర్గాలపై ప్రభుత్వాలు విధించే ప్రత్యక్ష పన్నులు ప్రపంచంలోకెల్లా భారతదేశంలోనే అతి తక్కువగానూ, అశేష ప్రజానీకం వాడే సరుకులపై విధించే పరోక్ష పన్నులు ప్రపంచంలోకెల్లా మన దేశంలోనే అతి ఎక్కువగా వుంటున్న యీ పరిస్థితుల్లో ఆయిల్‌పూల్ లోటుకు అసలైన కారకులైన సంపన్నవర్గాలపై లోటుభారాన్ని ప్రభుత్వం మోపుతుందని భావించడం ఎడారిలో ఎండమావులను వెతకడం వంటిదే. ప్రజలకందించే సబ్సిడీలంటేనే శివమెత్తిపోతున్న దోపిడీ ప్రభుత్వాలు గత **50** సం॥లుగా జాతీయ బ్యాంకుల ద్వారా గుత్తాధిపత్య పారిశ్రామిక సంస్థలకు అప్పనంగా అందించిన **47,000** కోట్ల రూ॥లను వసూలుచేయకుండా తిరిగిరాని రుణాలను లెక్కించుకోమని బ్యాంకులకు ఆదేశించడమే కాకుండా పారిశ్రామిక రంగానికి మరిన్ని నూతన రుణాల కల్పనకి ఏర్పాటుచేయమని బ్యాంకులను వత్తిడి చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే యీ కుంభకోణాలన్నీ వాస్తవానికి సబ్సిడీలను ఎవరు కొల్లగొట్టుకుపోతున్నారో చెప్పకనే చెబుతున్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాల ద్వారా రావాల్సిన రాబడులు, పెట్రోల్ పంపిణీకై ఆయిల్ కంపెనీలకు చెల్లించాల్సిన మొత్తాలకన్నా తక్కువైపోయి ఆయిల్‌పూల్ లోటు ఏర్పడుతోందని అబద్ధాలు చెప్పి **18,000** కోట్ల రూ॥లు లోటుమొత్తాన్ని వచ్చే **5–7** సం॥ల లోగా ప్రజల నుంచే వసూలుచేయాలని సంకల్పించిన ప్రభుత్వం డీజిల్‌తో సహా **65%** మేర పెట్రో ఉత్పత్తులను ప్రభుత్వ నియంత్రణ నుండి తప్పించి మార్కెట్ ధరల చిద్విలాసాలకు విడిచిపెట్టాలని సెప్టెంబరులో తీర్మానించింది. పెట్రో ఉత్పత్తుల ధరలపై నిర్ణయాధికారాన్ని గాలికి వదలివేయదలచిన ప్రభుత్వం యీ తీర్మానంతో మొత్తం ఆయిల్‌రంగాన్నే బహుళజాతి సంస్థల పరంచేసే పెనుమార్గానికి తలుపులు తెరిచింది. అంటే భవిష్యత్తులో ఎన్రాన్‌లు, మల్‌బరూనీలూ, షెల్‌లూ, భారతదేశంలో చమురు ధరలు ఎంత వుండాలని నిర్ణయించేందుకు మార్గం సుగమమైంది. దేశ ఆర్థిక వ్యవస్థ జీవనాడిపై జరుగుతున్న యీ పెనుదాడిని విశాల ప్రజానీకం తిప్పికొట్టాలి. ❑

బ్రూనైలనే కాక ఆస్ట్రేలియాని కూడా చుట్టుముట్టాయి. ఈ ప్రాంతం మొత్తం మీద మలేషియా అన్నింటికంటే అధికంగా వీటి ఉత్పాతానికి గురైంది. సెప్టెంబర్ మధ్యలో మలేషియాపై విరుచుకుపడ్డ పొగమేఘాల వల్ల శరావక్ రాష్ట్రమంతటా పర్యావరణ ఎమర్జెన్సీని ప్రకటించారు. ఈ రాష్ట్రంలో వాయు కాలుష్య సూచిక మానవ చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా **839** పాయింట్లకు చేరుకుంది. సాధారణంగా **50-100** పాయింట్లను దాటినా దాన్ని ఆనారోగ్య హేతువుగా అంతర్జాతీయ ప్రమాణాలు భావిస్తున్నాయి. ఈ సూచిక వారాల తరబడి **500** పాయింట్లకు పైగానే ఉండిపోయింది. ఈ రాష్ట్రంలో **10** మీటర్లకు పైగా అవతలి పరిసరాలు సైతం కన్పించకుండా పోవటమే గాక నెలరోజుల పాటు సూర్యకాంతి ఈ రాష్ట్రంపై ప్రసరించలేదు. దీంతో పాఠశాలలు, ఫ్యాక్టరీలు, నిర్మాణ కార్యకలాపాలు మొత్తంగా స్తంభించిపోయాయి. వీధుల్లో నివసించేవారికి నగర మేయర్ ఉచితంగా మాస్కులు పంచి పెట్టాల్సివచ్చింది. ఇక శరావక్ రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో ఈ పొగ వల్ల ఏం జరుగుతున్నది కూడా ప్రపంచానికి తెలీకుండాపోయింది. ఈ పరిస్థితుల్లో పర్యావరణ ఎమర్జెన్సీని ప్రకటించాక ఈ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు ప్రజాప్రతినిధులు పరిస్థితిని నివారించటంపోయి ప్రైవేట్ విమానాల్లో విదేశీ యాత్రలకు సిద్ధమై పొగబారి నుండి తప్పించుకున్నారు. నగరాల ప్రజలు శ్వాస సంబంధ వ్యాధులబారి నుండి తప్పించుకోవటానికి ఎగబడటంతో ముక్కులకు తగిలించే పేపర్ మాస్కుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అలాగే స్ట్రయిట్ రాష్ట్రంలో **400** మీటర్లకు మించి అవతలి పరిసరాలు కనపడకపోవడంతో రోజుల తరబడి రవాణా నౌకలు తమ రాడార్ల మీద ఎదురుగా వచ్చే నౌకల గురించి జాగ్రత్తగా పరిశీలించడానికే పరిమితమైపోయాయి. ఇండోనేషియాలోని సుమిత్రా అడవుల్లో కార్చిచ్చు వల్ల మలేషియా రాజధాని కౌలాలంపూర్‌తో సహా పలు నగరాలను నెలల తరబడి పొగమేఘాలు చుట్టుముట్టి వాయుకాలుష్యంలో ముంచెత్తివేశాయి.

సింగపూర్‌ని చుట్టుముట్టిన పొగమేఘాల ఫలితంగా **11** బిలియన్ డాలర్‌ల విలువైన టూరిజం పరిశ్రమ నేలకరుచుకుపోయింది. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, హాంకాంగ్‌ల నుండి సింగపూర్‌కి వెల్లువలా తరలివచ్చే విదేశీ యాత్రికులు తమ ప్రయాణాలను అర్ధాంతరంగా వాయిదావేసుకున్నారు. టూరిజంపై ఆధారపడ్డ వందలాది హోటళ్ళు, రెస్టారెంట్లు, రిసార్టులు, వెలవెలబోయాయి. సింగపూర్‌లో రెండు కిలోమీటర్ల ఎత్తులో పోయే విమానాలు సైతం దట్టమైన పొగమేఘాల్లో అదృశ్యమైపోయాయి. పొగ ప్రభావంతో ఆగ్నేయాసియా ప్రాంత ఆకాశం మొత్తంగా పసుపుపచ్చ రంగులోకి మారిపోయింది. చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంభవించిన ఈ పర్యావరణ విపత్తు మిలియన్ల కొలదీ ప్రజల ఆరోగ్య పరిస్థితిని తారుమారు చేసింది. మొత్తం రెండు కోట్ల మంది ప్రజల జీవితం దట్టమైన పొగమేఘాల్లో చిక్కుకునిపోగా **40** వేల మందికి పైగా దగ్గు, ఆస్త్మా వంటి శ్వాస సంబంధ వ్యాధులతో ఆస్పత్రుల పాలయినారు. లక్షలాది మంది జనం జీవితాల్లో రోజుల తరబడి సర్జికల్ మాస్కులు ఒక భాగమైపోయాయి. మలేషియా, సింగపూర్ వంటి స్థానికదేశాలొక వైపూ, విమాన పతనం తర్వాత మేల్కొన్న పశ్చిమ దేశాలొక వైపూ ఇండోనేషియాలో కార్చిచ్చు నిరోధక చర్యలు చేపట్టినా అవన్నీ నిరుపయోగమైపోయాయి. ఎప్పటికంటే ఆలస్యంగా వచ్చిన రుతుపవన వర్షాలే కార్చిచ్చును, పొగమేఘాలను తాత్కాలికంగా ఉపశమింపజేశాయి. ఇక పశ్చిమ ఆస్ట్రేలియాలో అక్టోబర్ మొదట్లో **50** చోట్ల రగిలిన కార్చిచ్చువల్ల దాదాపు **10** లక్షల హెక్టార్ల దట్టమైన అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేయటమేగాక డిసెంబర్ నెల మొదటి వారానికి కూడా అదుపులోకి రాలేదు.

## జాతి విధ్వంసం పునాదులపై ఇండోనేషియా 'నూతన' వ్యవస్థ

ఏకకాలంలో ఇండోనేషియాపై తీవ్రంగా విరుచుకుపడిన ఆర్థిక పర్యావరణ విపత్తులు రెండూ **1966** లో జనరల్ సుహార్తో దేశంలో ప్రతిపక్షమన్నది లేకుండా నిర్మూలించి ఏర్పరిచిన నూతన తరహా వ్యవస్థ యొక్క విషప్రభావాలను ఎన్నడూ లేని విధంగా ఇపుడు ప్రపంచానికి చాటి చెప్పాయి. అమెరికా సామ్రాజ్య వాదపు సైనిక ఏజెంట్‌గా మారి దాని వ్యూహాత్మక ప్రయోజనాల పరిరక్షణకు గాను **1967** లో **8** లక్షల మంది కమ్యూనిస్టు తిరుగుబాటుదార్లను, ఉదారవాదులను, వామపక్ష మేధావులను, ప్రజాస్వామికవాదులను ఊచకోత కోసి నూతన వ్యవస్థ అంటే ఏమిటో నిరూపించిన సుహార్తో **33** సం॥ల నియంతృత్వ పదఘట్టనలో ఇండోనేషియా జాతీయ ప్రయోజనాలను, సామాన్య ప్రజల జీవన కాంక్షలను కాలరాచివేశాడు. వేళ్ళమీద లెక్కపెట్ట గలిగిన పారిశ్రామిక కుటుంబాల చేతుల్లో జాతిసంపదలన్నీ ఇరుక్కుపోగా మరోవైపు అమూల్యమైన ప్రకృతి వనరులనూ, అటవీ సంపదలనూ సామ్రాజ్యవాదులు హస్తగతం చేసేశాడు. ఈ క్రమంలో మిలియన్ల కొలదీ గిరిజన, స్థానిక ప్రజలు తమ ఆవాసాల నుంచి వెళ్ళగొట్టబడి ప్రభుత్వ జాతీయ భద్రతా పథకాల కింద తమ నేలమీద తామే మైనారిటీలయిపోయినారు.

ఆసియా ఖండంలోకెల్లా అతి పెద్ద అటవీ ప్రాంతానికి ఇండోనేషియా నెలవైంది. మొత్తం ఆగ్నేయాసియా ప్రాంత అరణ్యాలలో **60%** ఒక్క ఇండోనేషియాలోనే ఉన్నాయి. ప్రపంచంలోని ప్రకృతిపరమైన ఊపిరితిత్తులలో ఇది ఒకటి. ప్రపంచంలోని మొత్తం ఉష్ణమండల అరణ్యాలలో ఇండోనేషియా వాటా **10** శాతం. వాణిజ్యపరంగా, పర్యావరణపరంగా, అమూల్యమైన, సంపద్వంతమైన అరణ్యాలు ఇండోనేషియా సొత్తు. ప్రపంచంలోని **12** అత్యంత జీవన వైవిధ్యపు – mega-diversity – కేంద్రాలలో ఇండోనేషియా ఒకటి. ఇలాంటి కేంద్రాలు ఆసియా మొత్తం మీద అయిదు మాత్రమే ఉన్నాయి. ఇండోనేషియాలోని కాలిమాంథన్ ప్రాంతం, బ్రెజిల్‌లోని అమెజాన్ తర్వాత ప్రపంచంలోని రెండవ అతి పెద్ద ఉష్ణమండల వర్షాటడవులకు నిలయంగా ఉంది. ఈ ప్రాంతంలో ఒక హెక్టార్ కంటే తక్కువ ప్రాంతంలో **203** తోట మొక్కల జాతులు ఉన్నట్లు శాస్త్రజ్ఞులు గుర్తించారు. అంతేకాక ఈ ప్రాంతంలో **11,000** పుష్ప జాతులను, **221** అటవీ జంతు జాతులను, **92** రకాల గబ్బిలాలను, **549** పక్షి జాతులను, **14** రకాల నరవానర జాతులను కూడా ప్రకృతి శాస్త్రజ్ఞులు నమోదు చేశారు. కలప వంటి అటవీ

సంపదల దహనంతో ఆర్థికంగా ఏర్పడిననష్టాలే కాకుండా ఈ జీవ వైవిధ్యపు అమూల్య సంపదలుకూడా చాలావరకు ప్రస్తుత కార్చిచ్చులో రగులుకుని పోయాయి. కాలీమంథన్ రాష్ట్రంలోని బోర్నియోలో జరిగిన విధ్వంసం నుంచి అక్కడి ప్రకృతి, పర్యావరణం కోలుకోవాలంటే కనీసం 25 సంవత్సరాలు పడుతుందని ఒక అంచనా. ఈ ప్రాంతంలో మొక్కల పెంపకానికి తగిన భూసారం నీటి నిల్వలూ పెనుమంటల ధాటికి తరిగి పోయాయని అంచనా. ఇండోనేషియా ఆదివాసీ గిరిజనుల నీటి వనరులను మొత్తంగా మరిగించివేసిన ఈ కార్చిచ్చు అడవుల్లోని వేలాది జంతుజాలపు ఆహార అవకాశాలను మట్టగించి వేయటంతో ఆ జంతువులు ఆహారంకోసం పరిసర గ్రామాలపై పడి గిరిజనుల చేతుల్లో కూలిపోతున్నాయి. మానవజాతికి జీవపరంగా అత్యంత సన్నిహిత బంధువులైన నరవానరాలు, ప్రసిద్ధిచెందిన ఇండోనేషియా జాతి తెల్ల ఏనుగులూ వందల సంఖ్యలో అడవుల్లో ఆశ్రయాన్ని కోల్పోయి సునాయాసంగా స్మగ్లర్ల చేతిలో పడుతున్నాయి. దీనికి తోడుగా పసిఫిక్ మహాసముద్రంలో వాతావరణ ప్రక్రియలో తీవ్ర మార్పుల ఫలితంగా ఏర్పడుతున్న ఎల్‌నైనో ప్రభావం వల్ల గత అర్ధ శతాబ్దంలోకెల్లా తీవ్ర ధాతు కరువు ఏర్పడి రుతుపవనాల రాకను అడ్డుకుంది.

ఇండోనేషియా అరణ్యాలపై వాణిజ్య కంపెనీల భస్మాసుర హస్తానికి 30 సం॥ల చరిత్ర ఉంది. ఈ దేశారణ్యాలు ప్రభుత్వ పాలనా విధానపు రంగస్థలంగా కూడా పాత్ర వహించాయి. 1960ల మధ్యలో కమ్యూనిస్టుల తిరుగుబాటును అమెరికా సాయంతో క్రూరంగా అణచివేసిన ఇండోనేషియా సైన్యానికి అడవులంటే ఎప్పటికీ ఆదివాసుల కల్లోలిత ప్రాంతాలుగానే కనిపిస్తాయి. దీంతో స్థానికుల ఆధిపత్యంలో గల ఈ ప్రాంతానికి భారీస్థాయి వలసలను ప్రోత్సహించే పథకాలను ప్రభుత్వం చేపట్టింది. దీంట్లో భాగంగా 36 లక్షలమంది ప్రజలు జావా నుండి అవతలి దీవులకు వలస పంపబడ్డారు. ఇలా తొలుత వలస వచ్చిన వారిలో ప్రథములు సైనికులే. వీళ్ళు తిరుగుబాటు ప్రాంతాలను అదుపులో పెట్టటానికి, ప్రతీఘాతుక చర్యలను సాగించటానికి ఉపయోగపడ్డారు. ఇలా మొదలైన పెనువలసలు అస్తవ్యస్త పరిస్థితులకు దారితీసాయి. వలస ప్రజలు తమ కివ్వబడిన ప్రాంతాలనేకాక చుట్టుపక్కల భూసారాన్ని కూడా నాశనం చేసేశారు. ఈ పెను వలస విధానం మొత్తం 33 లక్షల హెక్టార్ల అడవిని, అటవీ బీడుభూముల్ని ధ్వంసం చేసివేసింది. ఈ విధానం మరోవైపు స్థానిక ప్రజలను వారి భూముల నుంచి వెళ్ళగొట్టించి తమ ప్రాంతంలోనే వారిని మైనారిటీలను చేసివేసింది. సైన్యం, ప్రభుత్వం అభివృద్ధి సంస్థలు, ప్రపంచ బ్యాంకు కలిసి 'పోడు సేద్యాన్ని అవలంబించి పోడు భూములను నరికివేస్తూ కొత్త భూములకై ఆదివాసీలు అడవిని తగులబెడు తున్నందువల్లే అడవులు అంటుకుపోతున్నా'యని సునాయాసంగా ఆరోపించి గిరిజనులను మూకుమ్మడిగా అడవుల నుంచి పంపించాయి. ఈ విధానాల్లోని ఆదివాసీ వ్యతిరేక స్వభావం ఎంత బహిరంగంగా వ్యక్తం చేయబడిందంటే అప్పటి ఇండోనేషియా పెనువలసల విధాన మంత్రి మైనారిటీ ఆదివాసీ జాతులు అడవుల నుంచి తప్పనిసరిగా మాయమవ్వాల్సిందే అని ప్రకటించాడు. ఇలా రాజకీయపరంగా పోడు వ్యవసాయం మంచిదికాదని ప్రకటించాక కలప కంపెనీలకు, పామాయిల్ ఆర్థికవ్యవస్థకు రంగం సిద్ధం చేయబడింది. డచ్ సామ్రాజ్యవాదుల కాలం నుండి కూడా వాణిజ్య పంటల అభివృద్ధికై ఇండోనేషియాలో అమలవుతూ వస్తున్న భారీవలస trans-migration విధానం 1966 లో సుహార్తో పాలనకొచ్చాక తారాస్థాయికి చేరుకుంది. ఈ భారీవలసల నిరాగంధ విధానానికి 1976 నుంచి 1985 వరకు ప్రధాన ఆర్థిక సహాయకర్తగా ఉండిన ప్రపంచబ్యాంకు అంతర్జాతీయంగా విమర్శలపాలై తన పాత్రను తగ్గించుకున్నా సుహార్తో ప్రభుత్వం మాత్రం ఈ నిరగంధ విధానాన్ని కొనసాగించి 1984-89 మధ్యన 7,50,000 మందిని, 1989-94 మధ్య 5,50,000 మందిని, ఇలా తరలించింది. 1994-99 పంచవర్ష ప్రణాళికా కాలంలోనూ మరో 5,50,000 మందిని ఈ పథకం కింద తరలించాలని పథకం రూపొందించారు. చమురు, అటవీ ఎగుమతుల మీద ఆర్థికవ్యవస్థ ఉండటాన్ని మార్చే నెపంతో వాణిజ్యపంటల ఉత్పత్తిని అధికంచేసే తలంపుతో ప్రవేశపెట్టిన స్మాల్ హోల్డర్ స్కీమ్ వంటి పథకాలు ప్రజలపై పెనుభారం మోపాయి. కొన్ని ప్రాంతాల్లో వాణిజ్య ఎగుమతుల పంటల పెంపకానికై ప్రజలు గతంలో పెంచుకున్న సాంప్రదాయక వృక్ష వనాలను బలవంతంగా ప్రభుత్వం కాల్పించింది.

## కలప ఎగుమతుల దాడి

53 మిలియన్ల రక్షిత అడవులపై పలు రాయితీలతో కలప వ్యాపారులకు లైసెన్స్‌లను ఇచ్చారు. ఇక ఇండోనేషియా శాశ్వత అడవుల్లో సగభాగం ప్రైవేట్ కంపెనీలచే నడుస్తున్నాయి. సైన్య పదఘట్టనలతో మొదలైన సుహార్తో ప్రభుత్వం 1967లో 20 సం॥ల వ్యవధికల కలప లైసెన్స్‌లను జారీచేయటం మొదలైంది. అధికారిక కేంద్రానికి సన్నిహితంగా ఉంటున్న వారి అదుపులో ఈ కంపెనీలు ఉంటాయి. వీరిలో కొందరు సుహార్తో సన్నిహితులు. దేశంలోకెల్లా అతిపెద్ద కలప పారిశ్రామికుడైన బాబ్ హాసన్ సుహార్తోకి జీవిత పర్యంతం విశ్వసనీయకుడిగా ఉన్నాడు. ఒక అమెరికా కలప సంస్థా, ఇండోనేషియా సైనిక బలగాల యాజమాన్యంలో వుండే ఒక దేశీయ మదుపు సంస్థా కలిసి స్థాపించిన ఇంటర్నేషనల్ టింబర్ కార్పోరేషన్ అనే జాయింట్ వెంచర్ సంస్థ కాలిమంథన్ ప్రాంతంలోని 6 లక్షల హెక్టార్ల అడవులపై అదుపు కలిగి ఉంది. పై అమెరికా కలపసంస్థలో సుహార్తో కొడుకులు, బాబ్‌హాసన్‌లే షేర్ హోల్డర్లుగా ఉన్నారు. 1967 లో రూపొందించబడిన విదేశీ పెట్టుబడుల మదుపు చట్టం వివిధ డజన్లకొద్దీ బహుళజాతి కంపెనీల ప్రవేశానికి సునాయాసంగా దారి కల్పించింది. దేశంలోపలి, వెలుపలి ద్వీపకల్పాల్లోని అరణ్యాలపై వీటి దోపిడీకి అడ్డు లేకుండాను పోయింది. దేశంలోని కలప మిల్లులన్నీ అసోసియేషన్ -ఆప్‌కిండో-గా ఏర్పడినాయి. దీనికి నాయకత్వం వహించే బాబ్‌హాసన్ మొత్తం ఇండోనేషియా అటవీ విధానాన్నే శాసిస్తున్నాడు. నిరంకుశ రాజకీయ వాతావరణం, భూచట్టాల కర్కశత్వం అనేవి స్థానిక ప్రజలను అడవుల్లో ప్రవేశించనీయకుండా చేయటమేగాక ప్రస్తుత తరహా అదుపుచేయలేని పెనుమంటలకు కారణం అవుతూ ఉన్నాయి. ఫలితంగా తమ ప్రాంత అడవులకు ఏం జరుగుతుందో కూడా స్థానిక ప్రజలకు తెలియకుండా పోయిన పరిస్థితి ఏర్పడింది. 10 లక్షల సంఖ్యలో ఉండే డాయక్‌లనబడే

కాలీమంథన్ ప్రాంత ఆదివాసులు తమలో ఎవరైనా అడవిలోని చెట్టు కొమ్మల్ని నరకాలన్నా, పోడుకై చదును చేయాలన్నా తమ గిరిజన సాంప్రదాయ చట్టాల ప్రకారం ముందస్తుగా అనుమతి తీసువాలనే నిబంధనలను శతాబ్దాలుగావిధిస్తూ అడవులను తమకు తాముగా పరిరక్షించుకునేవారు. కొన్ని విస్తార ప్రాంతాలను పవిత్ర మైన రక్షిత ప్రాంతాలుగా ప్రకటించి నిబంధనలను అధిగమించే వారిపై భారీ జరిమానాలను విధిస్తూ అడవుల అనవసర నరికివేతను అడ్డుకునేవారు. ప్రభుత్వం ప్రకటించిన భారీ వలసల, ప్లాంటేషన్ పథకాల రాకతో గిరిజనుల ఈ సాంప్రదాయక అటవీ పరిరక్షణా చర్యలన్నీ గాలిలో కలిసిపోయాయి. సైన్యం మద్దతు కలిగిన ప్లాంటేషన్ కంపెనీల రాకతో ఈ డాయక్ ఆదివాసీలకు అటవీ ప్రాంతాలపై ఉన్నటువంటి సాంప్రదాయక నియంత్రణ వీగిపోయింది. అట్లే పామాయిల్ అంతర్జాతీయంగా పెరిగిన విపరీత డిమాండ్ ఫలితంగా పామాయిల్ తోటల విస్తరణకై తోటల యజమానులు అడవులను చదును చేసేందుకై వాటిని అంటించటమే అతి సులువైన మార్గంగా ఎంచుకున్నారు. దీనికి తోడు ఇండోనేషియా ప్రభుత్వం **2000** ల సంవత్సరం నాటికి **7.2** మిలియన్ టన్నుల ముడి పామాయిల్‌ని తయారుచేయాలని లక్ష్యం పెట్టుకుంది. దీనికి గానూ ప్రస్తుత పామ్ తోటల విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాల్సి ఉంది. అంటే **5.5** మిలియన్ల హెక్టార్ల తోటలను సిద్ధంచేయాలి. ఇప్పటికే దీన్ని సాధించటానికిగానూ విస్తార అటవీ ప్రాంతాన్ని నిర్మూలించి తోటలను అనువుగా తీర్చిదిద్దారు. ఇలా పామాయిల్, కలప, రబగిర్ ఉత్పత్తులను అధికం చేసే లక్ష్యసాధనలో ప్రభుత్వం ఇటీవలి సంవత్సరాలలో సుమిత్రా, కాలిమంథన్‌లలోని విస్తార అటవీ ప్రాంతాలను ప్లాంటేషన్ కంపెనీల పరం చేయటంతో ఇవి భారీ ఎత్తున అడవుల దహనానికి పూను కున్నాయి. అడవులను చదును చేయటంలో సమర్థంగా ఉపయోగ పడే యాంత్రిక సాధనాలెన్నో ఈ కంపెనీలకు తెలిసి వున్నా అప్పనంగా తమ వశమైన అడవులను అంటించేందుకు ఒక అగ్గిపుల్ల తప్పిస్తే డబుగి ఖర్చయ్యే ఇతర పద్ధతుల జోలికి పోవటమెందుకనే పారిశ్రామిక దురాశ ఇలా ఇండోనేషియా మహారణ్యాలను తుడిచి పెడుతోంది. **3** నుంచి **6** లక్షల హెక్టార్ల అడవులు ఈ సం॥రపు కార్చిచ్చులో తగులబడి పోయాయని అంచనా. ఒక బి.బి.సి రిపోర్ట్ అయితే **10** లక్షల హెక్టార్ల అడవులు అంటుకుపోయి ఉంటాయని ప్రకటించింది. సాధారణ పద్ధతులతో ఈ కార్చిచ్చును తొలగించటం సాధ్యంకాకపోగా ఋతుపవన వర్షాల తీవ్రతమీదే ఈ అంటుకున్న అడవులను చల్లార్చటమన్నది అధారపడి వుంటోంది.

## అడవుల అంతర్ధానం

అడవుల అంతర్ధానానికి కారణం పెట్టుబడిదారీ అభివృద్ధి సూత్రాలే. పది వేల సం॥ల క్రితం భూమండలంలో సగభాగం కాలుష్యం జాడలు కూడా లేని పచ్చని అడవులతో నిండిపోయి వుండిందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కానీ వీటిలో **70%** పైగా అడవులు ఒక్క **20**వ శతాబ్దంలోనే పూర్తిగా హరించుకు పోయినాయని తెలుస్తోంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మానవ జాతి అదాగిత విజయగాథలను లిఖించిన ఈ శతాబ్దమే అడవుల విధ్వంసనా మారణహోమానికి వేదికగా నిలిచింది. పదివేల ఏళ్ళనాటి హరిత పరంపరను కొనసాగిస్తున్న ప్రాంతాలుప్రపంచంలో ఈనాడు అక్కడక్కడ మాత్రమే మిగిలివున్నాయి. పారిశ్రామికీ కరణ, నగరాల తీవ్ర విస్తరణ, అధికోత్పత్తి పోటీ పరుగు పందెంలో గుత్తపెట్టుబడిదారీ కంపెనీలు మూకుమ్మడిగా సహజ వనరులను కొల్లగొట్టడం వంటి పరిణామాలు సతతహరితారణ్యాలను శరవేగంగా నిర్మూలించివేస్తున్నాయి. వేల సం॥లనాటి వృక్ష సంపదను నరికి తరలించటం చమురు, సహజవాయు, ఖనిజ నిక్షేపాల కోసం అడవులను ముంపుకు గురిచేయటం వాణిజ్య సంస్కృతిలో భాగంగా కలప ఎగుమతిలో విధ్వంసక పోటీతో దేశాల అటవీ సంపదలనే తరిగించేయటం ఆదివాసీలను అడవుల నుండి నిరగింధంగా ప్రతి దేశం తరిమివేయటం వంటివి పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి సూత్రాల దుష్ఫలితాలను ప్రపంచానికి తేటతెల్లం చేస్తున్నాయి. కేవలం **15** సం॥ల క్రితంకూడా భూగోళంలోని **15%** ఉష్ణమండల అరణ్యాలతో పచ్చగా ఉంటే ఇపుడు ఆ అడవుల భాగం ఏడు శాతానికి పడిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా మారుతుందో అర్థమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా వారానికి అయిదు మిలియన్ హెక్టార్ల అడవులు ఘోరంగా తుడిచిపెట్టుకు పోతున్నాయంటే సెకండుకు ఒక ఎకరం అడవి అంతరించి పోతోందంటే కారణం కలప ఎగుమతి పోటీలో **33** దేశాలు ప్రముఖ స్థానంలో వుండగా వాటిలో **23** దేశాలు రానున్న మూడేళ్ళలో పెను ముప్పును ఎదుర్కోనున్నాయని తెలుస్తోంది. ఆర్థిక వాణిజ్య రంగాలు అడవులపై పెనుభారం మోపుతున్నాయి. సామ్రాజ్యవాద రుణాల బారిన పడిన పలు దేశాలు ఆ రుణ చెల్లింపుల కోసం కలప ఎగుమతులను మార్గంగా చేపట్టాయి. ప్రపంచంలో తీవ్ర రుణభారంతో కుంగిపోతున్న **17** దేశాల్లో బ్రెజిల్, కోస్టారికా, పెరూ, మెక్సికో, జైరే, ఇండోనేషియా, పిలిప్పైన్స్ వంటిదేశాలు ఉష్ణమండలారణ్యాలను కల్గి ఉన్నాయి. తమ రుణభారం తీర్చేందు కోసం ఈ దేశాలన్నీ విధిగా అడవులపైనే ఆధారపడుతున్నాయి. ఈ అటవీ సంపదలన్నీ సంపన్న దేశాలకే తరలిపోతున్నాయి. ప్రపంచ జనాభాలో కేవలం **20%** మంది అవసరాల కోసం **80%** వనరులు ఖర్చయిపోతున్న సందర్గంలో అడవులు సైతం కరిగిపోతున్నాయి. అమెరికా, పశ్చిమ ఐరోపా, జపాన్, ఆస్ట్రేలియా, హాంకాంగ్, సింగపూర్, తైవాన్, మధ్య ప్రాచ్యంలోని గల్ఫ్ దేశాలూ ఇలా వేళ్ళ మీద లెక్కించగలిగిన దేశాలు అంతర్జాతీయ వనరుల్లో నాలుగింట మూడొంతుల పైచిలుకు భాగాన్ని కొల్లగొడుతున్నాయి. ఈ దేశాలు తక్కినవాటికంటే ఐదురెట్లు అధికంగా వనరుల్ని వాడుకొంటుండ టంతో ఈ ప్రభావం పరోక్షంగా అడవులపై ఎంతో వుంటోంది.

## అడవుల ప్రపంచీకరణ

ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, అమెజాన్ అటవీ ప్రాంతాలలో ఒకే కాలంలో రగులుకున్న కార్చిచ్చు అడవుల ప్రపంచీకరణ దుష్ప్రభావానికి నిదర్శనంగా కన్పిస్తోంది. సెప్టెంబర్– అక్టోబర్ నెలల్లో అమెజాన్ అడవుల్లో రగులుకున్న కార్చిచ్చు పొగమేఘాలపై ఉపగ్రహాలు పంపించిన చిత్రాలు ఆగ్నేయాసియా ప్రాంతంలోని కార్చిచ్చుస్థాయిని అమెజాన్ కార్చిచ్చు మించిపోయి వుందని తెలిపాయి. బ్రెజిల్ పరిధిలోని అమెజాన్ అడవుల్లో

పెనుమంటలు ఒక సం॥ర కాలంలో **28%** పెరిగాయి. **1996** లో **20,000** చోట్ల ఈ అడవులంటుకుంటే **1997**లో అవి **25,000** సంఖ్యకు పెరిగాయని ఉపగ్రహ చిత్రాలు తెలిపాయి. ఇండోనేషియా అడవుల్లోని కార్చిచ్చు వల్ల ఆగ్నేయాసియా ప్రాంతం అంతా వాయుకాలుష్యంలో చిక్కుకుపోతే అమెజాన్ అడవుల్లోని మిలియన్ల కొద్దీ చదరపు కి.మీ పొడవునా అంటుకున్న కార్చిచ్చు దీర్ఘకాలంలో అంతర్జాతీయ పర్యావరణ విపత్తులకు దారి తీస్తుందని అంచనా. సం॥ల పొడవునా నిరంతరం అమెజాన్ అడవులు అంటుకు పోతున్నాయి. ఉపగ్రహాలు రాత్రిపూట మాత్రమే అతి పెద్దవైన పొడవైన పెనుమంటలను ఇక్కడ చిత్రీకరించటంవల్ల వాస్తవ చిత్రణ పూర్తిగా తెలీయటం లేదు. బ్రెజిల్‌లోని సంపన్న వర్గాల చేతుల్లో మహారణ్యాలు చిక్కుకుపోయినదాని ఫలితమే ఈ పెనుమంటలు. **1991-94** మధ్యలోనే అడవుల నిర్మూలన **35%** మేరకు పెరిగింది. దాదాపు **15** మిలియన్ల వృక్ష, జంతుజాతుల ఉనికికి నిలయంగా ఉంటున్న ఈ అమెజాన్ వర్షాటడవులను బ్రెజిల్ ప్రభుత్వం **1960**లలో బహుళజాతి కంపెనీలకు హస్తగతం చేయటానికి పూనుకుంది. అమెజాన్ తీరప్రాంతాన్ని ఆర్థికంగా వృద్ధిచేయాలనే పేరుతో మొదలైన ఈ పథకం వల్ల ఈ ప్రాంతం లోని గనులను, కలపను, చమురు క్షేత్రాలను కొల్లగొట్టడానికి బహుళజాతి సంస్థలు వెల్లువెత్తాయి. అమెజాన్‌కి సంబంధించి ఏ రకమైన పర్యావరణ సంబంధ శాసనాలు లేకపోవటంతో ఇక్కడ తయారవుతున్న కలపలో **80%** చట్టవిరుద్ధంగా తరలింప బడుతోంది. ఈ తరహా అభివృద్ధి ఫలితం అడవుల నిర్మూలన లోనూ, ఆదివాసుల భూముల్ని కోల్పోవటంలోనూ వ్యక్తమవు తుంది.

విలువైన, అరుదైన మహాగనీ కలపతోపాటు ఇతర అటవీ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతిచేసి రుణభారం తీర్చుకోవ టానికిగానూ లాటిన్ అమెరికన్ దేశాలు అమెజాన్ అడవుల్లో బహుళజాతి కంపెనీలను దింపటంతో అవి అరణ్యాల మారుమూలల్లోకి కూడా ఆధునిక రోడ్డు సౌకర్యాలకై భారీ పెట్టుబడులను గుమ్మరించి అమెజాన్ అమూల్య సంపదలను కొల్లగొట్టడం ప్రారంభించాయి. అమెరికాకి గొడ్డుమాంసం ఎగుమతులకు కూడా అమెజాన్ అరణ్యాలు నిర్మూలింపబడి పచ్చిక బయళ్ళుగా మారుతున్నాయి. ఈ పర్యావరణ విధ్వంసక ఎగుమతులన్నీ గ్లోబలైజేషన్ ప్రక్రియ నుంచే వెల్లువెత్తాయి. వర్ధమాన దేశాలు అటవీ సంపదలను కొల్లగొడుతూనే మరోవైపు సామ్రాజ్యవాద పశ్చిమదేశాల ప్రపంచ అటవీ పరిరక్షణా చర్యలూ, నిబంధనలు ఝళిపిస్తున్నాయి. మయాన్మార్, మలేషియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్ దేశాలు ఒక్కోటి సం॥కి మిలియన్ హెక్టార్లకు పైగా అడవులను నిర్మూలిస్తున్నాయి. ఉష్ణమండలపు గట్టి కలప ఎగుమతుల్లో మలేషియాదే ప్రపంచంలో ప్రథమస్థానం **2000** సం॥నాటికి ఫిలిప్పైన్స్‌లోని బీడు అడవులన్నీ కనుమరుగైపోతాయని అంచనా. థాయ్‌లాండ్‌లో అరణ్యాలు భూభాగంలో **22** శాతానికి తగ్గిపోయాయి. ఇంతవరకూ ఈ ప్రాంతంలో కలప ఉత్పత్తులను కొల్లగొట్టిన వాణిజ్య కంపెనీలు ఇపుడు కాంబోడియా, మయాన్మార్‌లపై పడ్డాయి.

సరకుల మారకం, పరస్పరం గొంతులు కోసుకునే వాణిజ్య పోటీలు, లాభాలవేటే తప్ప హృదయం లేని పెట్టుబడిదారీ అభివృద్ధి సూత్రాల స్థానంలో ప్రకృతికీ, మానవజాతికీ మధ్య అనుబంధాన్ని శిఖరస్థాయికి తీసుకుపోగల నూతన విధానాలు ఉనికిలోకి రాకుండా ప్రపంచ పర్యావరణ విధ్వంసానికి ఎవరూ అడ్డుకట్టలు వేయలేరు. అయితే ఈ ఉత్పత్తి కార్యకలాపాల సామాజిక ఫలితాలను కూడా నియంత్రించగలిగేందుకుగానూ ఇంతవరకూ అమల్లో ఉన్న ఉత్పత్తి విధానంలోనూ దీంతోపాటు మన సామాజిక వ్యవస్థ అంతట్లోనూ సమూలమైన విప్లవం రావటం అవసరం. ❑

## మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్, సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పార్టీ యూనిటీ)లకు రివల్యూషనరీ ఇంటర్నేషనల్ మూమెంట్ (RIM) విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్ !

మావోయిస్ట్ కమ్యూనిస్టు సెంటర్ (MCC), సి.పి.ఐ. (ఎమ్-ఎల్) పార్టీయూనిటీల మధ్య ఇటీవల వరుసగా జరుగుతున్న హింసాత్మక ఘర్షణలను విప్లవకర అంతర్జాతీయ ఉద్యమం RIM కమిటీ ఎటువంటి శషభిషలు లేకుండా వ్యతిరేకిస్తోంది. ఈ దాడులను తక్షణమే ఆపివేయాలని కోరుతున్న మావోయిస్టు విప్లవకారులు, వర్గచైతన్యం కల శ్రామికుల, పోరాడే రైతాంగం, విప్లవకర మేధావులు ఆందోళనలతో మేం శృతికలుపుతున్నాం. దీంతోపాటుగా ప్రజా బాహుళ్యపు విమర్శలను తలదాల్చి వాటి నుండి నేర్చుకోమని, యిటువంటి సంఘటనలకు మూలమై, వాటిని రేపుతున్న సైద్ధాంతిక, రాజకీయ పునాదులను లోతుగా పరిశీలించమని 'ఎమ్.సి.సి.', 'పార్టీ యూనిటీ'లను డిమాండు చేస్తున్నాం.

భారతదేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ, విశాల ప్రజానీకం విముక్తికై పరితపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నెలకొన్న ఈ విషాదకర అధ్యాయాన్ని ఖచ్చితంగా ముగించడానికీ, మార్క్సిజం, లెనినిజం, మావోయిజంని మరింత స్పష్టంగా గ్రహించేందుకూ, సామ్రాజ్యవాదానికి, భూస్వామ్య విధానానికి, నిరంకుశ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకమైన పోరాటపు సకల విప్లవశక్తిని ప్రదర్శించడానికి రివిజనిజంపై విమర్శని తీవ్రతరం చేయడానికీ, నక్సలగిరీ **30**వ వార్షికోత్సవ సందరాగన్ని మనం స్వీకరిద్దాం.

**20.10.'97 రివల్యూషనరీ ఇంటర్నేషనల్ మూమెంట్ కమిటీ**

# ''పెండింగ్ ఫైళ్ళ పరిష్కార వారోత్సవం'' పేరుతో పెండింగ్ ఫైళ్ళను క్లోజింగ్ ఫైళ్ళుగా మారుస్తున్న చంద్రబాబు

జన్మభూమి, ప్రజలవద్దకు పాలన, శ్రమదానం వంటివి ప్రజలముందు అభాసుకావడంతో ఎప్పుడూ ఏదో ఒక 'సంబరం'తో వార్తల్లోకి రావాలనుకునే చంద్రబాబు యీసారి పెండింగ్ ఫైళ్ళను పరిష్కరించే తతంగం చేపట్టాడు. సెప్టెంబరు **15** నుండి **21** వరకు జరిగిన యీ వారోత్సవంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ఒక్కసారిగా కదిలి ఫైళ్ళను దుమ్ముకూడా దులపకుండా చెత్తకుండీకో, అగ్నికో ఆహుతి యిచ్చేశారు. ఈ ఫైళ్ళ పరిష్కారం యొక్క ప్రత్యేకత ఏమంటే పరిష్కారం పేరుతో ఆ ఫైళ్ళను శాశ్వతంగా మూసివేయడమే. ఈ వారోత్సవంలోని మొదటి రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం ఆరు లక్షలకు పైగా ఫైళ్ళను 'పరిష్కరించినట్లు' గొప్పలు చెప్పుకుంది. ఈ ఆరు లక్షల ఫైళ్ళలో ఐదు లక్షల అరవై వేల వరకు గత అనేక సం॥లుగా కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజలు పెట్టుకున్న అప్లికేషన్లే. ఈ ఫైళ్ళను పరిష్కరించడమంటే ఏమి చేయాలి? అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు పంపిణీచేయాలి. కాని, యిప్పటికే సబ్సిడీబియ్యం తగ్గించి క్రమక్రమంగా యీ పథకం ఎత్తివేతకు నిర్ణయించుకున్న రాష్ట్రప్రభుత్వం — కొత్త రేషన్‌కార్డులు యివ్వరాదనే విధాన నిర్ణయం ఒకటి రాత్రికి రాత్రే తీసుకుని, మరునాటి నుండి ఆ ఫైళ్ళన్నీ మూసివేసి లక్షలాది ఫైళ్ళను పరిష్కరించినట్లుగా గప్పాలు కొట్టుకున్నది. ఈ ఫైళ్ళను అగ్నికి ఆహుతి చేయడమో, చెత్తికుండీల్లోకి విసిరివేయడమో ప్రభుత్వాధికారులు చేసిన 'సమర్థవంతమైన పెండింగ్ ఫైళ్ళ వారోత్సవం. అలాగే పెండింగ్ ఫైళ్ళను ఒక శాఖ నుండి మరొక శాఖకు బదిలీచేసి ఫైళ్ళు పరిష్కరించిన లెక్కల్లో రాసేసుకున్నారు. ఆ ఫైళ్ళు చేరిన ఆ శాఖవారు మరో శాఖకు బదిలీచేయడమో లేక తమ పరిధిలోకి రాదనో ఆ ఫైళ్ళను మూసివేసి ఫైళ్ళను పరిష్కరించిన లెక్కల్లో వారూ రాసేసుకున్నారు. పరిష్కరించామని చెబుతున్న మరో రకం ఫైళ్ళలో ఎక్కువశాతం రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు వ్యవహారాలకు సంబంధించినవే. వారంరోజుల అనంతరం పది లక్షల ఫైళ్ళను పరిష్కరించామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకోగా అందులో ముప్పావు భాగం 'అర్ధాంతరంగా' ఆ ఫైళ్ళను మూసివేసినవే. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే ''యిలా అర్ధాంతరంగా మూసివేసిన ఫైళ్ళ సంఖ్య రెండు లక్షల వరకు'' వుంటాయని పేర్కొన్నాడంటే యీ ఫైళ్ళ వారోత్సవం ఎంత హాస్యాస్పదంగా మారిందో తెలుసుకోవచ్చును. పనిలో పనిగా 'ప్రజల వద్దకు పాలన' పేరుతో ప్రజల నుండి వచ్చిన వేలాది అభ్యర్థనలను యీ ఫైళ్ళ వారోత్సవంలో అగ్నికి ఆహుతిగా సమర్పించారు. ఈ వారం రోజులు హైటెక్ ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తూ అధికారులను నిలదీస్తున్న చిత్రాలే వార్తాపత్రికల్లో, టీవీ వార్తల్లో చోటుచేసుకున్నాయి. చంద్రబాబుకు కావాల్సింది అది మాత్రమే. పేరుకు పేరు, ఆ ముసుగులో ఫైళ్ళను మూసివేయడం.

## సర్వం అవినీతిమయం

స్వయంగా అవినీతిలో అగ్రతాంబూలం పొందే చంద్రబాబు గత రెండు సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రీ సంపాదించనంతటి సంపదలను కూడగట్టాడు. అనేక వందల కోట్లు హైటెక్‌గా అక్రమంగా సంపాదించాడని తెలుగుదేశం పార్టీ మోహన్‌బాబే కోడై కూయాల్సివచ్చింది. ''యథారాజా తథా సేవక'' లాగా అనేక దశాబ్దాలుగా ప్రభుత్వయంత్రాంగం క్రింది నుండి పై వరకు ఎవరికి సాధ్యమైన రీతిలో వారు లంచాలు మేసి 'ఇందుగలది అందు లేదనే' సందేహం లేకుండా రెవిన్యూ ఆఫీసుల నుండి న్యాయస్థానాల వరకు అవినీతితో భ్రష్టుపట్టించి ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలపాలిట యమరూపాలుగా మార్చివేశారు. ప్రభుత్వ పనివిధానంపై, నిజాయితీపై ప్రజలకు రవ్వంత విశ్వాసం కూడా లేదు.

ఏళ్ళ తరబడి ఫైళ్ళు ఎందుకు లక్షల సంఖ్యలో మూలుగుతున్నాయి? ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల పట్ల, రాష్ట్రాభివృద్ధి పట్ల యీ దోపిడీ ప్రభుత్వాలకు కనీస బాధ్యత లేకపోవడమే. సెక్షన్‌కో రేటు, ఫైలుకో రేటు నిర్ణయమై ముఖ్యమంత్రి వరకు పర్సెంటేజీలలో ఆ ఫైళ్ళ పరిష్కారం కావాల్సివస్తున్నందున యీ ఫైళ్ళు మూలగటమే యీ ప్రభుత్వాలకు కావలసింది. అవి ఆలస్యమవుతున్నకొద్దీ వాటి రేటు కూడా పెరుగుతూనే వుంటుంది. ఇపుడు జరిగిందల్లా ప్రజలకు సంబంధించిన ముడుపులకు ఎక్కువ అవకాశంలేని ఫైళ్ళను వదిలించుకునే కార్యక్రమమే. ప్రజలను వంచించి మోసం చేయడానికి చంద్రబాబు ఎన్ని హైటెక్ వేషాలేసినప్పటికీ ప్రజలు వాటిని సరిగ్గానే గమనించి చంద్రబాబు నాటకానికి తెర దించుతారు. ❑

# విప్లవోద్యమానికి ఆటంకంగా పరిణమించిన ప్రజాద్రోహులను శిక్షిస్తున్న ప్రజలు

## దండకారణ్యం :

### కారు కుడియామి ఖతం

గడ్చిరోలి డివిజన్‌లో ఖాకీల హంతకదాడులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. విప్లవకారుల అనుపానులు తెలిసిన వెంటనే వందలాది ప్రత్యేక కమెండో బలగాలు చేరుకుంటాయి. అంతేగాకుండా గత ఎనిమిదేళ్లుగా **'జులై-28'** అమరుల సంస్మరణ దినాన్ని ప్రజలు, విప్లవకారులు పాటించకుండా దెబగితీయాలని పోలీసు యంత్రాంగం తెగ తంటాలు పడుతుంది. అందులో భాగంగానే ఈ యేడు సంస్మరణ వారాన్ని విఫలం చేయాలని పోలీసులు వారం రోజుల ముందునుండే ప్రత్యేక బ్యాచీలుగా ఏర్పడి డివిజన్ వ్యాప్తంగా గస్తికి పూనుకున్నారు. ఇందులో భాగంగానే ఒక కమెండో బ్యాచ్ **27** సాయంకాలానికి భామ్రాగడ్ తాలూకా ఘట్ట రేంజిలోని నామ్‌గుండ గ్రామానికి చేరుకుంది. మరునాడు ఉదయం పుంజులు కూయకముందే పోలీసులు సర్వ సన్నాహాలతో గస్తికి బయలుదేరి పగటివరకు కండి గ్రామానికి చేరుకున్నారు.

కండి గ్రామంలో ప్రజలు జులై **28** పాటించడానికై కార్యక్రమాలు అప్పగించి వెళ్లిన గెరిల్లాల జాడ పోలీసులకు గ్రామ పటేల్ అందించాడు. దీనితో పోలీసులు ముగ్గురితో కూడిన గెరిల్లా బృందాన్ని వెంబడించారు. అనారోగ్యంతో ఉన్న గెరిల్లాలు మార్గమధ్యంలో అలసట తీర్చుకోవడానికి ఒక ఖేతుల్ (పంట పొలంలోని గుడిసె) లో అరగంట విశ్రాంతి తీసుకోవడంతో పోలీసుల వలలో చిక్కారు. అక్కడ జరిగిన పోలీసు ఎదురుకాల్పులో కామ్రేడ్ రఘు (బుధురాం, పాండు) నేలకొరిగాడు. మిగతా గెరిల్లాలు తప్పుకున్నారు.

తదనంతరం పోలీసుల హత్యాకాండను ఖండిస్తూ ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రజావీరుని వార్త వెంటనే అ ఏరియాలోని ప్రజలందరికి తెల్సింది తాము శ్రద్ధాపూర్వకంగా, విప్లవ పట్టుదలతో జరుపుకునే ''అమరుల వారం''లో ప్రజలు కామ్రేడ్ రఘు అమరత్వాన్ని ఆదర్శంగా నిలుపుకున్నారు. అమరుల స్థూపాల ముందు తాము చేసిన బాసలో ''విప్లవకారులను హతమార్చే ద్రోహులందరిని కఠినంగా శిక్షించాలనీ, అమరుల ఆశయాలను నిజం చేయాలనీ'' నినదించారు.

ఆ ఏరియాలో పెల్లుబికిన ప్రజా నిరసన పరాకాష్టగా **17.12.'96**న కండి గ్రామ పోలీసు పటేల్ కారు కుడియామి గెరిల్లాల చేతుల్లో మరణశిక్ష పొందాడు. వీడి మరణవార్త వినడంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పీడ విరగడైందని సంతోషించారు.

### పెత్తందారు, పోలీసు ఇన్ఫార్మర్ దుబ్బ తాతారావు ఖతం

దక్షిణ బస్తర్ భూపాలపట్నం తహశీల్ మద్దేడ్ రేంజిలోని వంగపెల్లి గ్రామానికి చెందిన పెత్తందారు. పోలీసు ఇన్ఫార్మర్ దుబగి తాతారావుని గెరిల్లాలు జులై **20**న ఖతం చేశారు.

గ్రామంలో తాతారావు చిన్నపాటి భూస్వామిగా వుండి పెత్తనం చలాయిస్తూ వస్తున్నాడు. గత పది సంవత్సరాలుగా గ్రామంలో సంఘం వెలిసినప్పటి నుండి సంఘంపై కత్తిగట్టి అవకాశం దొరికినప్పుడల్లా అణచివేసే ప్రయత్నం చేస్తున్నాడు. **1990**లో జరిగిన జనాజాగరణ్‌లో ముఖ్య పాత్ర వహించి వంగపెల్లి, ఎంచవాడ సంఘ నాయకులను పట్టించి తన్నాడు. దళం సామాన్లను పోలీసులకు అప్పగించాడు. తిరిగి పెత్తనం సంపాదించాలని విర్రవీగాడు. జన జాగరణ్ వ్యతిరేక దళం వీడిని ప్రజల సమక్షంలో శిక్షించి దండుగ విధించింది. ఈ దండుగ డబుగిలు కూడా గ్రామంలో చందాల ద్వారా ప్రోగుచేశాడు. ఈ విషయంలో దేహశుద్ధి పొందాడు. ఈ విషయాన్ని కూడా తన కోడలి ద్వారా పోలీసులకు చేరవేశాడు. దళం మళ్లీ హెచ్చరించింది. అలా గ్రామంలో సంఘం బలపడకుండా అడ్డంకిగా మారాడు, దళంకు అన్నం తెచ్చి అలాగే దళంతో ఉంటామన్న యువకులపై దళం వెళ్లిపోయాక పంచాయతీ చేసి తన్నించాడు. జుర్మానాలు విధించాడు, 'పీను పండుగ' పేరుమీద అయా కుటుంబాల నుండి విపరీతమైన చందాలు వసూలు చేసి రెండు పెద్ద ఇళ్లు కట్టాడు. వీని పెత్తందారీ తనాన్ని వహించని కొందరు యువకులు దళం ప్రోత్సాహంతో సంఘం నిర్మించుకున్నారు, గ్రామ ప్రజలందరితో కలిసి వీడి జుర్మానాలకు వ్యతిరేకంగా మాట్లాడారు, ఎలాగో వీరి పేర్లు తెలుసుకున్న తాతారావు రహస్యంగా పోలీసులకు చేరవేసి అరెస్టు చేయించాడు. అలాగే మరో మాజీ సంఘ నాయకుడు సైకిలు కొన్నందుకు కక్షతో అరెస్టు చేయించాడు. చుట్టుప్రక్కల గ్రామాల సంఘ యువకుల ద్వారా అన్ని విషయాలు తెలుసు కుంటున్న గెరిల్లాలు ఒకరోజు రాత్రి పక్కింటిలో ఉండి ప్లాను ప్రకారం వీడిని పట్టుకొని కొంత దూరం తీసుకునిపోయి అన్నీ అడిగింది. వారందరినీ తానే పట్టించానని ఒప్పుకున్నాడు. ఇలాంటి వాడి పీడ ప్రజలకు లేకుండా గెరిల్లాలు వీడిని వదిలించుకున్నారు.

### జనజాగరణ్ నేత సోడి సత్యంకు శిక్ష

గతంలో అదివాసీ రైతాంగ పోరాటాలను, సంఘ నాయకత్వాన్ని నిర్మూలించాలని అప్పటి బి.జె.పి ప్రభుత్వం, మహేంద్రకర్మలు చేసిన జనజాగరణ్‌లలో మద్దేడ్ రేంజి నుండి ప్రముఖంగా పాల్గొన్న వ్యక్తి పోడి సత్యం.

వీడు కూలిపనులు చేయించుకొని డబుగిలు ఎగ్గొట్టడం, ప్రజలను బెదిరించి లంచాలు-దండుగలు గుంజడం చేసేవాడు. సంఘం వీని అఘాయిత్యాలపై నిలదీసింది. ప్రజల కూలీ డబుగిలు వెంటనే చెల్లించాలని తీర్పు నిచ్చింది. అప్పటి నుండి డి.ఏ.కె. ఎం.ఎస్.పై కక్ష గట్టి అదనుకోసం చూస్తూ జనజాగరణ్ అభియాన్ రావటంతో దానిలో చేరాడు. ప్రజలను, సంఘ సభ్యులను విపరీతంగా కొట్టాడు, కొట్టించాడు. పోలీసులకు పట్టించి కేసులు పెట్టించాడు. అటు పిమ్మట ప్రాణభయంతో పోలీసు స్టేషన్ దగ్గర రక్షణలో ఉంటున్నాడు. ప్రజల నిర్ణయం మేరకు వీడిని ఖతం చేసేందుకు సెప్టెంబర్ **20**న గెరిల్లాలు వాడి ఇంటికి వెళ్లారు. బయటకు రమ్మని పిలిస్తే తలుపు తీయకపోవడంతో కిటికీ నుండి వాడిపై కాల్పులు జరిపారు. గాయపడిన సోడిసత్యం క్రింద పడగానే చనిపోయాడనుకుని గెరిల్లాలు వెళ్లగా హిస్పిటల్లో చావుబ్రతుకుల్లో ఉన్నాడు.

పోలీసు రక్షణలో ఉన్నా ప్రజాశిక్షల నుండి ఎలాంటి నేతలు రక్షింపబడరని ఇంకోసారి ప్రజాఉద్యమం నిరూపించింది.

## ప్రజాకంటకుడు, భూస్వామి, రివిజనిస్టు పార్టీ నేత అయిన శ్యామల వెంకటరెడ్డి ఖతం

భద్రచలం మండలం మల్లంపేట భూస్వామి అయిన **45** సంవత్సరాల శ్యామల వెంకటరెడ్డి రివిజనిస్టు (సి.పి.యం) పార్టీకి చెందిన రైతుకూలీ సంఘంలో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఉన్నాడు. జిల్లా మార్క్సిస్టు పార్టీకి కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు.

వీడు బ్రతుకుతెరువుకై **1960** ప్రాంతంలో బూర్గంపాడు ఏరియా నుండి గోదావరి దాటి బస్తర్ సరిహద్దుల్లోని మల్లంపేటకు చేరుకున్నాడు. అప్పటి నుండి సి.పి.ఎం. కార్యకర్తగా చుట్టుప్రక్కల రైతాంగంతో పరిచయాలు పెంచుకొని క్రమంగా నాయకత్వ స్థానాన్ని అందుకున్నాడు. రివిజనిస్టు నేతగా స్థిరపడ్డాడు.

మల్లంపేట చుట్టూ దాదాపు ఆంధ్రలోని **40** గ్రామాలు, బస్తర్‌లోని **30** గ్రామాలు దగ్గర దగ్గరగా ఉంటాయి. ఈ గ్రామస్తులంతా అమాయక ఆదివాసీ రైతాంగమే. వీరి అమాయకత్వాన్ని ఆసరాచేసుకొని వెంకటరెడ్డి మల్లంపేటలో అక్రమంగా భూములు అక్రమించి **60** ఎకరాల సాగుభూమికి యజమాని అయ్యాడు, ఆదివాసీలనే జీతగాళ్లుగా కూలీలుగా ఉపయోగించుకుంటూ దోపిడి చేస్తున్నాడు. పార్టీ చందాల పేరు మీద వేల రూపాయలు కాజేసినాడు. దుకాణం పెట్టి ప్రజలను మోసం చేస్తూ అన్ని అవసరాలకు తనమీద అధారపడేట్లు చెప్పుచేడల్లో పెట్టుకున్నాడు. వడ్డీలకిస్తూ విపరీతంగా డబుగి గడిస్తూ వడ్డీ వ్యాపారిగా కూడా చలామణి అయ్యాడు.

అలా ఆర్థికంగా ప్రజలపై పెత్తనం సాగిస్తూ, దీన్ని ఉపయోగించుకొని రాజకీయంగా సి.పి.ఎం. పార్టీలో వారికి ఎన్నికల్లో ఓట్ల గ్యారంటీ ఇస్తూ పార్టీలో పై పదవులకు ప్రాకాడు. అలా వెంకటరెడ్డి కమ్యూనిస్టు పార్టీ పేరు మీద ప్రజలను మోసంచేస్తూ పెద్ద భూస్వామిగానూ, వడ్డీ వ్యాపారిగానూ, దుకాణదారునిగానూ స్థిరపడి సి.పి.యం. పార్టీలో నాయకత్వ స్థాయిని పొందాడు.

**1980**ల నుండి భద్రాచలం ఏరియాలో మన పార్టీ నాయకత్వంలో ప్రజలు సంఘటితపడటం ప్రారంభమైంది. అప్పటి వరకు ఎదురులేని నాయకుడిగా చెలామణి అయినవాడికి ప్రజలు సంఘటితపడడం కలవరాన్ని కలిగించింది. దానితో వారు చేసే ప్రతి పోరాటానికి ఏదోరకంగా అడ్డుపడుతూ, వారిని తన గుప్పెట్లో ఉంచుకునే తాప్రయంతో నిరంకుశంగా చూసి ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తుండేవారు. అలాగే వారితో ఉన్న లావాదేవీలను ఉపయోగించుకొని గెరిల్లాదళ కదలికలను గమనిస్తూ పోలీసులకు సమాచారం అందించేవాడు, ఈ పోలీసులు రంగంలోకి వచ్చి, అరెస్టులు సాగిస్తూ దళం కోసం మాటుగాస్తూ డంపు సామాన్ల కోసం ఇళ్లిల్లూ గాలిస్తుండేవారు.

ఇలా ప్రజాక్షేమానికి చీడపురుగైన వీడి ఇంటిపై **85** ప్రాంతంలో గెరిల్లాదళం దాడిచేసింది. అయితే కొద్దిలో తప్పించుకుని బయట పడ్డాడు. ఆ తర్వాత పోలీసుల సహాయంతో విచ్చలవిడిగా దాడులు చేయిస్తూ మనకు సహకరించిన రైతులపై ప్రతీకారాన్ని తీర్చుకునేవాడు.

పీపుల్స్‌వార్ ఉద్యమం ప్రధానంగా బస్తర్‌కు విస్తరించిన తర్వాత **1992** ప్రాంతంలో ఆంధ్ర-బస్తర్‌లకు చెందిన సుమారు **60** మంది ప్రజలు, గెరిల్లాలు కలిసి రెండవసారి వీడి ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో ఇంటిలో లేనందు వల్ల బ్రతికిపోయాడు. అయితే వీడికి సంబంధించిన లక్ష రూపాయల అస్తులను ప్రజలు స్వాధీన పరుచుకున్నారు.

ఈ రెండవ దాడి తర్వాత వెంకటరెడ్డి తన ఇంటిలోనే **30** మందితో ఎ.పి.యస్.పి. పోలీసు క్యాంపు పెట్టించుకొని ఆంధ్ర-బస్తర్ సరిహద్దు గ్రామాలపై పోలీసు దాడులు చేయిస్తూ ప్రజలకు ఒక గుదిబండగా తయారయినాడు, అనాటి నుండి పోలీసు రక్షణలోనే ఉంటున్నాడు. దోపిడి దౌర్జన్యాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నాడు.

గెరిల్లాదళం ప్రజల సహకారంతో వీడి కదలికలను నిరంతరం గమనిస్తూ నిఘావేసి వుంచింది. సెప్టెంబర్ **6, 1996**న తగిన సమయంగా భావించింది. పొలం నుండి ఇంటికి తిరిగి వస్తున్న వెంకటరెడ్డిని ప్రజల సహకారంతో దారికాచి మట్టుపెట్టింది. ప్రజలకు వీడి పీడ విరగడైంది.

వీడి అరాచకాలకు పోలీసు రక్షణ ఎంతటిదంటే ఈ దాడి విన్న మల్లంపేట ఎ.పి.యస్.పి. క్యాంపు ఎ.యస్.ఐ. రాజరత్నం శవాన్ని చూసి హడలిపోయి గుండెపోటుతో మరణించాడు.

వీరిద్దరి మరణంతో మల్లంపేటతో సహా సుమారు **70** గ్రామాల ప్రజలు ఉత్సాహం అనందం పొందారంటే ఆశ్చర్యం లేదు.

## పెత్తందారు నందు నేతమ్ గెరిల్లాల చేతుల్లో ఖతం

కేసకల్ దళం ప్రాంతంలోని తాడోకి గ్రామంలో నందు నేతం ఒక పెత్తందారు. వీడు గ్రామ పెత్తందారవడంతోనే విప్లవ కార్యక్రమాలకు ముందు నుండి అడ్డు తగులుతూ వస్తున్నాడు. వీడిని జబగి చరుస్తూ పోలీసులు నిలవడంతో, వీడు విప్లవ కార్యక్రమాల గూర్చి నిరంతరం పోలీసులకు ఉప్పందిస్తూండేవాడు. వీడి ఉనికి విప్లవ కార్యక్రమాలకు అటంకంగా మారడంతో వీడి ఖతంచేయాలని ప్రజలు నిర్ణయించారు. పోలీసులకు వెంటవెంట సమాచారమందించే ఏజెంట్‌గిరీ మాత్రమే కాకుండా, పోలీసుల వెంట గ్రామాలు, అడవి గాలిస్తూ విర్రవీగేవాడు. వీడిపై **1996** ప్రారంభంలో గెరిల్లాలు దాడిచేయగా త్రుటిలో తప్పి యిద్దరు మిలిటెంట్లు అరెస్టయ్యారు. ఆ తర్వాత **1996** ఆగస్టునెలలో గెరిల్లాలు వీడిని ఖతం చేవారు, వీడి అంతుచూడాలని ప్రజలు గెరిల్లాలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ వీడి ప్రతి కదలికను గెరిల్లాలకు చేరవేయడమే గాకుండా వీడి చావును కళ్ల చూసే వరకు అన్ని విధాల సహకరించి, వీడి పీడ విరగడ చేసుకున్నారు.

# ప్రజా పంచాయితీలు

### గ్రామ సమస్యల్లో పోలీసు జోక్యం హానికరమని గ్రహించిన బార్షవాడ గ్రామ ప్రజలు

గడ్‌చిరోలి ములిచేరా తాలూకా పైడిగుండం రేంజిలో గల బార్షవాడ గ్రామంలో గ్రామ దేవత. ఆ దేవతకు మొక్కు పూజారి ఉన్నాడు, ఆ పూజారి కొడుకుకి రేచీకటి వచ్చింది 'ఎవడో వోద చేశాడు. నా కొడుకు కళ్ళుకనపడటం లేదు' అంటూ పక్క గ్రామ పూజారి వద్దకు కొడుకుని తీసుకుపోయాడు. ఆ పూజారి 'నీ కొడుక్కి ఏలుపు (అడవి దేవత) పట్టింది. ఇకనుండి నీవు వేరే

మొక్కు-కొమ్మని' చెప్పాడు, అప్పటి నుండి ఆ పూజారి స్వంత దేవతను పెట్టి గ్రామంలో రెండు దేవతలను ఉనికిలోకి తెచ్చాడు, దీనితో గ్రామ ప్రజలకు పూజారికి విభేదాలు ఏర్పడి సమస్య పరిష్కారానికి పోలీసుల నాశ్రయించారు. పోలీసులు దీన్ని దురుగిద్దితో పరిష్కరించకుండా ప్రజలను 'పూజారికి ఏదైనా జరిగితే మీరే జవాబుదారీ' అని బెదిరించి వెళ్లగొట్టారు. అలా పూజారి పక్షం వహించి అతన్ని గ్రామ సంఘం విషయాలను తెలుసుకునేందుకు (ఇన్‌ఫార్మర్‌గా) వాడుకోవాలని ప్రయత్నించారు, ఈ విషయం గ్రహించిన గ్రామ సంఘం ప్రజాపంచాయతీ జరిపి పూజారికి అర్థం చేయించి, ప్రజలతూ అతనికి వచ్చిన సమస్యను పరిష్కరించింది.

## ప్రజలపై పెత్తనం చేస్తున్న సర్పంచ్‌తో సహా ఇద్దరికి దేహశుద్ధి

ఊసూరు రేంజి బుస్సపురం గ్రామ సర్పంచ్ పూనెం మంగుడు అతని తమ్ముడు బుద్రు గ్రామంలో ప్రజలపై పెత్తనం చెలాయిస్తూ దౌర్జన్యం చేసేవారు. డి.ఏ.కె.ఎం.ఎస్. సంఘం ఏర్పడి వీరి ఆటలు కట్టించాలని ప్రయత్నించిన యువకులను పోలీసులకు పట్టిస్తామని బెదిరించారు, తిట్టుకుంటూ బహిరంగంగా తిరిగేవారు.

ఈ అన్నదమ్ములిద్దరికి ఇరవై కుంటల (దాదాపు 80 ఎకరాల) భూమి ఉంది. అయినా ఇంకా భూమిని ఆపుకొని ఎవ్వరికి ఇవ్వకుండా తాను పెత్తనం చేస్తున్నాడు. ఆపిన కుంటను నరకవద్దని గెరిల్లాలు వీరిని హెచ్చరించారు. ఆ కోపంతో సంఘ యువకులు దళం కొరకు బియ్యం జమచేస్తుంటే క్రింద పడేసి కొట్టాడు, తిట్టాడు. గ్రామంలో కనీసం పాటపాడినా సహించకుండా సంఘ, దళం అంతుచూస్తానని విర్రవీగాడు. ప్రజల చేనుల్లోకి తమ గొడ్లను యథేచ్ఛగా వదిలిపెట్టి పంటను నాశనంగావించేవాడు. నోరు మెదిపితే నానావిధాల జులుం సాగించేవారు. ప్రజల్లో వచ్చే విభేదాల నుపయోగించుకుని పంచాయతీలు చేసి వందల రూపాయల జుర్మానాలు విధించేవారు.

వీరి ఆగడాలు అరికట్టాలని సంఘం నేతృత్వంలో ప్రజా పంచాయతీ జరిగింది. వీరు చేసే తప్పులకు ప్రజలు దేహశుద్ధి చేసి కాళ్లు మొక్కించుకున్నారు. మరోసారి అలా చేయమని అన్నదమ్ములు ఒప్పుకోవడంతో వదిలిపెట్టారు.

ఇదే రేంజి మారేడుబాక గ్రామ పాత సర్పంచ్ పొడియ ఉంగాల్ మరియు కొత్త సర్పంచ్ పొడియ కిష్టయ్య ఇద్దరూ కలిసి గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు గొడవపడితే పంచాయతీలు చేసి దండుగలు విధించి తిని తాగేవారు, గ్రామంలో గల హాస్టల్‌లో బాలురను భర్తీ చేయాలంటే హెడ్‌మాస్టర్, సర్పంచ్‌లిద్దరూ తప్పనిసరిగా కోళ్ళు, పైసలు తినేవారు. తాగేవారు, హాస్టల్‌లో వంట చేసే రైతుకు సంవత్సరానికి 2000 రూపాయలు దొరకవలసి ఉండగా సర్పంచులు దొంగ సంతకం చేసి తిన్నారు. సంఘం పంచాయతీ జరిపి డబుగిలు ఇవ్వమని చెప్పగా, డబుగి ఇవ్వకపోగా ఆ రైతుని కొట్టి గ్రామం విడిచి పోవాలని బెదిరించారు. ఇలా ఉంగాల్, కిష్టయ్య లిద్దరూ మొదటినుండి గ్రామంలో సంఘం ఉండవద్దు, దళం వద్దకు పోవద్దని బెదిరిస్తూ గ్రామ ప్రజలపై పెత్తనం చెలాయిస్తుండడంతో ప్రజా పంచాయతీ జరిగింది. వారు చేసిన తప్పులకు దేహశుద్ధి చేసి, కూలి డబుగిలు, వంట చేసిన రైతుకు జీతం ఇవ్వాలని హెచ్చరించి వదిలిపెట్టారు.

భూపాలపట్నం తహశీల్ అన్నారం గ్రామ పటేల్ కురుసం రామయ్య గ్రామ పంచాయతీలు చేస్తూ కోళ్లు, డబుగిలు దండుగల పేరుతో గుంజడం చేసేవాడు. దళానికి తన విషయం తెలుప వద్దంటూ సంఘ యువకులను హెచ్చరిస్తూ, చెబితే ఊరి నుండి వెళ్లగొడతాననీ, జగదల్‌పూర్ జైలుకి పంపుతానంటూ బెదిరించే వాడు. ఈ విషయం తెలిసిన గెరిల్లాలు అతన్ని హెచ్చరించి, అవన్నీ బంద్ పెట్టాలనీ, పోలీసులకు రిపోర్టు చేయొద్దనీ చెప్పింది. దళం వెళ్లిపోగానే మళ్లీ బెదిరించేవాడు. రోషయ్య వద్ద 70 రూపాయలు దండుగ, నాలుగు సీసాల కల్లు తాగారు. ఇదేగాక, ప్రజలపై పెత్తనం చెలాయిస్తుండేవాడు. దీనిని సహించని సంఘ యువకులు ప్రజా పంచాయితీ నిర్వహించి దేహశుద్ధి చేశారు. ఐదు వందల రూపాయలు దండగ వేసి రోషయ్యకు ఇవ్వాలని తీర్మానించి వదిలివేశారు.

ఆవపెల్లి రేంజి అగిపేట గ్రామ పూజారి, పటేల్, సర్పంచ్‌లు కలిసి గ్రామంలో సంఘం చేసే నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఎదిరించి తమ మాట వినేలా వత్తిడి చేస్తున్నారు. సంఘం కోరికకు భిన్నంగా పూజారి ఏసు మతంలో చేరినవారిని బెదిరించి వేయి రూపాయలు జుర్మానా విధించాడు. పోలీసులు వస్తారని బెదిరించి మహేంద్రకర్మకు సర్పంచ్ ఓట్లు వేయించాడు. వేయనివారిని, ఎందుకు వేయలేదని పటేల్ బెదిరించాడు. అలా ముగ్గురూ చేసే పెత్తనం వల్ల ప్రజాపంచాయతీ నిర్వహించి తప్పు ఒప్పించి నాలుగు దెబగిలు వేసి హెచ్చరించి వదిలారు. సర్పంచ్ పదవికి రాజీనామా చేయాలని షరతు పెట్టారు.

ఊసూరు రేంజి పూజారి కాంకేర్ గ్రామంలో దుకాణం, ట్రాక్టర్ అదాయంతో బ్రతుకుతున్న నేతగాని ఎల్లయ్య గ్రామ రాజకీయలలో కీలకపాత్ర వహిస్తుంటాడు. గతంలో సంఘ నాయకత్వంలో నాకేదారు బంగ్లాలు దగ్ధం చేశారు. తరువాత పూజారి కాంకేర్ పులియా నిర్వహిస్తుండగా దాన్ని ధ్వంసం చేసి సిమెంటును వెదజల్లి నిరుపయోగం చేశారు. ఈ రెండు కేసులు, సంఘ కార్యకలాపాలు పెరుగుదల – వాటితో ఓర్వలేని చిన్నపాటి నేత నేతగాని మల్లయ్య పోలీసులతో చేతులు కలిపాడు. 'కస్తూరిపాడు' గ్రామానికి చెందిన ఇద్దరు సంఘ యువకులను పోలీసులకు పట్టించాడు. సంఘ కార్యకలాపాలు, వ్యక్తుల పేర్లు అందచేస్తుండేవాడు. తాను పోలీసులకు సమాచారం అందించి దాన్ని ఇతరులు చేశారంటూ ప్రచారం మొదలుపెట్టాడు. రెండు వందల మంది ప్రజలతో ప్రజా పంచాయతీ జరిగి ఎల్లయ్యను నిలతీయగా అన్నీ వెళ్లగక్కాడు. దానితో వీనికి దేహశుద్ధి చేసి, తిరుగుతున్న కేసు ఖర్చుల కోసం ఐదు వేల రూపాయలు ఇవ్వాలని చెప్పి విడిచిపెట్టారు.

మురుదొండ గ్రామ జనపథ్ సర్పంచ్ బాడికే రాములు తన అధికారాన్నుపయోగించి గ్రామ ప్రజలను పీడిస్తున్నాడు. పంచాయతీలు చేసి దండుగలు తినటం, ప్రజలను వేధించటం చేస్తున్నాడు, తనకు లొంగనివారినీ, వ్యతిరేకుల్నీ కొట్టేవాడు. అలా ఇద్దరు రైతులను విపరీతంగా కొట్టగా, ఒక రైతు మరణించాడు. ఈ మధ్య మహేంద్రకర్మ ఆవపెల్లిలో మీటింగ్ చేసినపుడు అక్కడ వాడికి మంగళహారతులు పట్టాడు. గతంలో జనజాగరణ్‌లో పాల్గొన్నందుకు దేహశుద్ధి శిక్ష పొందిన బాడికె రామయ్య తిరిగి అవకాశం రాగానే పెత్తనం చెలాయించాలని చూస్తున్నాడు. వీటన్నిటితో విసిగిపోయిన గ్రామ ప్రజలందరు డి.ఏ.కె.ఎం.ఎస్. నేతృత్వంలో ప్రజాపంచాయితీ నిర్వహించారు. వీడి తప్పులను బహిర్గతపరచి సంఘం దేహశుద్ధి చేసి

# ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజల తిరస్కారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఏ ఒక్క సమస్యను పరిష్కరించక పైగా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచి, ప్రయాణ చార్జీలు పెంచి, మార్కెట్టు సరుకుల ధరల్ని పెంచి ప్రజల జీవితాలను దుర్భరం చేస్తూ మరొకవైపు క్రూర ఫాసిస్టు నిరగింధకాండను అమలు జరుపుతున్నాయి. మరొకవైపు తమ సమస్యల పరిష్కారం కోరుతూ, పోలీసు నిరగింధకాండను వ్యతిరేకిస్తూ నిరగింధకాండలో సైతం పెద్ద యెత్తున కదులుతూ ఎక్కడికక్కడ ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోఖోలు చేస్తున్నారు. కాలే కడుపులు, మండే గుండెలు కదం కదం కలుపుతున్నాయి. పిడికిళ్లు బిగుస్తున్నాయి. గొంతెత్తి నినదిస్తున్నాయి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తున్నాయి.

దీర్ఘకాలంగా సాగు నీరు, త్రాగునీరు సమస్యను ఎదుర్కొంటున్న వరంగల్ జిల్లా జనగాం, లింగాల ఘనపురం మండలాల ప్రజానీకం శ్రీరాంసాగర్ కాలువ పనులు పూర్తిచేసి నీటి కరువు సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఐదు వందల మంది ప్రజానీకం, స్థానిక ప్రజా ప్రతినిధులు కల్సి **1996** ఏప్రిల్ **27**న మరియు మే **5**న మూడు గంటలపాటు ధర్నాను, రెండు గంటల పాటు రాస్తారోఖోలు జరిపారు.

కరెంటు కోతను పరిష్కరిస్తూ **24** గంటలూ కరెంటు సప్లయి చేయాలని, సబ్సిడీలను కొనసాగించాలని తదితర డిమాండ్లపై రైతుకూలీ సంఘం పిలుపుపై మండల కేంద్రాలలో **1996** జులై పదిన రైతాంగ ర్యాలీ జరగనున్నందున ర్యాలీలను విఫలం చేసేందుకు పోలీసు నిరగింధకాండను తీవ్రతరం చేసి స్థానిక ప్రజా ప్రతినిధుల్ని ఒక రోజు ముందుగానే అరెస్టు చేసి, **144** సెక్షన్లు ప్రకటించడం జరిగింది. అయినప్పటికీ కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి ఏరియా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, కోమటి గొండాపూర్ తదితర గ్రామాలకు చెందిన దాదాపు **500** మంది ప్రజలు ట్రాక్టర్లలో మండల కేంద్రానికి తరలిపోగా ఊరి బయటనే పోలీసులు ఆపివేసి స్త్రీలు, పిల్లలతోబాటు ప్రజలందరిని రెండు గంటల పాటు ఎండలో నిలబెట్టారు. ట్రాక్టర్లను పోలీసు స్టేషన్లకు తీసుకెళ్లారు. అదేవిధంగా కరెంటు చార్జీలు, నీటి తీరువా తగ్గించాలని, సబ్సిడీలు కొనసాగించాలనే డిమాండ్లతో అదిలాబాద్ జిల్లా జైపూర్ మండలం గ్రామాలకు చెందిన దాదాపు **450** మంది ప్రజలు జులై **10** నాడు మండల కేంద్రంలో ఊరేగింపు జరిపి నినాదాలు ఇచ్చారు. మండల ఆఫీసు ముందు ధర్నా జరిపి వినతిపత్రం సమర్పించారు. అలాగే జైపూర్ మండలంలోని దాదాపు **50** మంది స్థానిక ప్రజా ప్రతినిధులు (సర్పంచులు, ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి., వార్డ్ మెంబర్లు) పీపుల్స్‌వార్ పార్టీపై, ప్రజా సంఘాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని, మార్కెట్టు సరుకుల ధరల్ని తగ్గించాలని, పెంచిన పన్నుల్ని తగ్గించాలనే డిమాండ్లతో హైదరాబాద్‌కు పోయి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా రైతాంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ

---

సర్పంచ్ పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించి వదిలింది. రైతుకు నష్టపరిహారం ఇస్తానని కూడా వాడితో ఒప్పించింది.

ఊసూరు రేంజి పొలంపెల్లి పాత సర్పంచ్ కారం ధర్మయ్య, వాడి తొత్తు మల్లయ్య గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ ఉండేవారు. సంఘం క్రమంగా బలపడి పంచాయతీలు చేయడం, సమావేశాలు జరపడం వీరికి హానికరంగా తోచింది. దీనితో సంఘంపై కన్నెర్ర చేశాడు. అరటిచెట్టు గొడవలో పంచాయతీ నిర్వహస్తున్న డి.ఏ.కె.ఎం.ఎస్. అధ్యక్షుడు బండిని, నీవు పంచాయతీ చేసేవాడివా? పెద్ద మనిషివా? అంటూ కొట్టాడు. ఫలితంగా గ్రామ ప్రజలందర్ని సంఘం పిలిచి ధర్మయ్యను పంచాయతీ చేసింది. గతంలో కూడా ధర్మయ్య, మల్లయ్యలు దళాన్ని పట్టించాలని చూశారనీ, సంఘంవారే 'సుకిలి' చేసి పోలీసులను తెచ్చి దళాన్ని పట్టించాలని ఒత్తిడి చేసేవారని ప్రజల్లో బయలు కావడంతో వారిద్దరికి దేహశుద్ధి చేసి, సంఘానికి అటంకం కావద్దని హెచ్చరించి వదిలారు.

ఇదే రేంజిలోని లంబాడిగూడెం గ్రామంలో తండ్రీ కొడుకుల తగాదా సంఘం ముందుకు వచ్చింది. 'కోడలు పనిచేయటం లేదు, మీరు చేరే ఊరిలో భూమి - అక్కడికి వెళ్ళి వేరే ఉండండ'ని కొడుకుతో తండ్రి అందాల్ అన్నాడు. తనకిది ఇష్టం లేకపోవడంతో కొడుకు ఉంగాల్ డి.ఏ.కె.ఎం.ఎస్.ను ఆశ్రయించాడు. ప్రజా పంచాయతీ జరిగింది. కొడుకు వేరే ఊరు పోనని, ఈ ఊరిలోనే భూమి, ఎడ్లు పంచి ఇవ్వాలని పట్టుబట్టాడు. దీనితో అన్నీ విన్న సంఘం అదే ఊరిలో భూమిని తండ్రీ కొడుకులకు సగం సగం పంచి ఎడ్లను కూడా అలాగే పంచి సమస్య పరిష్కారం చేసింది. ఇల్లు జాగ కూడా చూపించారు.

ఇదే రేంజిలో పావురుగూడెంలోని 'గాలి' అనే రైతు అదే గ్రామానికి చెందిన ఊరాల్ అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల కుంటను ఆక్రమించుకున్నాడు. ఊరాల్ ఈ సమస్యను డి.ఏ.కె.ఎం.ఎస్. ముందుకి తేవడంతో పావురుగూడెం, లంబాడిగూడెం ప్రజలతో పంచాయతీ నిర్వహించారు. దానిలో ఆ భూమిని ఊరాలు అతని అన్న కలిసి చెట్లు నరికి కుంటను తయారు చేశారని తేలడంతో ఆ భూమి ఊరాలకే చెందుతుందని తీర్పు ఇచ్చారు. 'గాలి'కి విషయాన్ని అర్థంచేయించి సామరస్యంగా పరిష్కరించారు.

సెంద్ర రేంజి సబ్‌మర్క గ్రామంలో మంత్రాల పేరుతో గత సంవత్సరం (**1995**) కురుసం పొదియాను, గోటా పంజాలు గొడ్డలితో నరికి చంపేశాడు. పంజాల్ అన్న చిన్న తమ్ముడికి మద్దత్తుగా పొదియా కుటుంబాన్ని బెదిరించి పోలీసు రిపోర్టివ్వకుండా చేశాడు. తలపంచు ఐదు వేలు ఇస్తానని చెప్పి కూడా ఇవ్వలేదు. వంజాలు అప్పటి జనజాగరణ్ నేత బందేపర్రి కొర్కాను కలుసుకుని కేసు లేకుండా చేసుకున్నాడు. ఊరికి దళం వెళ్లినప్పుడు తనే ముందు వచ్చి తప్పుడు సమాచారం ఇచ్చేవాడు. ఆ హత్యకు గురైన వ్యక్తికి మంత్రాలు చేయడం గాని, కల్లు తాగడం గానీ, గొడవలుపడటం గానీ ఏమీ లేవని గెరిల్లాల పరిశీలనలో తేలడంతో నిర్ణయం మేరకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలతో ప్రజాపంచాయతీ జరిపారు. విచారణలో కుసం పొదియా అత్త కురుసం మాసే 'హత్య తాను కళ్లారా చూశాననీ, మంచం మీద పడుకొని ఉండగా నరికి చంపాడ'ని స్వయంగా సాక్షిగా కావడంతో దేహశుద్ధి చేయాలని నిర్ణయించారు. గోటా వంజాలు, గోటా చిన్న వీరిద్దరికి దేహశుద్ధి చేసి తలపంచుగా **15** వేలు ఇప్పించారు. ❑

నిజామాబాద్ జిల్లాలోని లింగంపేట, తాడ్వాయి, నిజాంసాగర్ మండల కేంద్రాలలో జులై 7 నాడు వందలాదిగా ప్రజలు ఎం.ఆర్.ఓ. ఆఫీసు ముందు ధర్నాలు జరిపి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా రైతాంగ సమస్యల్ని పరిష్కరించాలనే డిమాండ్‌తో ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వెయ్యి మంది ప్రజలు బ్యానర్లు పట్టుకుని, డప్పుల చప్పుడుతో నినాదాలతో **1996** మార్చి ఐదున మండల కేంద్రంలో ఊరేగింపు, ధర్నా జరిపి వినతిపత్రం సమర్పించారు. చంద్రబాబు ప్రభుత్వం పన్నులను పెంచుతూ, కరెంటు ఛార్జీలను పెంచుతూ సబ్సిడీలను తగ్గిస్తున్నందుకు నిరసనగా వరంగల్ జిల్లా చిట్యాల ప్రాంతంలోని చిట్యాల, భూపాలపెల్లి, మొగుళ్లపెల్లి, రేగొండ మండలాల్లోని రైతాంగం మండల కేంద్రాలలో ధర్నా చేశారు. అలాగే పార్టీపై, ప్రజా సంఘాలపై పెట్టిన నిషేధాన్ని వ్యతిరేకిస్తూ, నిరగింధకాండను వ్యతిరేకిస్తూ నాలుగు మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. చిట్యాల మండలంలో బంద్ నిర్వహించారు, మొగుళ్ళపల్లి మండలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నోటికి నల్లగుడ్డ కట్టుకుని అర్థనగ్నంగా ప్రదర్శన జరిపి పోలీసుల చర్యల్ని, ప్రభుత్వ విధానాలను నిరసించారు. పశ్చిమ గోదావరి జిల్లా కాల్దారిలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన రైతులకు మూడు లక్షల రూ॥ల చొప్పున నష్టపరిహారం యివ్వాలని డిమాండ్ చేశారు.

రైతంగ సమస్యలపై ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్‌లో **500** మంది, నేరెడిగొండలో **200** మంది, ఇచ్చోడలో **500** మంది, బజార్ హత్నూర్‌లో **100** మంది చొప్పున ప్రజలు కదిలి ఊరేగింపులు జరిపి ఎం.ఆర్.ఓ.కు వినతిపత్రాలు సమర్పించారు. అలాగే మందమర్రి సెంటర్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అలాగే సింగరేణి ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ **25** మంది ఉపాధ్యాయులు యు.టి.ఎఫ్. నాయకత్వంలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ధర్నా జరిపి ఎం.ఇ.ఓ.కు మెమోరాండం సమర్పించారు. విద్యుత్తు ఛార్జీలు పెంపును, నీటి తీరువా పెంపును, సబ్సిడీ బియ్యం రేటు పెంపును వ్యతిరేకిస్తూ డీజిల్, పెట్రోలు ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఆదిలాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన **150** మంది ప్రజలు ఊరేగింపులు జరిపి మెమోరాండం సమర్పించారు. కడెం మండలం అల్లంపల్లి గ్రామంలో అనసూర్యబాయి అనే వివాహిత మహిళపై పత్తుసింగ్, ఇందల్ అనే ఇద్దరు యువకులు అత్యాచారం చేయడం, కుటుంబ సభ్యులు అనసూర్యబాయినే అనుమానించి అన్యాయంగా కొట్టడం, గ్రామ పెద్దలు పంచాయతీ జరిపి దోషులకు **500** రూ॥లు దండుగగా విధించి ఆ డబుగిను పెద్ద మనుషులు పంచుకోవడం, భార్యను వదిలేస్తానని అనసూర్యబాయినే భర్త నిర్ణయించుకోవడం విషయంలో ఏరియా గెరిల్లాదళం సూచనపై గ్రామంలోని మహిళలు, పురుషులు కాగడాలతో ఊరేగింపు జరిపారు. పంచాయతీ పెద్దల తీరును వ్యతిరేకించారు. పంచుకున్న దండగ డబుగిల్ని తిరిగి వసూలు చేసి ఎవరి డబుగిల్ని వారికిచ్చి ఇందల్‌ను దేహశుద్ధి చేసి మహిళల కాళ్లు మొక్కించి ముక్కు నేలకి రాయించారు. భార్యను వదిలివేయకుండా ఉంచుకుంటానంటూ అనసూర్య భర్త చేత ఒప్పించారు, అదే విధంగా రైతుల సమస్యలపై అఖిలపక్ష నాయకత్వంలో **1996** జులై **8** నాడు చెన్నూరు మండల కేంద్రంలో **450** మంది ప్రజలు ఊరేగింపు జరిపి, ఎం.ఆర్.ఓ. ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. రైతాంగ సమస్యలపై ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో అఖిల పక్ష నాయకత్వంలో జులై **8** నాడు వివిధ గ్రామాలకు చెందిన **300** మంది ప్రజలు ఊరేగింపు జరిపి ఎం.ఆర్.ఓ.కు వినతిపత్రం ఇచ్చారు. అలాగే సంపూర్ణ మద్యనిషేధం కోసం డిమాండ్ చేస్తూ సంఘం నాయకత్వంలో జూన్ **10** నాడు **100** మంది స్త్రీ, పురుషులతో సోన్‌పెల్లి గ్రామంలోనూ జూన్ **20** నాడు **150** మంది ప్రజలతో సిరికొండ గ్రామంలోనూ ఎర్రజెండాలతో ఊరేగింపులు జరిగాయి. అదే విధంగా రైతాంగ సమస్యలపై సిరిచెల్మలో జూలై **7** నాడు సంఘం నాయకత్వంలో దాదాపు **200** వందల మంది స్త్రీ, పురుషులు, పిల్లలు ఎర్రజెండాలు ఎత్తిపట్టుకొని నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపి వినతిపత్రాలు ఇచ్చారు. పెంచిన పన్నుల భారాన్ని తగ్గించాలని, పార్టీపై నిషేధాన్ని ఎత్తివేయాలని, పోలీసుల దాడులు ఆపాలని, కాల్దారి మృతులకు మూడు లక్షల రూ॥ల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా రేగొండ, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన సర్పంచులు, ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి. సభ్యులు ధర్నా జరిపి వినతిపత్రం సమర్పించారు. ఇవే డిమాండ్లతో వరంగల్ పట్టణంలో **2,000** మంది రైతులు ఊరేగింపు జరిపి కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు.

అలాగే మందమర్రి పట్టణంలోని శ్రీపతినగర్‌లోని మూడు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, బస్తీ యువకులు కలిసి మత్తు పదార్థాలైన గుట్కాలను నిషేధించాలని **10.10.1996**న ఊరేగింపు జరిపి ఎం.ఆర్.ఓ.కు మెమొరండం సమర్పించారు. చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను, నీటి తీరువాను వ్యతిరేకిస్తూ, గుట్కాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ మందమర్రి ఏరియాలోని కాసిపేట మండల కేంద్రంలోనూ, ముత్యంపల్లి గ్రామంలోనూ దాదాపు **500** మంది ప్రజలు (స్త్రీలు, పురుషులు) **24.10.1996**న డప్పుల చప్పుళ్లతో, నినాదాలతో ఊరేగింపు జరిపి వినతిపత్రం సమర్పించారు. అలాగే చంద్రబాబు ప్రభుత్వం పన్నులు పెంచుతూ, సబ్సిడీలు రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, బిర్లాకు చెందిన ఓరియంట్ సిమెంటు ఫ్యాక్టరీ కాలుష్యాన్ని వెదజల్లడాన్ని వ్యతిరేకిస్తూ, సింగరేణి గనుల మూలంగా బావులలో నీరు యింకిపోతూ రాగల్గుతున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ సమితి నాయకత్వంలో **25.10.1996**న మరొకమారు కాసిపేట గ్రామ పంచాయితీ ఆఫీసు నుండి ఎం.ఆర్.ఓ. ఆఫీసు వరకు **3,000** మంది ప్రజలు ఊరేగింపు జరిపి మెమోరాండం సమర్పించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, పెంచిన ధరలను, పన్నులను తగ్గించాలని, కాల్దారి రైతులపై కాల్పులు జరిపిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, కాల్పుల్లో చనిపోయిన వారికి మూడు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్లతో వరంగల్ జిల్లా పాలకుర్తి ప్రాంత ప్రజానీకం వరంగల్ పట్టణంలోని కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేయడానికి పెద్ద యెత్తున కదలగా **1996** అక్టోబరు **22** నాడు దాదాపు వెయ్యి మంది ప్రజల్ని పోలీసులు అరెస్టు చేశారు. వివిధ సమస్యలపై ఒక వైపు రైతులు, ఇంకొకవైపు విద్యార్థులు, మరొకవైపు కిరోసిన్ హాకర్లు, వేరొకవైపు వ్యాపారస్తులు నవంబరు **4**న ఒకేరోజు ర్యాలీలు, ధర్నాలు, బంద్‌లు జరుప పూనుకోవడంతో వరంగల్, హన్మకొండ పట్టణాలు దద్దరిల్లి పోయాయి. పట్టణాల్లో ప్రజల నినాదాల హోరెత్తింది. ప్రత్తి ధరను

పెంచాలని, విద్యుత్తుకోతను ఎత్తివేయాలని, పెంచిన ధరలను తగ్గించాలని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చాలని తదితర డిమాండ్లతో రైతుసేవా సమితి నాయకత్వంలో వేలాదిమంది రైతులు ఊరేగింపు, ధర్నా కార్యక్రమాన్ని సాగించారు. కల్తీ విత్తనాల సప్లయి మూలంగా రైతులు మాపై దాడులకు దిగుతున్నారంటూ వ్యాపారులు ఆందోళనకు పూనుకున్నారు. పాఠశాలల్లో ఖాళీలు భర్తీచేయాలని విద్యార్థులు, ప్రభుత్వ విధానాల మూలంగా కిరోసిన్ అమ్మకాల్లో కమీషన్ తగ్గిపోతూ కిరోసిన్ అమ్మే హాకర్లు ఆందోళనకు పూనుకున్నారు. ఈ విధంగా వివిధ రకాల ఆందోళనలతో ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణాల్లో, కలెక్టరేట్ కార్యాలయంలో కోలాహలంగా మారింది. అలాగే కరెంటు కొరత, లో-వోల్టేజీ సమస్యపై మొగుళ్ళపెల్లి మండలంలోని దాదాపు **1500**మంది రైతులు మొట్లపల్లి గ్రామంలో గల సబ్‌స్టేషన్ కార్యాలయం ముందు అక్టోబరు **26**న ధర్నా జరిపారు. అదే సమస్యపై మొగుళ్ళపల్లిలో వున్న విద్యుత్ కార్యాలయంపై రైతులు దాడిచేసి ఫర్నీచర్‌ను ధ్వంసంచేసి కరెంటును సక్రమంగా సప్లయిచేయాలని హెచ్చరించి వచ్చారు. అలాగే అక్టోబరు **27, 28** తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుండే అఖిల భారత ప్రజా ప్రతిఘటనా వేదిక రెండవ మహాసభల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి పెద్దయెత్తున జనం తరలిపోతుండగా పోలీసులు పెద్దయెత్తున ఆటంకాలు కల్పించి వేలాదిమందిని అరెస్టుచేసి వదిలారు. వాహనాల ఓనర్లను బెదిరించారు.

## తునికాకు రేటు పెరుగుదలకై పోరాటాలు

తునికాకు కూలీలు ప్రతియేటా పోరాటాలు సాగిస్తూ రేటులో పెంపుదలను సాధించుకుంటూ వస్తున్నారు. ఆ విధంగా **1995** నాటికి తునికాకు కట్ట రేటు **80** పైసలు కాగలిగింది. మార్కెట్టు సరుకుల రేట్లు తీవ్రంగా పెరిగిన దృష్ట్యా తునికాకు కట్ట రేటు **1.25** రూ॥లు యివ్వాలని, అతివృష్టి-అనావృష్టిల వల్ల ఏర్పడ్డ కరువు పరిస్థితిని సమీక్షించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని, ఆకును సేకరిస్తున్న క్రమంలో ప్రమాదాలకులోనై మరణిస్తే లక్ష రూ॥ల నష్టపరిహారం యివ్వాలని డిమాండుచేస్తూ **1996** తునికాకు సీజన్‌లో పోరాటాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని కమ్మర్‌గాం, జిల్లెడ, ముర్లిగూడ, గుండెపల్లి, తలాయ్‌గూడెం, సీపెల్లి, దింది, కాటిపల్లి తదితర గ్రామాల నుండి వందలాది మంది స్త్రీ పురుషులు పోరాటకమిటీ నాయకత్వాన పోలీసుల ఆటంకాలను ఎదుర్కొంటూ **1996** మార్చి **21**న మండల కేంద్రంలో ఊరేగింపు, ధర్నా జరిపి ఎమ్మార్వోకు డిమాండ్లపత్రం సమర్పించారు. అలాగే దహెగాం మండలంలో **144**వ సెక్షన్ విధించినా, ఊరేగింపులు జరిపితే కాల్చిపారేస్తామని పోలీసులు బెదిరించినా భయపడకుండా మార్చి **22**న ప్రజలు ఊరేగింపును ప్రారంభించగా పోరాటకమిటీ నాయకత్వాన్ని అరెస్టుచేసి ఊరేగింపును విఫలంచేశారు. ఒకవైపు యితర రాష్ట్రాలలో తునికాకు కాంట్రాక్టర్లు **1.25** నుండి **1.30** రూ॥ల వరకు చెల్లిస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మాత్రం ప్రజాపోరాటాలకు తట్టుకోలేక యిష్టంలేకపోయినా తప్పనిసరైన పరిస్థితుల్లో పాత రేటుపై కేవలం ఐదు పైసలు మాత్రం పెంచి చేతులు దులుపుకుంది. ఆ విధంగా **1996**లో **100** ఆకుల కట్ట రేటు **85** పైసలకు పెరిగింది. ఇదే కాకుండా ప్రజల డిమాండ్ మూలంగా యూనిట్లవారీగా వున్న ప్రైవేటు కాంట్రాక్టర్లు అదనంగా కట్టకు మరో ఐదు పైసలు చొప్పున యిచ్చేందుకు ఒప్పుకున్నారు. అలాగే గ్రామాభివృద్ధికోసం స్టాండర్డ్ బ్యాగు ఒక్కొంటికి **20** రూ॥ల చొప్పున గ్రామాలకు యిచ్చేందుకు ఒప్పుకున్నారు.

## విద్య సమస్యపై

ఉచిత విద్యను అందించాలి. పాఠ్యపుస్తకాలు ఉచితంగా సప్లయిచేయాలి. సరిపడునన్ని పాఠశాల గదుల్ని నిర్మించాలి, ఖాళీగా వున్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీచేయాలి. హాస్టళ్ళలో మెస్‌చార్జీలను పెంచాలి, హాస్టళ్ళ సౌకర్యాలు మెరుగుపర్చాలి, రామకృష్ణారావు కమీషన్‌ను రద్దుచేయాలి, విద్యను ప్రైవేటుపరం చేయడం మానుకోవాలి, ప్రైవేటు పాఠశాలల్ని ప్రభుత్వపరం చేసుకోవాలి తదితర విద్యాసమస్యలపై స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ నాయకత్వంలో ఉత్తర తెలంగాణా వ్యాపితంగా జూన్ నెలలో ఊరేగింపులు, ధర్నాలు జరిగిన విషయం తెలిసిందే. కాగా విద్యాసమస్యలపై వివిధ జిల్లాల్లో జరిగిన ర్యాలీలు, ధర్నాలకు సంబంధించిన మరికొంత సమాచారాన్ని యీ క్రింద యిస్తున్నాం.

ఆదిలాబాద్ జిల్లా విద్యా సమస్యలపై స్టూడెంట్ అండ్ పేరెంట్స్ కమిటీ నాయకత్వంలో చెన్నూర్ మండలకేంద్రంలో **500** మందితో, నెన్నెల మండలకేంద్రంలో **900** మందితో **1996** జూన్ **24**న ఊరేగింపులు, ధర్నాలు జరిపి ఎమ్మార్వోకు డిమాండ్లపత్రాన్ని సమర్పించారు. ఊరేగింపుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇవే డిమాండ్లతో జూన్ **27**న కలెక్టర్ ఆఫీసు ముందు జరిగిన ధర్నాకు యీ మండలాల నుండి **400** మందికి పైగా తరలారు. ఇవే డిమాండ్లతో జూన్ **25**న బోథ్ మండలకేంద్రంలో **400** మందితో, నేరెడిగొండలో **100** మందితో, సారంగపూర్‌లో **150** మందితో, బజార్‌హత్నూర్‌లో **75** మందితో ఊరేగింపులు, ధర్నాలు జరిగి వినతిపత్రాలను సమర్పించారు. జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాకు యీ ఏరియా నుండి వెయ్యిమంది ప్రజలు తరలివెళ్ళారు. అదే విధంగా విద్యాసమస్యలపై జూన్ **24**న ఇచ్చోడ మండల కేంద్రంలో **200** మందితో, ఇంద్రవెల్లి మండలకేంద్రంలో **200** మందితో, ఉట్నూర్ మండలకేంద్రంలో **150** మందితో ఊరేగింపులు జరిగి వినతిపత్రాల సమర్పణ జరిగింది. అదే విధంగా మందమర్రి ఏరియా కాసిపేట మండలకేంద్రంలో **200** మంది విద్యార్థులు, **300** మంది ప్రజలు కలిసి ఊరేగింపు జరిపి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.

నిజామాబాద్ జిల్లాలో విద్యాసమస్యలపై స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ నాయకత్వంలో జరప తలపెట్టిన ర్యాలీ, ధర్నాలలో పాల్గొనేందుకు ప్రజలు పెద్దయెత్తున కదిలినప్పటికీ యీ ర్యాలీలు, ధర్నాలను విఫలం చేయడానికి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం పెద్దయెత్తున పోలీసు నిరగింధాన్ని అమలుచేసి విచ్చిన్నానికి పూనుకుంది. జిల్లాకేంద్రంలో ర్యాలీజరిపి కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించేందుకు జూన్ **27**న వర్ని మండల గ్రామాల నుండి **600** మంది విద్యార్థులు, **600** మంది స్త్రీలు, మరో **2000** మంది వరకు పురుషులతో కలిసి మొత్తం **3000** మంది వరకు **22** లారీలు, ఒక సర్వీసు, ఒక జీపులో నిజామాబాద్ పట్టణంవైపు బయలుదేరిపోగా వీరందరిని మధ్యలోనే మొస్రా వద్ద పోలీసులు ఆపివేసి ప్రజలపై లాఠీచార్జీ జరిపారు. పోలీసుల కళ్ళుగప్పి కొన్ని వాహనాలు జిల్లాకేంద్రానికి చేరుకోగలిగాయి. పోలీసుల ఆటంకం మూలంగా ఆగిపోయిన ప్రజలు మోస్రా రోడ్డుపైనే రాస్తారోకో జరిపారు. అదే

*(తరువాయి **29**వ పేజీలో)*

**ఇంటర్వ్యూ :**

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)లో సంఘటితమవుతూ భారత విప్లవోద్యమానికి నడుంబిగించినవారే నక్సల్‌బరీ నిజమైన వారసులు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) ఆవిర్భవించిన పిదప జరిగిన 8 (1)వ కాంగ్రెసులో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికైన కామ్రేడ్ సునీత్‌కుమార్ ఘోష్ మన పార్టీ (పీపుల్స్‌వార్) అడిగిన కొన్ని ప్రశ్నలకు యిచ్చిన జవాబులను పాఠకుల అవగాహన కోసం అందిస్తున్నాం. కామ్రేడ్ సునీత్‌కుమార్ ఘోష్ ప్రముఖ మార్క్సిస్టు మేధావిగా గణుతికెక్కినవారు. ఆనాటి పార్టీ ప్రారంభించిన 'లిబరేషన్' పత్రిక సంపాదకులలో ఒకరైన కామ్రేడ్ ఘోష్ **''భారత బడా బూర్జువాజీ''**, **''ఇండియా అండ్ రాజ్''** లాంటి అత్యుత్తమ విశ్లేషణాత్మక గ్రంధాలను అందించిన రచయిత కూడా.

**ప్రశ్న : అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ ఏర్పడడానికి ముందు సి.పి.ఎమ్. పార్టీలో కమ్యూనిస్టు విప్లవకారులు అంతర్గత పోరాటాన్ని ఎలా నిర్వహించారు? సి.పి.ఎమ్. రివిజనిజానికి వ్యతిరేకంగా జరిగిన ఆ పోరాటంలో ఎవరు ముందు నిలిచారు?**

**జవాబు : 1964** చివర్లో కలకత్తాలో జరిగిన 7వ కాంగ్రెసులో సి.పి.ఎమ్. ఏర్పడడానికి పూర్వమే (ఆనాటి సి.పి.ఐ.గానే అది పిలవబడుతుంది, అందులో డాంగే నాయకత్వంలోని సి.పి.ఐ.ని నిజమైన సి.పి.ఐ. వ్యతిరేకిస్తుండింది) పోరాటం ప్రారంభమైంది. పార్టీని వ్యతిరేకిస్తున్నవాళ్ళు **1964**లో ప్రారంభంలోనే తెనాలిలో కలుసుకుని ఒక డ్రాఫ్ట్ ప్రోగ్రాంను ఆ ప్రాతిపదికమీద రూపొందించు కున్నారు. దాన్ని పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేసినపుడు విమర్శించబడింది. నేను దానికి ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని తయారుచేసిన పక్షానికి చెందినవాడిని. దాన్ని పశ్చిమ బెంగాల్ రాష్ట్రకమిటీ కార్యదర్శి అయిన ప్రమోద్‌దాస్ గుప్తాకు పంపించాను. ఆయన ఆ కార్యక్రమాన్ని పంపిణీచేయడమా లేదా అన్న విషయం పరిశీలించడానికి బసవపున్నయ్యకు పంపాలన్నాడు. కాంగ్రెస్ జరగడానికి కొద్దిరోజుల ముందే జరిగిన పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభలలో అది పంచబడలేదు. అయితే ఆ డ్రాఫ్ట్ ప్రోగ్రామ్‌ని మాత్రం చాలామంది కామ్రేడ్స్ విమర్శించారు. ఆ పిదప, కాంగ్రెస్ జరిగి సవరణలతో కూడిన ప్రోగ్రాం ఆమోదించబడింది. కానీ, అందులోనున్న రివిజనిస్టు సూత్రీకరణలకు వ్యతిరేకంగా కొన్ని గ్రూపులు పోరాటాన్ని ప్రారంభించాయి. అలాంటి గ్రూపుల్లో ''రివిజనిస్టు వ్యతిరేక పార్టీ అంతర్గత పోరాటకమిటీ'', 'చింతా' మరియు 'సూర్యసేన్' గ్రూపులున్నాయి. పార్టీ అంతర్గత పోరాటకమిటీ నాయకత్వ సభ్యుల్లో సుశితల్‌రాయ్ చౌదరి, సరోజ్‌దత్తా, అసిత్‌సేన్ మరియు పరిమళ్‌దాస్‌గుప్తాలున్నారు. చింతాగ్రూపుకు కా॥ అమూల్యసేన్ మరియు కా॥ కన్నయ్య చటర్జీలు నాయకత్వం వహించారు. నక్సలగిరీ వెల్లువకు ముందు వీరు సి.పి.ఎమ్. పార్టీ నాయకత్వాన్ని బహిరంగంగా సవాలుచేయడానికి పూనుకోకుండా చాలావరకు పార్టీ కార్యకర్తలకు, అభిమానులకే పరిమితమై నిగూఢంగా తమ కార్యక్రమాలు కొనసాగించారు. ఇలాంటి గ్రూపులు అనేకం పత్రికలు, పుస్తకాలు మొదలగునవి వెలువరించాయి. **1967** నుండి ప్రారంభమైన ఒక ముఖ్యమైన పత్రిక ''కాల్‌పురుష్''.

**1965-67** మధ్య, కామ్రేడ్ చారుమజుందార్ ''ఎనిమిది చారిత్రిక పత్రాలు'' పేరుతో విప్లవపోరాటాలకు సన్నద్ధం చేయడానికై వెలుగులోకి వచ్చిన అతని రనచల పుస్తకాలను యిచ్చి కొంతమంది విద్యార్థులను నక్సలగిరీ గ్రామీణ ప్రాంతానికి పంపాడు. రైతాంగం మరియు ప్రజలకోసం కామ్రేడ్ చారుమజుందార్ వ్యవసాయ విప్లవ పక్షం వహించాడు. 'ఎనిమిది చారిత్రిక పత్రాలు' అనుకూలాంశం ఏమంటే : వారు మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపడుతూ చైనా కమ్యూనిస్టు పార్టీ విప్లవపంథాను సమర్థించాడు; రివిజనిస్టు సోవియట్ యూనియన్ ప్రపంచాధిపత్యం కోసం పోటీపడుతూ అమెరికా సామ్రాజ్యవాదంతో కుమ్మక్కవుతోంది మరియు భారత ప్రజలతో సహా ప్రపంచ ప్రజల శత్రువుగా ముందుకొస్తుందని ఆయన అందులో పేర్కొన్నారు. రివిజనిజానికి వ్యతిరేకంగా, రివిజనిస్టు పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించి, విప్లవపార్టీ నిర్మాణానికి పూనుకోవాలని అందులో ప్రకటించాడు; శాంతియుత పద్ధతుల ద్వారా కాకుండా విప్లవహింస ద్వారానే జనతా ప్రజాస్వామ్య విప్లవం జయప్రదమవుతుందని ఆయన బలంగా చెప్పాడు. చిన్న నిప్పురవ్వ దావానలాన్ని సృష్టిస్తుందని ఆయన పేర్కొంటూ, ప్రాంతాలవారీగా అధికారాన్ని చేపట్టడం ద్వారా భారత విముక్తి సాధ్యమన్నాడు; గ్రామీణ ప్రాంతంలోని పేద మరియు భూమిలేని రైతాంగంయొక్క పాత్రను నొక్కిచెప్తూ కార్మిక కర్షక పునాదిపై నిర్మించాల్సిన ఐక్యసంఘటనావశ్యకతను తెలిపాడు; ఆయన ఆర్థికవాదంపై యుద్ధాన్ని ప్రకటిస్తూ ప్రజాపోరాటాలను మరియు ప్రజా సంఘాలను విప్లవ ప్రయోజనాలకు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని బలంగా చెప్పాడు; విడిపోయే హక్కుతో సహా, జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును ఆయన ఎత్తిపట్టాడు.

చారుమజుందార్ గొప్పతనం ఏమంటే, దీర్ఘకాలంగా భారత దేశంలో రివిజనిజం వేళ్ళూనుకున్న పిదప విప్లవ సిద్ధాంతాన్ని, విప్లవాచరణతో జోడించిన తొలి వ్యక్తి అతడే.

చారుమజుందార్ ''ఎనిమిది చారిత్రిక పత్రాలకు'' పరిమితు లున్నప్పటికీ కూడా అవి కమ్యూనిస్టు ఉద్యమంలో మరియు భారత చరిత్రలో చారిత్రిక మలుపు (టర్నింగ్ పాయింట్)గా గుర్తించబడిన నక్సలగిరీ పోరాటానికి సైద్ధాంతిక-రాజకీయ మార్గదర్శకాన్ని అందించాయి.

భారతదేశ వ్యాప్తంగా నక్సలగిరీ సందేశాన్నందించింది. అది సి.పి.ఎమ్. నాయకత్వం యొక్క స్వభావాన్ని సి.పి.ఎమ్. శ్రేణుల్లోని ఒక పెద్ద సెక్షన్ ముందు ఎండగట్టింది. పోరాటాన్ని అణచివేయడానికి పోలీసు మరియు మిలిటరీ బలగాలను దింపిన పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనా ప్రభుత్వంలో సి.పి.ఎమ్. ఒక భాగస్వామి. వాళ్ళు తిరుగుబాటుదారులను ''కాల్చిచంపాలని'' ఆజ్ఞలు జారీచేశారు. ఆ పోరాటం బద్దలైన అనతికాలంలోనే, జూన్ మధ్యలో ''రైతాంగ మరియు నక్సలగిరీ పోరాట సహాయ కమిటీ'' కలకత్తాలో ప్రమోద్‌సేన్

గుప్తా అధ్యక్షుడిగా, సుశితల్‌రాయ్ చౌదరి మరియు సత్యానంద భట్టాచార్య ఉపాధ్యక్షులుగా, పరిమళ్‌దాస్ గుప్తా కార్యదర్శిగా ఏర్పడింది. రివిజనిస్టులను బహిరంగపరుస్తూ, నక్సలగిరీ పోరాటాల వెనక ప్రజలను సమీకరించడానికై యీ కమిటీ అనేక ప్రాంతాల్లో నిర్వహించిన బహిరంగసభలు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

'దేశబ్రతి' వారపత్రిక తొలి సంచిక జూలై **6, 1967**న వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత కొద్ది కాలానికే పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ ఏర్పడింది. 'దేశబ్రతి' పత్రిక వెలువడడం, పశ్చిమ బెంగాల్ సమన్వయ కమిటీ ఏర్పడడం నక్సలగిరీ తదనంతరం పశ్చిమ బెంగాల్ రివిజనిస్టు వ్యతిరేక పోరాటంలో రెండు మైలురాళ్ళు వంటివి. ఈ రెంటిలోనూ సుశితల్‌రాయ్ చౌదరి చాలా ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు. సుశితల్‌రాయ్ చౌదరి సి.పి.ఎమ్. రాష్ట్రకమిటీ సభ్యుడు మరియు సి.పి.ఎమ్. పార్టీ బెంగాలీ పత్రిక అయినటువంటి ''దేశ్ హితాషి'' సంపాదకవర్గంలో సభ్యుడుకాగా, సి.పి.ఎమ్. యూనిట్‌లోని సుశితల్‌రాయ్ చౌదరి, సరోజ్‌దత్తా, నిరంజన్‌బోస్ మరియు వారి సహచరులు సి.పి.ఎమ్. రివిజనిస్టు లైన్‌ను వ్యతిరేకిస్తూ నక్సలగిరీ ప్రతీక రాజకీయాలను సమర్ధించారు. సి.పి.ఎమ్. నాయకత్వ ఆదేశాలపై జూన్ **28**న బలవంతంగా గూండాలు 'దేశ్‌హితాషి'ని స్వాధీనం చేసుకున్నారు. వారంరోజుల లోపే జూలై **6**న నక్సలగిరీ రాజకీయాలను ఎత్తిపడుతూ 'దేశబ్రతి' వెలువడింది. చాలామేరకు సంపాదకపని సరోజ్‌దత్తా చేశాడు. పశ్చిమ బెంగాల్‌లో రివిజనిస్టు వ్యతిరేక పోరాటంలో అది ముఖ్యపాత్ర వహించి, మావో ఆలోచనా విధానాన్ని ప్రచారంచేస్తూ వ్యవసాయ విప్లవ రాజకీయాల వెనక ప్రజలను సమీకరించింది. రోజులు గడుస్తున్నకొద్దీ 'దేశబ్రతి' సర్క్యులేషన్ పెరిగింది. **1970** ఏప్రిల్ **23**న చివరి లీగల్ సంచిక వెలువడిన నాటికి **40** వేల కాపీలకు చేరుకుంది. దేశబ్రతి ప్రచురణల విభాగం మావో రచనల అనువాదాలను యితర సైద్ధాంతిక మరియు ఎత్తుగడల సమస్యలపై పుస్తకాలను వేల ప్రతుల్లో వెలువరించింది. అందులో అనేక రాజకీయ పుస్తకాలకు అసిత్‌సేన్ రచయిత.

రాష్ట్ర సమన్వయ కమిటీ ఒక ఆర్గనైజర్ పాత్ర నిర్వహించాల్సి వచ్చింది. సుశితల్‌రాయ్ చౌదరి కమిటీ కన్వీనర్. జిల్లా మరియు ఆ క్రిందిస్థాయి కమిటీలను కూడా అది ఏర్పర్చింది. విప్లవపంథాలో ప్రజాసంఘాలలో రైతులను, కూలీలను కూడగట్టడంలో చెప్పుకోదగినంత కాకపోయినా ఒకమేరకు విజయవంతమైంది. వాస్తవంగా రివిజనిస్టు నాయకత్వానికి వ్యతిరేకంగా యువకులు, విద్యార్థులు తిరగబడ్డారు. వారు నక్సలగిరీ రాజకీయాల వెనక సమీకరించబడి రాష్ట్ర సమన్వయకమిటీ నాయకత్వాన్ని ఆమోదించారు. కొద్దిమందితో కూడిన ఒక సెక్షన్ ఆషిమ్ ఛటర్జీ ఏర్పర్చిన ప్రత్యేక ఆర్గనైజేషన్ వైపు వెళ్ళారు.

ఇతర రాష్ట్రాల్లో కూడా రివిజనిస్టు వ్యతిరేక పోరాటం కొనసాగుతున్నది. నక్సలగిరీ మరియు దాన్ని అణచివేయడంలో సి.పి.ఎమ్. పాత్ర ఆ పోరాటాన్ని మరింత తీవ్రం చేసింది. ఉత్తర ప్రదేశ్‌లో పెద్దయెత్తున కార్యకర్తల మద్దత్తు కలిగివున్న సి.పి.ఎమ్. రాష్ట్రకమిటీ **1967** సెప్టెంబరు **8**న ఒక సర్క్యులర్ విడుదలచేస్తూ, ''నక్సలగిరీ రైతాంగ తిరుగుబాటును సమర్ధిస్తూ ఉత్తరప్రదేశ్ విప్లవ ప్రజానీకాన్ని కూడగట్టి ఆర్గనైజ్ చేయండి'' అంటూ కోరింది. శివకుమార్ మిశ్రా రాష్ట్రకమిటీ కార్యదర్శి మరియు సి.పి.ఎమ్. కేంద్రకమిటీ సభ్యుడూను. ఉత్తరప్రదేశ్ రాష్ట్రకమిటీ మరియు అన్ని రీజినల్ కమిటీలు రద్దుచేయబడినాయి. అత్యధిక మద్దత్తు కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రకమిటీ కార్యదర్శి శివకుమార్ మిశ్రా సెప్టెంబరు **27**న మరో సర్క్యులర్‌లో రీజినల్ కమిటీలను, క్రిందికమిటీలను యధాయధంగా పనిచేయాలని కోరుతూ ''రివిజనిస్టు నాయకత్వ ముఠా'' విధానాలను అనుసరించకుండా వ్యతిరేకించాలన్నాడు. హిందీలో వున్న ఆ సర్క్యులర్‌లో ....

''నక్సలగిరీ రైతాంగ తిరుగుబాటు ఈరోజు ఒకవైపు రివిజనిస్టులకు మరోవైపు మార్క్సిస్టు లెనినిస్టులకు మధ్య విభజనరేఖగా మారింది. కేంద్రకమిటీలోని రివిజనిస్టు నాయకత్వ ముఠా ఒకవైపు లొంగుబాటు మరియు వర్గసంకర విధానాలతో పాలకవర్గాలకు ఊడిగంచేయడంలో తీరికలేకుండా మునిగిపోయి, మరోవైపు పార్టీలోని మార్క్సిస్టు లెనినిస్టు కార్యకర్తలకు అంటే హృదయపూర్వకంగా రైతాంగ తిరుగుబాటును సమర్ధిస్తున్నవారికి వ్యతిరేకంగా ఆర్గనైజ్ చేయడంలో నిమగ్నమైంది''.

**1967** సెప్టెంబరు **27** నాటి సర్క్యులర్‌లో సెప్టెంబరు **23**న శివకుమార్ మిశ్రా సి.పి.ఎమ్. కార్యదర్శికి రాసిన లెటర్‌లోని ముగింపుభాగం మరియు అదేరోజు శ్రీనారాయణ్ (అనుభవజ్ఞుడైన **73** సం॥ల యీ కామ్రేడ్‌ను పిదప సి.పి.ఎమ్. బహిష్కరించింది) రాసిన ఉత్తరాన్ని **1967** నవంబరు **11**న వెలువడిన 'లిబరేషన్' తొలి సంచికలో కూడా వేశాం.

కేరళలో కూడా సి.పి.ఎమ్. నాయకత్వానికి వ్యతిరేకంగా పార్టీశ్రేణుల్లో పెద్దయెత్తున తిరుగుబాటు తలెత్తింది.

లిబరేషన్ అదే సంచికలో ''మార్క్సిస్టు నాయకత్వం అసలు స్వరూపం'' అన్న వ్యాసం 'ఒక ఇండియన్ కమ్యూనిస్టు' అన్న పేరుతో వచ్చింది. ఆ రచయిత కున్నికల్ నారాయణన్ సి.పి.ఎమ్. నాయకత్వ స్వభావాన్ని నిశితంగా బహిరంగపరుస్తూ ఆ వ్యాసంలో ''నక్సలగిరీ రైతాంగ విప్లవకారులు పని పూర్తిచేశారు. నక్సలగిరీ రైతాంగ పోరాటాలకు చేసిన తీరని ద్రోహం మరియు పార్టీలోని వేలాదిమంది కార్యకర్తల బహిష్కరణ మీరు (సి.పి.ఎమ్. నాయకత్వం) చేపట్టిన వినాశకర చర్యలకు తగినంత సాక్ష్యం''.

**1967** ఏప్రిల్ నుండి సి.పి.ఎమ్. రాష్ట్ర విభాగమైన జమ్మూ-కాశ్మీర్ డెమొక్రటిక్ కాన్ఫరెన్సు ''అన్ని రకాల ఆచరణ లక్ష్యాలకు'' సి.పి.ఎమ్.తో ఎలాంటి సంబంధం నెరపడానికి కూడా నిరాకరించింది. తర్వాత సి.పి.ఎమ్. రివిజనిస్టు నాయకత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ సి.పి.ఎమ్. నుండి విడిపోతున్నట్టుగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

తమిళనాడు మరియు కర్ణాటక కామ్రేడ్స్‌తో సంబంధాలు ఏర్పడి వారితో రాజకీయ అంశాలపై విప్లవకేంద్రాన్ని ఏర్పర్చడానికి అవసరమైన ఒక అవగాహన కుదిరింది.

అనేక రాష్ట్రాల నుండి కామ్రేడ్స్ నక్సలగిరీ పోరాటం మరియు అది చేపట్టిన రాజకీయాల గురించి తెలుసుకోవడానికి ఎంతో ఆత్రుతతో తెలుసుకోసాగారు. పెరుగుతున్న అలాంటి కామ్రేడ్స్‌తో సంబంధాలు ఏర్పర్చుకోవడానికి, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం మరియు వ్యవసాయ విప్లవ రాజకీయాలను ప్రచారం చేయడానికి, అలాగే అఖిల భారత పోరాట కేంద్రాన్ని ఏర్పర్చడానికి **1967** సెప్టెంబరులో 'దేశబ్రతి' సంపాదకవర్గం సమావేశంలోనో

లేదా రాష్ట్ర సమన్వయ సంఘంలోనో ఆంగ్ల మాసపత్రిక తేవాలన్న నిర్ణయం కూడా జరిగింది. ఆ మాసపత్రిక 'లిబరేషన్'కాగా, దానికి ప్రధాన సంపాదకుడిగా సుశితల్‌రాయ్ చౌదరి, సంపాదకుడిగా సునీత్‌కుమార్ ఘోష్‌లుగా నిర్ణయమైంది.

వివిధ రాష్ట్రాల కామ్రేడ్స్ కా॥ చారుమజుందార్‌తో కలిసి ఎత్తుగడల సమస్యపై చర్చించడానికి కోరుకున్నారు. చారుమజుందార్‌ను సంప్రదించిన పిదప పశ్చిమబెంగాల్ రాష్ట్ర సమన్వయకమిటీ తరఫున సుశితల్‌రాయ్ చౌదరి నవంబరు 12న జరిగే సమావేశానికి వారికి ఆహ్వానించాడు.

నవంబరు 11న షహీద్‌మినార్ మైదాన్‌లో నక్సల్బరీ రైతాంగ పోరాట సహాయక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభకు పెద్దయెత్తున ప్రజలు హాజరైనారు. ఇందులో యితర రాష్ట్రాల నుండి హాజరైనవారు కూడా వున్నారు. అదేరోజు లిబరేషన్ తొలిసంచిక వెలువడింది.

ఆ తర్వాత రెండు రోజులు నవంబరు 12–13 తేదీలలో ఏడు రాష్ట్రాలకు చెందిన – ఉత్తరప్రదేశ్, తమిళనాడు, బీహార్, కేరళ, కర్ణాటక, ఒరిస్సా మరియు పశ్చిమబెంగాల్ – ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. అందులో చారుమజుందార్, సుశితల్‌రాయ్ చౌదరి, శివకుమార్ మిశ్రా, కున్నికల్ నారాయణన్, సరోజ్‌దత్తా, పరిమళదాస్ గుప్తా మరియు సత్యనారాయణ సింగ్ మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు. అఖిల భారత విప్లవకారుల సమన్వయ కమిటీని (యిదే ఆ తరువాత 1968 మేలో జరిగిన సమావేశంలో అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీగా పునఃనామకరణం జరిగింది) ఏర్పర్చాలనీ, సి.పి.ఎమ్.లోని విప్లవకారుల ప్రకటనను విడుదలచేయాలని వీరు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. సుశితల్‌రాయ్ చౌదరి అఖిల భారత కమిటీకి కన్వీనర్‌గా ఎన్నికైనాడు.

**ప్రశ్న : అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ ఏర్పర్చడానికి ప్రాతిపదిక ఏమిటి? ఆ సమన్వయ కమిటీలోకి మనం కమ్యూనిస్టు విప్లవకారులందరినీ ఎందుచేత కూడగట్టుకోలేకపోయాం? ఈ విషయంలో మన నాయకత్వం యొక్క ఒంటెత్తుపోకడేమైనా వుందా?**

**జవాబు :** నక్సల్బరీ పిదప నెలకొన్న సైద్ధాంతిక, రాజకీయ పరిస్థితులు సూత్రరహితంగా సి.పి.ఎమ్. నాయకత్వం డార్జిలింగ్ జిల్లాకమిటీ, సిలిగురి సబ్‌డివిజనల్ కమిటీ, 'దేశహితాషి' యూనిట్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రకమిటీ, మరియు దాని రీజినల్ కమిటీ మొదలైన పార్టీకమిటీలను, కిందిస్థాయి యూనిట్లను రద్దుచేయడం, విప్లవ కామ్రేడ్స్‌ను పెద్దయెత్తున బహిష్కరించడం లాంటి పరిస్థితులు సి.పి.ఎమ్. లోపలా–బయటా వున్న విప్లవ కామ్రేడ్స్‌ను రివిజనిజం మరియు ప్రతీఘాత విప్లవానికి వ్యతిరేకంగా సమైక్యపర్చడానికి, AICCCRను ఏర్పర్చడానికి చొరవ చేయాల్సిందిగా భౌతికావశ్యకత ప్రేరేపింపజేసింది. అంటే, భారతదేశ వ్యాప్తంగా విస్తరించుకుపోయిన విప్లవ కామ్రేడ్స్‌ను సాధ్యమైన మేరకు కలుసుకోవడానికి మరియు సమైక్యపర్చడానికి అది కేంద్రమన్న మాట. 'దేశవ్రతి' మరియు 'లిబరేషన్'లతో పాటు హిందీ పత్రిక 'లోక్‌యుద్ధ్' సాధ్యమైనమేరకు యీ కర్తవ్యాన్ని పరిపూర్తిచేయడానికి కృషిచేసింది. AICCCR ఏర్పర్చడానికి గల సైద్ధాంతిక మరియు రాజకీయ ప్రాతిపదిక 1967 నవంబరు 13న విడుదల చేసిన 'ప్రకటన'గా యిప్పటికే పేర్కొన్నాం.

AICCCR యీ క్రింది కర్తవ్యాలు చేపట్టింది :

1. ''అన్ని స్థాయిల్లో మిలిటెంట్ మరియు విప్లవ పోరాటాలను, ముఖ్యంగా నక్సల్బరీ తరహా రైతాంగ పోరాటాలను కార్మికవర్గ నాయకత్వాన సమన్వయించి అభివృద్ధి చేయాలి.
2. కార్మికవర్గ మిలిటెంట్ మరియు విప్లవ పోరాటాలను అభివృద్ధిచేస్తూ, ఆర్థికవాదాన్ని ఎదుర్కొంటూ వ్యవసాయ విప్లవంవైపు ఆ పోరాటాలను మళ్ళించాలి.
3. రివిజనిజానికి, నయా రివిజనిజానికి వ్యతిరేకంగా రాజీలేని సైద్ధాంతిక పోరాటాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత యుగంలోని మార్క్సిజం–లెనినిజమే మావో ఆలోచనా విధానమని ప్రచారంచేస్తూ ఆ ప్రాతిపదికమీద పార్టీ లోపలా బయటా గల విప్లవశక్తులను సమైక్యపర్చాలి.
4. మావో ఆలోచనా విధానం వెలుగులో భారత పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషిస్తూ విప్లవ కార్యక్రమం మరియు ఎత్తుగడల పంథాను రూపొందించుకోవాలి''.

AICCCR ప్రారంభం నుండి విప్లవ నిర్మాణదశను పేర్కొనడానికే ఉద్దిష్టమైంది. ఒకే ఆలోచనా విధానంతో ఎక్కడికక్కడే విడిగా భారతదేశ వ్యాప్తంగా కృషిచేస్తున్నవారిని సమైక్యపర్చడానికి AICCR ఏర్పడక పూర్వం, అనంతరం చిత్తశుద్ధితో కృషి జరిగింది.

AICCR ఏర్పడడానికి ముందే 'చింతా' గ్రూపుతో (దక్షిణదేశ్ పేరుతో పత్రికను తెస్తుండడంతో ఆ పేరుతోనే ఆనాడు వ్యవహరించ బడింది) పశ్చిమ బెంగాల్ సమన్వయకమిటీ ఐక్యతా చర్చలు ప్రారంభించింది. విలీనానంతరం రెండు సంస్థలు బెంగాలీలో విడివిడిగా రెండు పత్రికలు తేవడమా లేక ఒకటేనా అన్న సమస్యమీద ఐక్యతాచర్చలు విఫలమైనాయి. దక్షిణదేశ్ గ్రూపు విడిగా పత్రిక తేవడంపైనే హఠంచేయగా (అంటే విడిగా వారి గుర్తింపును నిలుపుకోవడమే) రెండు పత్రికలు తేవడం అంటే రెండు కేంద్రాలు, రెండు రకాల రాజకీయాలు మరియు వాస్తవ విలీనం కాదన్న మాటేనని రాష్ట్ర సమన్వయ కమిటీ భావించింది. దీనితో 'దక్షిణదేశ్'తో ఐక్యతా కొనసాగింపు విఫలమైంది.

AICCR ఏర్పడినానంతరం దానికి మరియు నాగిరెడ్డి, డి.వి. రావ్, పుల్లారెడ్డి మరియు కొల్లావెంకయ్యల నాయకత్వంలోని ఆంధ్ర కామ్రేడ్స్‌తో ఐక్యతా చర్చలు ప్రారంభమైనాయి. సి.పి.ఎమ్. నాయకుల యొక్క మధురై డ్రాఫ్టు సైద్ధాంతిక సమస్యలపై ఆంధ్రలో 1968 జనవరిలో నిర్వహించిన ప్లీనంలో వీరు సంపూర్ణ మెజారిటీతో విజయం పొందడాన్ని ''లిబరేషన్'' శ్లాఘించింది (లిబరేషన్ 1968 మార్చి సంచిక). ఈ ప్లీనం సి.పి.ఎమ్. నాయకత్వ రివిజనిస్టు డ్రాఫ్టును నిరాకరించి వీరు ప్రవేశపెట్టిన డ్రాఫ్టును ఆమోదించింది. 1968 ఏప్రిల్‌లో బర్ద్వాన్‌లో సి.పి.ఎమ్. అఖిల భారత ప్లీనం జరిగింది. ఇది ఒట్టి బూటకమైంది. దానిలో రాజకీయ, సైద్ధాంతిక మరియు నిర్మాణాత్మక సమస్యలు చర్చించడానికి సుశితల్‌రాయ్ చౌదరి హాజరైనాడు. వీరు ఆ సమయంలో సి.పి.ఎమ్. పార్టీని వదలడానికి సిద్ధంగా లేరు. బర్ద్వాన్ ప్లీనం ముందుంచిన రెండు సైద్ధాంతిక డ్రాఫ్టులను వారు ఆయనకు యిచ్చారు. ''వారితో వుండండి లేదా వుండకండి'' అంటూ లిబరేషన్ (1968 మే సంచిక)లో సంపాదకీయం రాసి, అందులో వారిలో ఒకరు బర్ద్వాన్ ప్లీనంలో యిచ్చిన ఉపన్యాసంలోని అనేక అంశాలను సమ్మతిస్తూ,

లేవనెత్తిన ప్రశ్న ''అదే పార్టీకి చెందిన విప్లవ ద్రోహులతో విప్లవ కామ్రేడ్స్‌ను అనుమతించడమా'' అంటూ ''నయా రివిజనిజం విద్రోహ రాజకీయాలను మరియు నాయకత్వ నిర్మాణాన్ని బహిరంగంగా నిరాకరించాలని'' విజ్ఞప్తిచేసి ''మన ప్రజల్లో నూతన విప్లవశక్తిని, ఉత్సాహాన్ని రేకెత్తించడానికి సైద్ధాంతికంగా, రాజకీయంగా, మరియు నిర్మాణాత్మకంగా వారితో తెగతెంపులు చేసుకుని బహిరంగంగా నిరాకరించాలి'' అన్నాం. **1968** మేలో జరిగిన AICCCR సమావేశానికి హాజరైన కామ్రేడ్ చారుమజుందార్, అందులో నుండి ఒకరిని పక్కకు తీసుకెళ్ళి అనునయపూర్వకంగా చెప్పిందేంటంటే, నాగిరెడ్డి మన సీనియర్ మరియు చాలా అనుభవజ్ఞుడు అంటూ, వాళ్ళకున్న పరిమితుల పట్ల మనం సౌమ్యంగా వుండకూడదన్నాడు. వాళ్ళు ఒకవేళ తప్పులుచేస్తే, ఆ తప్పులకు గల మూలాలను మనం నిర్లక్ష్యం చేయకూడదు. **1968** మే **16**న అతను రాసిన ''భారత ప్రజాతంత్ర విప్లవం''లో అతను యిలా పేర్కొన్నాడు : ''... కావున బర్ద్వాన్‌లో జరిగిన పరిణామాలు ప్రపంచ రివిజనిస్టుల హృదయాలను ఆనందపర్చి, రివిజనిస్టుల కుట్రల విజయాన్ని పేర్కొంది. రివిజనిస్టు విద్రోహుల నుండి వేరుపడిన ఏ ఒక్కరూ కూడా బర్ద్వాన్ ప్లీనానికి హాజరవ్వలేదు'' (చూడండి : హిస్టారిక్ టర్నింగ్ పాయింట్ పుస్తకం-**1**లో పేజీ-**95**. వక్కాణింపు మాది).

**1968** జూన్‌లో, సాధ్యమైతే ఒక పుస్తకం తేవాలని వారు కోరినట్టుగానే మేము ''ఆంధ్ర కామ్రేడ్స్ యొక్క సైద్ధాంతిక ప్రత్యామ్నాయ డ్రాఫ్టు పూర్తిపాఠం'' పేరుతో పుస్తకం ప్రచురించాము. బర్ద్వాన్ ప్లీనం ముందు వారు వుంచిన రెండు డ్రాఫ్టుల్లో యిదొకటి. డ్రాఫ్టు చివర లిబరేషన్ సంపాదకవర్గం ''గమనిక'' రాస్తూ అందులో ... దీనితో మేము పూర్తిగా ఏకీభవించడంలేదంటూ విభేదిస్తున్న అంశాలను కామ్రేడ్లీ సహృదయంతో పేర్కొంది. ఆ ''గమనిక''లో మే **14** 'ప్రకటన'లోని ఈ క్రింది అంశాలను పేర్కొంటూ ముగించాం.

''ఈ చారిత్రిక సమయంలో, భారతదేశ వ్యాప్తంగా గల విప్లవకారులకు మరోసారి మా విజ్ఞప్తి ఏంటంటే, భారత విప్లవ ఆసన్న సమయంలో వారి పోరాటాలను వారి శక్తులను ఏకం చేయడానికి మేం ఛైర్మన్ మావో ఆలోచనా విధానాన్ని ఆమోదిస్తున్నాం. మన అందరం మావో ఆలోచనా విధానం అనే ఎర్రని పతాక కింద సమీకృతులవుదాం. ఆ ఆలోచనా విధానాన్ని భారత నిర్దిష్ట పరిస్థితు లకు అన్వయిస్తూ, నక్సల్బరీ తరహా విప్లవ పోరాటాల క్రమంలో మనం నిజమైన భారత కమ్యూనిస్టు పార్టీని నిర్మిద్దాం. ఎందుకంటే, విప్లవపార్టీ లేకుండా విప్లవం జయప్రదం కాజాలదు''.

ఆంధ్ర కామ్రేడ్స్‌తో ఐక్యతా చర్చలు కొనసాగాయి. వారి తరఫున కొల్లా వెంకయ్య **1968** మధ్యలో కలకత్తా వచ్చాడు. వారికీ మాకూ గల ప్రధాన విభేదాలు ఐదు అన్నాడు. అందులో నాకు రెండు గుర్తున్నవి. ఒకటి, ద్రవ్య పెట్టుబడిని ఉనికిలో లేనందున వారు సోవియట్ యూనియన్‌ను సామ్రాజ్యవాద శక్తిగా గుర్తించడం లేదన్నారు. రెండవది, ఎన్నికల్లో పాల్గొనడమా లేదా, బహిష్క రించడం అన్న అంశాన్ని వారు ఎత్తుగడల సమస్యగానే గుర్తిస్తున్నాం తప్ప వ్యూహాత్మకంగా లేదు. మేము వాళ్ళకు చెప్పిందేంటంటే, ఏకకాలంలో కొన్ని ప్రాంతాల్లో సాయుధపోరాటం కొనసాగించడం, మరికొన్ని ప్రాంతాల్లో ఎన్నికల్లోకి పోవడం కుదరదన్నాం.

వారి ప్రతినిధిగా పంచాది కృష్ణమూర్తి ఒకటి లేదా రెండుసార్లు వచ్చాడు. కానీ, విభేదాలు మాత్రం కొనసాగాయి.

నాగిరెడ్డి మరియు యితరులు ఏర్పర్చిన శ్రీకాకుళం జిల్లాకమిటీ, AICCCRలో ఆంధ్ర కమిటీ ఒకవేళ చేరకపోతే, ఆంధ్రకమిటీని వదిలి AICCCRలో చేరాలని నిర్ణయించుకుంది. త్వరలోనే, ఆంధ్రకమిటీ కూడా AICCCRలో చేరాలని నిర్ణయించు కుంది. అక్టోబరు **1968**లో జరిగిన AICCCR సమావేశానికి ముందురోజు నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య మరియు యితరులు తమ నిర్ణయం తెలపడానికి వచ్చారు. ఈ మధ్యలో, చెకొస్లొవేకియాపై సోవియట్ యూనియన్ దాడి చేయడంతో, చైనా కమ్యూనిస్టు పార్టీ సోవియట్ యూనియన్ స్వభావం 'సోషల్ సామ్రాజ్యవాదం' అంది. చారుమజుందార్‌తో చర్చల సందర్భంగా, వారికి ఒక అంశంలోనే రిజర్వేషన్ (ఆక్షేపణ) వుందన్నారు. ఎన్నికలపై AICCCR తీర్మానంతో వారు పూర్తిగా ఏకీభవించలేదు (పై పుస్తకం పేజీ **33-34** చూడండి). కానీ, దానికి వారు కట్టుబడుతూ ఆంధ్ర శాసనసభా సభ్యత్వానికి నాగిరెడ్డి రాజీనామా చేయాలి. ఆ తర్వాత యీ సమస్యను చర్చించడానికి వారికి హక్కులుండాలన్నారు. దీనితో ఆంధ్రకమిటీ AICCCR యొక్క రాష్ట్ర విభాగమైంది. ఆ తెల్లారి ప్రారంభమైన AICCCR సమావేశంలో డి.వి. రావ్‌తో పాటు మరొక కామ్రేడ్ పాల్గొన్నాడు.

కానీ, **1969** ఫిబ్రవరి మొదట్లో జరిగిన AICCCR సమావేశం ఆంధ్రకమిటీని అనుబంధ సంస్థగా గుర్తించలేదు (పై పుస్తకంలోని **44**వ పేజీలో ''ఆంధ్రరాష్ట్ర సమన్వయ కమిటీపై తీర్మానం''లో కారణాలు చూడండి). **1968** నవంబరులో, కున్నికల్ నారాయణన్ నాయకత్వంలో కేరళలోని ఉత్తర మలబార్‌లోని తెల్లిచెరి పోలీసుస్టేషన్‌పై దాడి మరియు వైనాడ్ (Wynaad) అడవుల్లో పుల్‌పల్లి పోలీసు వైర్‌లెస్ స్టేషన్‌పై, భూస్వామి ఎస్టేట్లపై దాడులు జరిగాయి. ఈ దాడులను చైనా కమ్యూనిస్టు పార్టీ శ్లాఘించింది. కానీ, ఒక పత్రికా ప్రకటనలో నాగిరెడ్డి విప్లవ కామ్రేడ్స్‌ను విమర్శించాడు. శ్రీకాకుళం కామ్రేడ్స్ నుండి కూడా ఆంధ్ర కమిటీ నాయకత్వ వైఖరి తమ పోరాటాలకు తోడ్పాటుగా లేదన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి.

పై తీర్మానం AICCCR చేయడం సరైందని నేను అనుకోవడం లేదు. ఆ సమావేశానికి ఆంధ్రకమిటీకి ప్రాతినిధ్యం వహించిన కొల్లావెంకయ్య తమ కమిటీకి మరికొంత సమయం యివ్వాలని యితరులను అభ్యర్థించాడు. కానీ, AICCCR పూర్తి సమయం తీసుకోవడానికిగానీ, ఆంధ్రకమిటీతో నిర్మొహమాట చర్చలు కొనసాగించడానికిగానీ వేచి చూడకుండా లేదా యీ తొందరపాటు నిర్ణయం తీసుకోవడానికి ముందు ఆంధ్రకమిటీకి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై AICCCR స్పష్టతకోసం అడగాల్సింది వుండె. నిర్మాణపరంగా ఈ అడుగు నిస్సందేహంగా, చాలా తొందరపాటుతో కూడినది.

వాస్తవంగా, AICCCRలోని కొంతమంది సభ్యులు ఆంధ్రకమిటీ నాయకత్వ కామ్రేడ్స్ గురించి సందేహిస్తున్నారు (శంకిస్తున్నారు). **1968** మార్చి **17**న సి.పి.ఎమ్. పత్రికలో 'పీపుల్స్ డెమొక్రసీ'లో **1968** ఆగస్టు **8**న పుల్లారెడ్డి కేంద్రకమిటీకి రాసిన ఉత్తరంలోని యీ క్రింది వాక్యాలు ప్రచురించారు.

''చైనా కమ్యూనిస్టు పార్టీ సమస్యమీద, మాకు మేము వేరుపర్చుకోవాలి. ఖచ్చితంగా వేరుపర్చుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ స్వభావంపైనా, నక్సల్బరీ రైతాంగ పోరాటంపై సమర్థనీయంగాని వారి

(చైనా) ప్రకటనలు మొదలైన విషయాల్లో, మరియు పార్టీ కార్యక్రమంపై ఖచ్చితమైన వైఖరి వుండాలి''.

పుల్లారెడ్డి చైనాను వ్యతిరేకిస్తున్నాడని కూడా శ్రీకాకుళం కామ్రేడ్స్ ఆరోపించారు. సి.పి.ఎమ్. కేంద్రకమిటీ సభ్యుడైన డి.వి. రావ్ మధురై కేంద్రకమిటీ సభలలో సి.పి.ఎమ్. సైద్ధాంతిక డ్రాఫ్టును సమర్ధించినట్టు కూడా వారు చెప్పారు (పై పుస్తకం పేజీ–**375** చూడండి).

AICCCRలో కమ్యూనిస్టు విప్లవకారులందరినీ సమైక్యపర్చలేకపోయారన్నది నిజం. దానికి నేను రెండు కారణాలు వివరిస్తాను. ఒకటి, నిజమైన కమ్యూనిస్టు విప్లవకారులను కానివారి నుండి వేరుపర్చడం కష్టం. చైనా కమ్యూనిస్టు పార్టీ నక్సలగిరీ పోరాటానికి తన ప్రగాఢ సమర్ధతను ప్రకటించి, సి.పి.ఎమ్. నాయకత్వాన్ని నిరసించడంతో సి.పి.ఎమ్. విధానాలను కొన్ని కోణాల నుండి విమర్శించే గ్రూపులు అనేకం పశ్చిమ బెంగాల్‌లో మొగ్గతొడిగాయి. ముఠావాదం, అహంకారం, మరియు గ్రూపు మనస్తత్వం అంటూ అలాంటి చిన్నగ్రూపుల ఆర్గనైజర్లు గళం విప్పారు. బహిరంగంగా సి.పి.ఎమ్. నాయకత్వంపై తిరగబడ్డ యిలాంటివారిని చారుమజుందార్ అన్నట్టు ''బూర్జువా తరహా కార్యక్రమాలతో కుళ్ళి కంపుగొడుతున్న రివిజనిజంతో అసంతోషంతో కొనసాగిన దీర్ఘకాలాయాపనే యిది'' మరియు పాత రివిజనిస్టు అలవాట్ల నుండి బయటపడడం కూడా కష్టమే (పై పుస్తకంలో **79**వ పేజీ చూడండి). కమ్యూనిస్టు విప్లవకారుడికి కేవలం నినాదాలు వల్లించడం సరిపోదు. ఆచరణ గీటురాయిగా భావించబడుతుంది. రెండవది, రాష్ట్ర సమన్వయ కమిటీలను ఏర్పర్చడం, సంబంధిత రాష్ట్రాలలో కమ్యూనిస్టు విప్లవకారుల మధ్య సమైక్యత ఏర్పర్చడమన్నది AICCCR సభ్యుల వ్యక్తిగత సామర్థ్యానికే వదిలివేయబడింది. AICCCR ఏ సమావేశంలో కూడా వివిధ రాష్ట్రాలలో AICCCRలోకి సమైక్యపర్చగలిగిన వారందరని సాధ్యమైనమేరకు సమైక్యపర్చడానికి సంబంధించిన నిర్ణయాలు చేయలేదు. ఫలితంగా, AICCCR సభ్యుల అవకాశవాదంతో కొన్ని రాష్ట్రాలలో కొన్ని అవకాశాలు పోగొట్టుకున్నాం. AICCCR నిర్మాణానికి ముందు, సుశితల్‌రాయ్ చౌదరి, అసిత్‌సేన్, సరోజ్‌దత్తా మరియు సునీత్‌కుమార్ ఘోష్ లాంటి కామ్రేడ్స్ వివిధ రాష్ట్రాల్లో గల సి.పి.ఎమ్. తిరుగుబాటుదార్లతో రాజకీయ చర్చలకై వెళ్ళారు. AICCCR ఏర్పడిన పిదప చారుమజుందార్ ఆంధ్ర, కేరళ వెళ్ళాడు. కాని అక్కడ సంయుక్త కృషి లేదు. అలాగే స్పష్టమైన విధానాలు నిర్వచించలేదు. మన పత్రికలు తేవడానికి ఏర్పడిన నక్సలగిరీ రైతాంగ పోరాట సహాయ కమిటీ నిర్మాణంలో మన కామ్రేడ్స్ యొక్క నిర్మాణాత్మక సామర్థ్య రాహిత్యం కనబడుతుంది. అయితే AICCCR నిర్మాణం మాత్రం సరైన సమయంలో జరిగింది. అది శ్లాఘనీయం.

**ప్రశ్న : ప్రస్తుతం ఎమ్.సి.సి.గా వున్న ఆనాటి 'చింతా' గ్రూపు ప్రారంభంలో AICCCRలో భాగమైన పిదప కా॥ చారుజుందార్ నాయకత్వం వారిని బహిష్కరించిందన్న మాట నిజమేనా? నిజానికి విభేదాలు ఏమిటి?**

**జవాబు :** చింతా గ్రూపు లేదా దక్షిణదేశ్ గ్రూపు (ఆనాడు యీ పేరుతోనే వ్యవహరించబడేది) అనేది AICCCRలో ఎన్నడూ భాగం కాదు. అంతేకాకుండా, అది పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సమన్వయ కమిటీలో కూడా భాగం కాదు. MCC అనేక డాక్యుమెంట్లలో యీ విషయం నొక్కి చెబుతున్నప్పటికీ అది వాస్తవాలపై ఆధారపడింది కాదు. అఖిల భారత విప్లవ విద్యార్థి ఫెడరేషన్ తీసుకువచ్చిన ''నక్సలగిరీ అన్నది ఒక ఊరు పేరు గాదు'' అనే పుస్తకం దక్షిణదేశ్ గ్రూపు AICCCRలో భాగమనీ, మన పార్టీ నిర్మాణంలో ఆ సమస్యను వదిలివేశామని పేర్కొన్న అంశం నేను గమనించిన పిదప, యీ విషయాన్ని నేను **1993**లోనే దక్షిణదేశ్ ఎన్నడూ AICCCRలో భాగంకాదనీ ఆనాడు MCC కామ్రేడ్‌కు యీ విషయం తెలిపాను. అలాగే యీ విషయంతో నేను విభేదిస్తున్నట్లు AIRSFకు రాస్తున్నాను. MCC నాయకులు నాతో యీ విషయం చర్చించలేదు. కాకపోగా, యీ అబద్ధాన్ని **1994** జనవరి స్టేట్స్‌మన్ పత్రికలో ప్రేరేపిత వ్యాసం ద్వారా ప్రచారం చేశారు.

నక్సలగిరీ రైతాంగ పోరాట సహాయకమిటీలో, దక్షిణదేశ్ సభ్యుడు ఎవరూ లేరు. పశ్చిమబెంగాల్ సమన్వయ కమిటీ మరియు దక్షిణదేశ్ మధ్య సమైక్యతా చర్చల వైఫల్యం కూడా, ఇప్పటికే పేర్కొన్నట్టుగా, ఆ గ్రూపువాళ్ళు విడిగా తమ ప్రత్యేక పత్రిక తేవాలని కోరుకోవడం అంటే, విడిగా తమ ఉనికిని నిలబెట్టుకోవాలనుకోవడం మూలంగానే అలా జరిగింది. విభిన్న లక్ష్యాలను అనుసరించే గ్రూపుల సమన్వయ సంస్థగా మేము సమన్వయ కమిటీ వుండాలనుకోలేదు. విభిన్న ప్రాంతాలలో పనిచేస్తున్న ఒకే ఆలోచన గల కామ్రేడ్స్‌యొక్క విప్లవ కార్యక్రమాలను మేము సమన్వయించాలనుకున్నాం. రెండు విడివిడి పత్రికలు వారిమధ్య సమైక్యతను తేవడంపోయి, ఆపై అవగాహన మరియు ఆచరణ క్రమంలో గందరగోళాన్నే సృష్టిస్తాయనుకున్నాం.

వాళ్ళు దక్షిణ్‌దేశ్ సభ్యులుగానే వున్నారన్నది వదిలేస్తే, అతి కొద్దిమంది దాని సభ్యులు కిందిస్థాయి సమన్వయకమిటీల్లో కలిశారు. వారి పాత్ర కూడా చాలా డోలాయమానంగానే వుండింది. అప్పుడేర్పడిన హుగ్లీ జిల్లా సమన్వయకమిటీకి ప్రారంభదశలో కన్వీనర్‌గా చేసినతడు సుశితల్ బాబును కలిసినతను నాకు తెలుసు. కళాశాల అధ్యాపకుల యూనిట్‌లో కూడా అతను సభ్యుడైనాడు. విభేదాంశాలపైన ఎన్నడూ అతను తన అభిప్రాయం చెప్పలేదు. హుగ్లీ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్‌గా అతను దాని కార్యక్రమాలకు సాధ్యమైన మేరకు విఘాతం కలిగిస్తూ దాని అభివృద్ధిని అడ్డుకున్నాడు. పార్టీ నిర్మాణ సమస్యపై అతనెన్నడూ విభేదించలేదు. **1969**లో పార్టీ ఏర్పడిన పిదప, హుగ్లీ జిల్లా నుండి అతని పాత్రపై కుప్పతెప్పలుగా ఆరోపణలు వచ్చాయి. ఇవన్నీ అతని సమక్షంలోనే చర్చించబడినాయి. అతని నుండి వాటికి సమాధానం లేకపోవడంతో, పార్టీ నుండి అతన్ని బహిష్కరించాము.

అఖిల భారత సమన్వయ కమిటీ ఏర్పడడానికి ఏడు రాష్ట్రాల కామ్రేడ్స్ కలిసి చర్చించడానికి ఒకరోజు ముందు **1967** నవంబరు **11**న కలకత్తాలోని షహీద్ మినార్ మైదాన్‌లో నక్సలగిరీ రైతాంగ పోరాట సహాయకమిటీ ఏర్పాటుచేసిన ప్రదర్శనలో దక్షిణదేశ్ గ్రూపువాళ్ళు ఎవ్వరూ మాట్లాడలేదు. పశ్చిమబెంగాల్ సమన్వయ కమిటీ పిలుపుపైన నవంబరు **12–13**లో యీ కామ్రేడ్స్‌తో జరిగిన సమావేశానికి పశ్చిమ బెంగాల్ సమన్వయ కమిటీలో కలవని దక్షిణ్‌దేశ్ గ్రూపువారిని ఆహ్వానించలేదు. వారు పాల్గొననూ లేదు. అఖిల భారత సమన్వయ కమిటీలో దక్షిణదేశ్ గ్రూపు నుండి ఎవ్వరూ లేరు. పశ్చిమబెంగాల్ సమన్వయ కమిటీలో భాగస్వామ్య పక్షమే కానపుడు AICCCRనుండి దక్షిణదేశ్ గ్రూపువారిని

బసిష్కరించడమనే సమస్యే తలెత్తదు.

విప్లవ పోరాటాల క్రమంలో మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని ఏర్పాటుచేయాలని చేస్తున్న మా ప్రతిపాదనను **1967** నుండి మా కామ్రేడ్స్ ఎవ్వరూ కూడా దాన్నేమీ రహస్యం చేయలేదన్నది వాస్తవం ('విప్లవపార్టీ నిర్మాణ సమయమిది' అన్న చారుమజుందార్ వ్యాసం; 'విప్లవపార్టీ నిర్మాణ కర్తవ్యాన్ని చేపట్టండి' అన్న సుశితల్‌రాయ్ చౌదరి వ్యాసం; భారత జనతా ప్రజాస్వామిక విప్లవం అన్న సి.ఎమ్. వ్యాసం; AICCCR మొదటి,రెండవ ప్రకటనలు మొదలైనవి చూడండి). ఆ సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రా శ్రీకాకుళం మరియు అనేక యితర ప్రాంతాలలో పోరాటాలు బద్దలైనాయి.

పార్టీ నిర్మాణం అనే అంశంపై MCCవారు మొదటి నుండీ మన పార్టీ నిర్మాణంపై కటు విమర్శకులు. మరో అంశం, చైనా కమ్యూనిస్టు పార్టీ అత్యంత ఉత్సాహంగా శ్లాఘించిన ప్రజాసంఘాలు మరియు ప్రజాపోరాటాలలో పాల్గొనడం - **1969** మధ్య వరకు వీరికి, మనకు మధ్య యీ విషయంలో విభేదాలుండేవి. ప్రారంభం నుండి కూడా యీ గ్రూపు ఏ రకమైన ప్రజాసంఘంలోగానీ, ప్రజాపోరాటంలోగానీ పాల్గొనడాన్ని వ్యతిరేకిస్తూ, విప్లవపార్టీని రహస్య ప్రచారం ద్వారా నిర్మాణం చేయాలంటారు. **1968**లో, వాళ్ళ దక్షిణదేశ్ పత్రికలో ''ఆర్థికవాదం నుండి వైదొలగండి'' అన్న వ్యాసం రాసిన పిదప, ''యిది ఒక ప్రమాదకర విధానం'' పేరుతో అసిత్‌సేన్ దేశబ్రతిలో ఒక వ్యాసం రాస్తూ వారితో గల మౌలిక వివాదాన్ని ఆక్షేపిస్తూ, వారి వాదనలన్నీ పూర్వపక్షం చేశాడు. ప్రధాన పోరాటరూపమైన సాయుధ పోరాటాన్ని మొదలుపెట్టడానికి మరియు విస్తరించడానికి తోడ్పడిన మన కష్టభరిత నిర్మిత ప్రజాసంఘాలు మరియు ప్రజాపోరాటాలు ఆర్థికవాదాన్ని వ్యక్తంచేస్తున్నాయని **1969** మధ్య నుండి విరమించుకున్నాం.

సమన్వయకమిటీకి యీ గ్రూపుకు మధ్య యింకేమైనా రాజకీయ విభేదాలున్నాయో అన్నది నాకు గుర్తులేదు.

ఈ గ్రూపు నాయకులకు ఎప్పుడూ 'చిన్న గ్రూపు' మనస్తత్వం వుందనే నేను అనుకుంటున్నాను. మళ్ళీ దీని మూలం సాధారణ ప్రయోజనాలను వ్యక్తి ప్రయోజనాల ముందు గుర్తించడానికి నిరాకరించే సంకుచిత స్వార్థవాదమే. **30** సం॥లైనప్పటికీ, యీ గ్రూపు యింకనూ 'నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ నిర్మాణంవైపు పురోగమించండి' అనే నినాదం ఎడతెరిపి లేకుండా యిస్తూనే వుంది (''నిజమైన కమ్యూనిస్టు విప్లవకారులను ఐక్యంచేయండి! విప్లవపార్టీ నిర్మాణంవైపు పురోగమించండి'' అని వారు **1993** ఫిబ్రవరిలో బంగ్లాలో వేసిన పుస్తకం చూడండి).

AICCCR కొనసాగిన రోజుల్లో నాగిరెడ్డి మరియు పుల్లారెడ్డి ఒకే సంస్థకు చెందినవారు. నేను యిప్పటికే వీరి సంస్థకు AICCCRకు మధ్య గల విభేదాలు ప్రస్తావించాను.

**ప్రశ్న : 1969లో ఏర్పడిన (లేదా సి.ఓ.సి.) కేంద్రకమిటీ యొక్క వర్గపొందిక ఏమిటి? ఇందులో నుండి 1970 8వ కాంగ్రెస్‌కు ఎంతమంది కేంద్రకమిటీలోకి ఎన్నికైనారు? సి.పి.ఎమ్. నుండి వచ్చినవారు ఎందరు? కొత్తవారు ఎందరు?**

**జవాబు :** **1969** ఏప్రిల్ **22**న ఏర్పడిన కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీలో **11** మంది సభ్యులున్నారు. కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులైన సత్యనారాయణసింగ్ మరియు అప్పు వర్గమూలం నాకు తెలియదు. పోతే మిగిలినవారందరిదీ పెటీబూర్జువా మూలమే. అందులో చాలామంది సుదీర్ఘకాలం పూర్తికాలం రాజకీయ కార్యకర్తలుగా వున్నవారే.

పంచాది కృష్ణమూర్తి అమరులైన పిదప సి.ఓ.సి. సమావేశానికి అతని స్థానంలోకి తేజేశ్వరరావు అప్పలసూరిని తీసుకొచ్చాడు. నేను విన్నదాని ప్రకారం అప్పలసూరి కార్మికవర్గం నుండి వచ్చినవాడు. ఆ తర్వాత తేజేశ్వరరావు అరెస్టు అయిన పిదప యితని స్థానంలోకి అప్పలసూరి నాగభూషణం పట్నాయక్‌ను తెచ్చాడు. పట్నాయక్ పెటీబూర్జువా.

అప్పలసూరిగానీ, తేజేశ్వరరావుగానీ ఆంధ్రకమిటీ ప్రతినిధులుగా ఎన్నికైనవారు కాదని నాకు గుర్తుంది.

**8**వ పార్టీ కాంగ్రెసుకు ముందు సి.ఓ.సి.లో సభ్యులైన వారందరూ తర్వాత ఎన్నికైన సి.సి.లో సభ్యులే. అయితే అందులో ఎంతమంది సి.పి.ఎమ్. నుండి వచ్చినవారు, ఎంతమంది కాదో నాకు తెలియదు. పశ్చిమ బెంగాల్ నుండి వున్న ఏడుగురూ సి.పి.ఎమ్. సభ్యులే. కానీ, సునీత్‌కుమార్ ఘోష్ మాత్రం తనకు తానుగానే **1966** నుండే ఆ పార్టీ సంబంధాల నుండి వైదొలిగాడు. ఆంధ్ర నుండి సి.సి.లో వున్నవారందరూ కూడా సి.పి.ఎమ్. నుండే వచ్చారనుకుంటాను. వీళ్ళందరిలో, చారుమజుందార్, సుశితల్‌రాయ్ చౌదరి, శివకుమార్ మిశ్రా, సత్యనారాయణసింగ్, ఆర్.పి. షరాఫ్, మరియు అప్పులు సి.పి.ఎమ్. సభ్యుల్లో ముఖ్యులు. మిగతావాళ్ళు నాకు తెలియదు.

**ప్రశ్న : 8వ కాంగ్రెసులో చర్చించిన ప్రధానాంశాలు ఏమిటి? పోరాటప్రాంతం నుండి వచ్చిన నాయకత్వ కామ్రేడ్స్ వెంపటాపు సత్యం మరియు కైలాసం ఒకవైపు మరియు బయటి నుండి వచ్చిన నాయకత్వం నాగభూషణం పట్నాయక్ మరియు యితరుల మధ్య తీవ్రమైన విభేదాలు వున్నాయన్నది నిజమేనా? కాంగ్రెస్‌లో ఆ విభేదాలు పరిష్కరించబడినాయా?**

**జవాబు :** కార్యక్రమ చిత్తు ముసాయిదా సత్యనారాయణ్‌సింగ్ ప్రవేశపెట్టాడు. కొన్ని ప్రశ్నలు వచ్చాయి. ఆయన (SNS) ఆ వచ్చిన ప్రశ్నలతో సహనంలేకుండాపోయి సహించలేకపోయాడు. చారుమజుందార్ ఆ ప్రశ్నలకు అర్థంచేయించే పద్ధతిలో జవాబు యిచ్చాడు. దానితో ప్రశ్నలను ఉపసంహరించుకున్నారు.

పార్టీ కాంగ్రెసు గూర్చి చాలామంది కామ్రేడ్స్ పార్టీకి సంబంధించిన యితర వాస్తవాలను వక్రీకరించినట్టే చేస్తున్నారు. ''**1970**లో చారుమజుందార్ తయారుచేసిన CPI (M-L) పార్టీ ప్రోగ్రాం, చిత్తు ముసాయిదాను కాంగ్రెస్ తిరస్కరించిందనీ'' తాను, సుశితల్‌రాయ్ చౌదరి మరియు శివకుమార్ మిశ్రాలు తయారుచేసిన ముసాయిదాను ఆమోదించారని'' సౌరేన్‌బోస్ అన్నాడు (సౌరేన్‌బోస్ రిపోర్టు 'అంతరంగ చారుమజుందార్' (చారుమజుందార్ దినచర్య పుస్తకం చూడండి) కలకత్తా అనిత్‌రాయ్ సంకలనం **1989**, పేజీ. **39**).

పార్టీ కాంగ్రెసుకు చాలాముందే సి.ఓ.సి. తరఫున పంపిణీ చేయబడిన నిబంధనావళి లాగే వాస్తవంగా కార్యక్రమం ముసాయిదా కూడా పార్టీ కాంగ్రెసులో ప్రవేశపెట్టబడింది. ఈ ముసాయిదా చారుమజుందార్ సమాధానాలనంతరం ఏకగ్రీవంగా కాంగ్రెసు ఆమోదించింది.

రాజకీయ మరియు నిర్మాణ రిపోర్టు ముసాయిదా చారుమజుందార్ ప్రవేశపెట్టి మాట్లాడినపుడు, అందులో ఎత్తిపట్టిన వర్గశత్రు నిర్మూలనా పంథా సమస్యలపై ఎలాంటి చర్చ లేదు. కొద్దిమంది ఆంధ్ర కామ్రేడ్స్ చారుమజుందార్ నిర్వహించిన ముఖ్యమైన పాత్ర గురించి ఆ రిపోర్టులో ప్రత్యేకించి పేర్కొనాలని ప్రతిపాదించారు. చారుమజుందార్ ఆధిపత్యాన్ని (అథారిటీ) రిపోర్టు గుర్తించాలని సౌరేన్‌బోస్ ప్రస్తావించాడు. ఈ ప్రతిపాదనను మరికొంతమంది కూడా సమర్థించారు. శివకుమార్ మిశ్రా మరియు సుశితల్‌రాయ్ చౌదరి లాంటి కొంతమంది దీనికి అనుకూలంగా లేరు. మొత్తం కేంద్రకమిటీ అంతా ఒకవైపు చారుమజుందార్ ఒకవైపైతే, తాను అతనినే అనుసరిస్తానని ఆషీమ్ చటర్జీ అన్నాడు. అటువంటి పరిస్థితిలో కేంద్రకమిటీయే నిరర్థకమవుతుందని, అలాంటి కేంద్రకమిటీలో తాను వుండనని సత్యనారాయణసింగ్ అన్నాడు. ఈ చర్చ సందరర్భంగా చారుమజుందార్ హాల్ నుండి బయటకు వెళ్ళాడు. అలాంటి స్థితిలో చారుమజుందార్ మళ్ళీ వెనక్కి వచ్చి ఆ విషయాన్ని ఆపాలని ప్రతినిధులకు విజ్ఞప్తిచేశాడు. చారుమజుందార్ నిర్వహించిన ముఖ్యపాత్రను రిపోర్టు పేర్కొనాలని నిర్ణయించబడింది.

''భారత విప్లవ మరియు నయా ట్రాట్స్కైట్ వక్రీకరణలు సమస్యలు''లో సత్యనారాయణసింగ్ పేర్కొన్నదేమంటే ''చారుమజుందార్ మరియు అతని అనుచరులు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కావాలనే ప్రత్యామ్నాయ పంథాను రూపొందిస్తున్నారని''. పార్టీ కాంగ్రెసులో బీహార్ రాష్ట్ర ప్రతినిధులు హెచ్చరిస్తున్నారన్నాడు. ''చారు ముతా''మూడవ ప్రపంచయుద్ధంపై ఏం బోధిస్తుందో, దాని ఆచరణ సిద్ధాంతానికి అదే పునాది అని దాని ముందుమాటలోని ఒక వాక్యం నిరూపిస్తుందన్నాడు.

ఇది పూర్తి అబద్ధం. రాజకీయ నిర్మాణ రిపోర్టు, సత్యనారాయన్‌సింగ్ కూడా సభ్యుడే అయినటువంటి సి.ఓ.సి. తరఫున కాంగ్రెసులో ప్రవేశపెట్టబడి, కాంగ్రెసులో ఏకగ్రీవంగా ఆమోదించినటువంటిదే. భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె) కేంద్రకమిటీ అధికార సమాచారంగా వచ్చినటువంటిది (ది హిస్టారిక్ టర్నింగ్‌పాయింట్ పుస్తకం-2 పేజీ. 7).

కాంగ్రెసులో 'రాజకీయ నిర్మాణ రిపోర్టు'పై చారుమజుందార్ ఉపన్యాసంలో మూడవ ప్రపంచయుద్ధంపై యిదే సూత్రీకరణ వున్న అంశం గమనిస్తే, దాన్ని పార్టీ డాక్యుమెంటుగా కాంగ్రెసు ఏకగ్రీవంగా ఆమోదించింది.

సత్యనారాయణ సింగ్, సౌరేన్‌బోస్ మరియు వాళ్ళ అనాలోచితంగా ఆధారపడిన మరికొంతమంది సుమంతా బెనర్జీ లాంటివాడిని ధృవపర్చసాగారు. పార్టీ చరిత్రను తమ రచనల్లో విషమంగా వక్రీకరిస్తూ పంపిణీచేశారు.

వెంపటాపు సత్యం మరియు ఆదిభట్ల కైలాసం ఒకవైపుకాగా, అప్పలసూరి యితరులు ఒకవైపు. కాగా వీరిమధ్య చాలా తీవ్రమైన విభేదాలు వున్నాయన్నది వాస్తవం. పార్టీ కాంగ్రెసుకు ముందు జరిగిన కా॥ చారుమజుందార్ హాజరైన రాష్ట్ర మహాసభలో యివి తీవ్రంగానే ముందుకు వచ్చాయి. ఈ గ్రూపులు ఆయనకు తమ డాక్యుమెంట్లు యిచ్చారు. అవి కూడా నాకు చేరాయి. కాని యిప్పుడెక్కడో పడిపోయాయి.

పార్టీ కాంగ్రెసులో కేంద్రకమిటీకి ఆంధ్ర నుండి నాయకత్వ కామ్రేడ్స్ నలుగురు వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, నాగభూషణ పట్నాయక్ మరియు అప్పలసూరి ఎన్నికైనారు. ఈ విభేదాలు కాంగ్రెసులో చర్చించబడలేదు. ఎందుకంటే, కా॥ చారుమజుందార్ తాను ఆంధ్రకు వెళితే ఆ సమస్యలు పరిష్కరించ బడి, అందులో నుండి యిద్దరు పొలిట్‌బ్యూరోకు వస్తారన్నాడు.

**ప్రశ్న : CPI (M-L) లోని మొదటి చీలిక నేపథ్యాన్ని వివరించండి. ప్రత్యేక పార్టీ ఏర్పాటుచేయడానికి సత్యనారాయణ సింగ్ ముందుకుతెచ్చిన కారణాలు ఏమిటి? మన నాయకత్వ కామ్రేడ్స్ (కా॥ చారుమజుందార్) నుండి ఏ మేరకు పెత్తందారీ పోకడలు చీలికకు కారణమైనాయి?**

**జవాబు :** సరోజ్‌దత్తా, సౌరేన్‌బోస్ మరియు సునీత్‌కుమార్ ఘోష్ పెకింగ్ వెళ్ళాలని నిర్ణయమైనప్పటికీ, సౌరేన్‌బోస్ ఒక్కడే పెకింగ్ వెళ్లగలిగి ఏకసభ్య ప్రాతినిధ్యంగా రూపొందాడు.

తిరిగివచ్చిన అతను **1970** నవంబరు **28**న సాయంకాలం చారుమజుందార్‌ను కలిశాడు. సరోజ్‌దత్తా మరియు నేను ఆ సమావేశంలో వున్నాము. ఆరోజంతా సి.ఎమ్. చాలా ఉద్విగ్నంగా వున్నాడు. సి.ఎమ్.కు గుండెజబుగి సమస్యలు వుండె. సౌరేన్‌బోస్ చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం మన పార్టీ ఎత్తుగడల పంథాను ఆమోదించలేదని చెప్పినప్పుడు (సి.పి.సి. నాయకులతో తన విభేదాలు వున్నాయన్నట్లు జోడించాడు. అతను ఆ పిదప కొద్ది నెలల్లో అరెస్టయ్యేంతవరకు ఎత్తుగడల పంథాను గట్టిగా సమర్థించాడు) నేను మందులు తేవడానికి వెళ్ళాను. తెల్లారి సౌరేన్‌బోస్ వివరమైన రిపోర్టు యిచ్చేదుండె. ఎక్కడ కలవాల్సింది వుండడంతో (అపాయింట్ మెంట్) తెల్లారి సమావేశంలో నేను లేను. ఆరోజు మౌఖికంగా ఏమి చెప్పాడో నాకు తెయదు. వెనువెంటనే సౌరేన్‌బోస్ రాతపూర్వక రిపోర్టు అందజేశాడు (టర్నింగ్ పాయింట్ పుస్తకం-2, పేజీ **331-338** చూడండి). దీనికన్ని వివరాలు రిపోర్టులో ఏం కనుగొంటామో నాకు తెలియదు. ఒకటి రెండురోజుల తర్వాత నాతో సరోజ్‌దత్తా, సి.పి.సి. నాయకత్వం మన పంథాను ఆమోదించలేదన్న వాస్తవం యితరులెవరికీ చెప్పలేదన్నాడు. ఆ రిపోర్టు జాగ్రత్తగా భద్రపర్చాలని నాకు అప్పగించాడు.

పార్టీ పంథా సమీక్షించడానికి, అది పార్టీశ్రేణుల్లో సర్క్యులేట్ చేయనప్పటికీ, నాయకత్వ కామ్రేడ్స్‌ను చర్చించడానికే యివ్వాలని నాకుండె. కాంగ్‌పెంగ్ యిలా అన్నాడు: ''ప్రజల భావాలను, అత్యుత్సాహం దెబగితీయకూడదు. (మనం) తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. క్షుణ్ణంగా పరిశీలించే పనివిధానం వుండాలి. తప్పులను సరిదిద్దుకోవడంలో (మనం) తప్పుడువిధానం బదులు వాస్తవమైన విధానాలు చేపట్టాలి''. ఆ రిపోర్టు రహస్యంగా వుంచి, నాయకత్వ కామ్రేడ్స్ మధ్య కూడా చర్చించలేదు. ఏమైనా చర్చ జరిగివుంటే చారుమజుందార్, సరోజ్‌దత్తా మరియు సౌరేన్‌బోస్‌ల మధ్య జరగొచ్చు. సౌరేన్‌బోస్ ఆ రిపోర్టు గురించి ఆషీమ్ చటర్జీ కార్యదర్శిగా వున్న బెంగాల్-బీహార్-ఒరిస్సా సరిహద్దు రీజినల్ కమిటీ మొత్తం పార్టీ పంథాను, నిశితంగా విమర్శిస్తూ డాక్యుమెంటును పంపిణీచేసింది. తర్వాత బీరూగెమ్ ముషీరాబాద్ కామ్రేడ్స్, నేనూ ఆ రిపోర్టు నాయకత్వ కామ్రేడ్స్ మధ్య సర్క్యులేట్ చేయాలని సి.ఎమ్.ను కోరాము. అతని అరెస్టుకు కొద్దిరోజుల ముందు కలిసిన సత్యమూర్తి, రవూఫ్, సోహల్ (శర్మ), మరియు పంజాబ్ నుండి ఒకరికి చారుమజుందార్ అది చూపినట్టు తెలిసింది. ❑

# ముమ్ముందుకు సాగుతున్న రైతాంగం : బెంబేలెత్తుతున్న ప్రభుత్వ యంత్రాంగం

## మెదక్‌జిల్లా :

### భూ ఆక్రమణ పోరాటాలు

మెదక్‌జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని దౌల్తాపూర్ క్రిందిమధిర కొండాపూర్‌లో ప్రభుత్వ ఆధీనంలో వున్న 80 ఎకరాల భూమిని 42 మంది ప్రజలు రైతుకూలీసంఘం ఆధ్వర్యంలో 20 ఎకరాల అడవిని 15 రోజులు నరికి చదునుచేసి 1996 ఆగస్టులో ఉలవలు చల్లి పంట పండించుకున్నారు. అడవిని నరికినపుడు ఫారెస్టు అధికారులు కేసులు పెడతామని బెదిరించినా ఖాతరుచేయకుండా అడవి భూమిని ఆక్రమించుకుని పంట పండించుకున్నారు.

### కూలీరేట్ల పోరాటాలు

కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామంలో ఈ సంవత్సరం రాడికల్ యువజన సంఘం ఆధ్వర్యంలో జీతగాళ్ళ సంఘం ఏర్పాటుచేసి పనులకు పోవడం బంద్ పెట్టడంతో యజమానులు దిగివచ్చి గతంలో నెలకు 450 రూ॥గా వున్న జీతాలను 500 రూ॥లకు పెంచుకుని అడ్వాన్సుగా తీసుకున్న డబుగిలకు మిత్తి లేకుండా నాలుగు బండ్ల వడ్లు, రోజూ బీడీకట్ట అగ్గిపెట్టె, సం॥కి రెండు జతల చెప్పులు, టార్చిలైట్, గొంగడి, ఆరోగ్యం బాగాలేనపుడు, పండుగలకు సెలవులివ్వాలన్న డిమాండ్లను సాధించుకున్నారు.

కొండపాక మండలం బందారం గ్రామంలో ఒక నిర్దిష్ట సమయం లేకుండా పనులు చేయించుకుంటూ రోజుకూలీ 10-15 రూ॥లు యిస్తుండే మహిళా కూలీలు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు పనులు బంద్‌పెట్టి రోజుకూలీ 20 రూ॥కు పెంచుకుని ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిగంటలను తగ్గించుకున్నారు. అలాగే నాచారం గ్రామాలలో కూడా రాడికల్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళాసంఘం ఒక రోజు పనులు బంద్‌పెట్టి 15 రూ॥ కూలీని 20 రూ॥లకు పెంచుకున్నారు.

కొల్లూర్ గ్రామంలో జీతగాళ్ళ సంఘం పెట్టుకుని గతంలోకంటే 100 రూ॥ పెంచుకుని టార్చిలైట్, చెప్పులు, గొంగడి, బీడికట్ట, అగ్గిపెట్టె మొదలైన డిమాండ్‌లను సాధించుకున్నారు.

బేగంపేట, రేణిగుంట గ్రామాలలో జీతగాళ్ళ సంఘాలు నిర్మించుకుని యింతకుమునుపు మాదిరి ఈ సంవత్సరం కూడా రెండు రోజులు పనులు బంద్‌పెట్టి కూలీలు పెంచాలని మీటింగ్‌లు పెట్టి 400 రూ॥ల నుండి 500 రూ॥ల వరకు, 250 నుండి 300 రూ॥ల వరకు సాధించుకున్నారు.

శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో భూస్వాములు కూలీలకు తక్కువ కూలీ యివ్వడంతో ప్రజలు రైతుకూలీ సంఘాన్ని ఏర్పాటుచేసుకుని ఒక టన్ను చెరకు నరకడానికి 70 రూ॥లు యిస్తుండగా 3 రోజులు పనులు బంద్‌పెట్టి 75 రూ॥లకు పెంచుకున్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా :

ఆమ్రాబాద్ మండలంలో 1996 జూలై నెలలో రైతుకూలీ సంఘాల నాయకత్వంలో మాచారం, మాధవానిపల్లి, కల్మలోనిపల్లి, మొల్కమామిడి, ఉడిమిల్ల, లక్ష్మాపూర్, వంకేశ్వరం, తుర్కపల్లి తదితర గ్రామాలలో రైతుకూలీలు దాదాపు రెండు మూడు రోజులు పనులు బంద్‌పెట్టి స్త్రీలకు 10 రూ॥ల నుండి 15 రూ॥లకు, పురుషులకు 20 నుండి 30 రూ॥లకు పెంచుకున్నారు.

అలాగే అచ్చంపేట మండలంలోని బొమ్మన్‌పల్లి, సింగారం, రాగిశెడి గ్రామాలలో కూలీలు సంఘం నాయకత్వంలో ఆసాములతో, పనులకు తీసుకుపోయేవారితో మాట్లాడి స్త్రీలకు 10 నుండి 13 రూ॥కు, మగవాళ్ళకు 20 నుండి 25 రూ॥లకు పెంచుకున్నారు.

అమ్రాబాద్ మండలం అప్పర్‌ప్లాట్ ఏరియాలోని మాధవానిపల్లి గ్రామ రైతుకూలీలు 1996 ఆగస్టు నెలలో ఆ గ్రామ మట్టిరోడ్డును బాగుచేసే పనులకు కూలీరేట్లు పెంచాలని డిమాండుచేస్తూ ఐదు రోజులు స్త్రీలు పురుషులంతా కలిసి పనులు బంద్ పెట్టడంతో మొదట మొండికేసిన కాంట్రాక్టర్ మెడలు వంచి ఒక యూనిట్‌కు 230 రూ॥ల నుండి 250 రూ॥లకు పురుషులంతా కలిసి పనులు బంద్‌పెట్టడంతో మొదట మొండికేసిన కాంట్రాక్టర్ మెడలువంచి ఒక యూనిట్‌కు 230 రూ॥ల నుండి 250 రూ॥లకు పెంచుకున్నారు. ఇందులో ప్రధానంగా మహిళలు 20 మంది వరకు పాల్గొని పోరాటానికి ముందు నిలవగా ఆ గ్రామ రైతుకూలీ సంఘం నాయకత్వం వహించింది.

అలాగే ఫారెస్టు చెట్లు నరికే ప్లాంటేషన్ పనికి కూడా సంఘం నాయకత్వంలో పోరాడి స్త్రీలకు 20 రూ॥ల నుండి 30 రూ॥ల వరకు పెంచుకున్నారు.

అప్పర్‌ప్లాట్ ఏరియాలోనే పార్టీ, సంఘ నాయకత్వంలో ఫారెస్టు అధికారుల దౌర్జన్యాలను, పోలీసు కేసులను ఎదిరిస్తూ భూమిలేని

---

(21వ పేజీ తరువాయి)

విధంగా బాన్స్‌వాడ మండలం నుండి వాహనాలపై వచ్చిన ప్రజల్ని కూడా మోస్రా వద్ద ఆపివేశారు. అదే విధంగా గాంధారి మండల గ్రామాలకు చెందిన 800 మంది విద్యార్థులు, 500 మంది స్త్రీలు, 700 మంది పురుషులు కలిసి మొత్తం 2000 మంది ప్రజలు 15 లారీలలో తరలిపోగా గాంధారి పోలీసులు గాంధారి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆపివేసి ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజల్ని గ్రౌండ్‌లో కూర్చోబెట్టారు. అదే విధంగా డిచ్‌పల్లి, సిర్నపెల్లి మండలాల నుండి విద్యార్థులు, ప్రజలు దాదాపు రెండు వేల మంది ఇరవై లారీలలో ప్రయాణమైపోగా డిచ్‌పల్లి పోలీసులు నిరగింధంగా ఆపివేయగా నిజామాబాద్ చేరుకోలేకపోయిన వీరంతా మధ్యలోనే రాస్తారోకోలు జరిపి వెనక్కి వెళ్ళిపోయారు. అదే విధంగా ఎడపెల్లి మండలం నుండి నాలుగు లారీలలో బయలుదేరిన సుమారు 500 మంది ప్రజలు జిల్లాకేంద్రానికి చేరుకోగలిగారు. అదే విధంగా నగర్, తాడ్వాయి, మాచారెడ్డి, కామారెడ్డి, దోమకొండ, బిక్కనూర్, లింగంపేట మండలాలకు చెందిన ప్రజలు 60 లారీలపై ప్రయాణమై తరలిపోతుండగా పోలీసులు ఆపివేశారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో ర్యాలీలు, ధర్నాలు జరగకుండా తీవ్ర నిరగింధకాండను, 144వ సెక్షన్ విధించి లాఠీచార్జీలు, అరెస్టులు చేశారు. వరంగల్ జిల్లా చిట్యాల, మొగుళ్ళపల్లి, భూపాలపెల్లి మండలాల్లోకూడా జూలై 17, 18 తేదీలలో విద్యాసమస్యలపై మండలానికి దాదాపు 1000 మంది వరకు హాజరై ధర్నాలు జరిపారు. మిగతా మండలాల్లో కూడా ఊరేగింపులు ధర్నాలు జరిగాయి. ❑

రైతుకూలీసంఘం నాయకత్వంలో రోడ్డుపని చేసుకుంటున్న ఆమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామ రైతాంగం

పేదలు అటవీ భూములను నరికి సాగుచేసుకుంటుండడంతో బెంబేలెత్తిన ప్రభుత్వం అటవీ సంరక్షణ పేరుతో అడవిని ఫారెస్టు అధికారులే నరికి వనసంరక్షణ పేరుతో చింత, సీతాఫల, కుంకుడు, గానుగచెట్లను నాటించి వాటి ఫలాలను ప్రజలే అమ్ముకోవచ్చని ప్రజలను మభ్యపెడుతుండడంతో మాచారం గ్రామంలో ప్లాంటేషన్ కోసం అడవిని నరికిస్తుండగా దళం నాయకత్వంలో రైతులు యిదే భూమిని పేదవాళ్ళకు పంపిణీచేయాలనీ, కూలీరేట్లు పెంచాలనీ డిమాండుచేసి పనులు బంద్‌పెట్టారు.

స్త్రీలు, పురుషులు **150** మంది మూడు రోజులు పనులు బంద్‌పెట్టి స్త్రీలకు **20** నుండి **30** రూ॥లకు, పురుషులకు **30** నుండి **40** రూ॥లకు కూలీ పెంచుకుని విజయం సాధించారు.

ఆమ్రాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సంఘాల నాయకత్వంలో ప్రతి సంవత్సరం మాదిరి యీ సంవత్సరం కూడా జీతగాళ్ళు మాచారం గ్రామంలో ఏడు రోజులపాటు పనులు బంద్‌పెట్టి ప్రజల సమక్షంలో జీతగాళ్ళకు సం॥కి **4000** నుండి **5000** రూ॥లకు, ఉడిమిల్ల గ్రామంలో సంఘం జీతగాళ్ళతో, యజమానులతో మాట్లాడి **5000** రూ॥ల నుండి **5500** రూ॥లకు, అలాగే అచ్చంపేట మండలంలోని బొమ్మన్‌పల్లి గ్రామంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో **3000** నుండి **4000** రూ॥లకు జీతాలను సాధించుకున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట దళం పరిధిలోని ఆమ్రామాద్ మండలంలో ప్రధానంగా ప్రత్తి పంటను పండిస్తారు. ప్రతి సంవత్సరం డాక్టరుకు చూపించాలని, కూలీలకు రాష్ట్రానికి వచ్చిపోయే చార్జీలు యివ్వాలని, క్యాంపుదగ్గరకు జీపులో భత్యం తెచ్చివ్వాలని డిమాండ్స్ పెట్టారు. కొల్లాపూర్ అటవీప్రాంతంవారికి డబుగిలు యివ్వకపోవడంతో అచ్చంపేట మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డబుగిలు యిప్పించుకున్నారు.

## మెదక్ జిల్లా :

### వివిధ సమస్యలపై నడుంబిగించిన రైతాంగం

భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద అనుకూల విధానాల అమలులో భాగంగా కరెంటును ప్రైవేటీకరణ చేసి రోజుకు **3** నుండి **5** గంటలు మాత్రమే విద్యుత్తును సరఫరా చేయడంతో తీవ్ర యిబగిందులను ఎదుర్కొంటుండడంతో విద్యుత్తును రోజుకు **17** గంటలు సప్లయిచేయాలని, వోల్టేజీ సమస్యకు ట్రాన్స్‌ఫారాలు ఫ్రీగా సప్లయిచేయాలని, లో-వోల్టేజీ మూలంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించాలని, సాగునీరు, తాగునీరు వసతులు కల్పించాలని, బ్యాంకులలో పాత రుణాలను మాఫీచేసి కొత్త రుణాలు యివ్వాలని డిమాండుచేస్తూ రైతాంగ కార్యాచరణ కమిటీలు ఏర్పడి **1996** జూలై **5**న మెదక్‌జిల్లా గజ్వేల్‌లో **1100** మందితో, జూలై **9**న సిద్దిపేటలో **1000** మందితో ఊరేగింపు, బహిరంగసభలు జరిగాయి.

సిద్దిపేటలో సామ్రాజ్యవాద విషసంస్కృతిని జి.టీ.వీ., స్టార్ టీ.వీ.లతో పుంఖానుపుంఖాలుగా వ్యాపింపజేస్తూ విద్యార్థులు, యువకులు, స్త్రీలను చైతన్యహీనులను చేస్తూ అర్ధనగ్న సీరియల్స్‌తో, సినిమాలతో యువతను తప్పుదారి పట్టిస్తున్న కేబుల్ టీవీలను, పాన్‌పరాగ్, గుట్కాలను నిషేధించాలని **150** మందితో ఊరేగింపు తీశారు.

మెదక్‌జిల్లా అహ్మదీపూర్ గ్రామంలో **1996** సెప్టెంబరు **21**న ట్రాన్స్‌ఫార్మర్ పేలి **8** మందికి తీవ్ర గాయాలవ్వగా ఐదు రోజుల తర్వాత ముగ్గురు చనిపోగా ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా వున్నది. ఏ.పి.ఎస్.ఇ.బి.వాళ్ళ నిర్లక్ష్యంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో కంటితుడుపు చర్యగా రెండు ఎకరాల భూమి, పదివేల రూ॥లు యిస్తామని జారుకున్నారు. హాస్పిటల్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఆ గ్రామప్రజలు సంఘీభావ కమిటీని ఏర్పర్చుకుని ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు రెండు లక్షలు, గాయపడ్డవారికి **50** వేల రూ॥ల చొప్పున యివ్వాలని, నిర్లక్ష్యానికి కారకులైన అధికారులను సస్పెండ్‌చేయాలని డిమాండుచేస్తూ మృతుల కుటుంబాలకు బియ్యం, బట్టలువగైరా సహాయం చేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేసింది. అక్టోబరు **7**న అహ్మదీపూర్‌లో, **11**న గజ్వేల్‌లో బహిరంగసభ, ఊరేగింపు నిర్వహించారు. తర్వాత ఎమ్డీవో, ఎమ్మార్వోలకు **600** మంది రైతాంగం మెమొరాండం సమర్పించడంతో ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూ॥లు యిచ్చారు.

అలాగే రాష్ట్రప్రభుత్వం అధిక ధరలు పెంచడాన్ని నిరసిస్తూ కొండపాక మండలం మోతుకుపల్లి, గజ్వేల్ మండలం కొల్లూర్‌లో రోడ్లపై ఆర్.వై.ఎల్., ఆర్.ఎస్.యు.ల ఆధ్వర్యంలో ప్రజలు కదిలి రాస్తారోకో నిర్వహించారు.

దేవులపల్లి భూస్వామి, ఎమ్మెల్యే అల్లుడు నరసింహారెడ్డి **16** బోర్ తుపాకిని యువకులు శత్రువునుండి ఎలాంటి ప్రతిఘటనా లేకుండా స్వాధీనం చేసుకున్నారు.

యువకులను కార్మికులను తీవ్ర అనారోగ్యానికి గురిచేస్తున్న గుట్కాలను పారిశ్రామిక ప్రాంతంలో విపరీతంగా అమ్మడంతో రాడికల్ యువజన సంఘం వివిధ సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్లు వేసి గోమారం, పెద్దగొట్టిముక్కల, కొత్తపల్లి, నల్లపల్లి గ్రామాలలో క్యాంపెయిన్ చేసి బంద్‌పెట్టారు. దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల్ గ్రామాలలో **200** మందితో ఊరేగింపు తీశారు.

ఆమ్రాబాద్ మండలం అప్పర్‌ప్లాట్ దళ ఏరియాలో రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా **1996** జూలై **10**న ఆమ్రాబాద్ మండలకేంద్రంలో కరెంటుచార్జీల పెరుగుదలకు, సబ్సిడీల ఎత్తివేత, చౌకధరబియ్యం ధర పెంచినందుకు వ్యతిరేకంగా, సాగుభూమికి నీటిసౌకర్యం కల్పించాలని తదితర లోకల్ సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఇందులో జంగిరెడ్డిపల్లి, కల్ములోనిపల్లి, లక్ష్మాపూర్, మాధవానిపల్లి, ఆమ్రాబాద్ తదితర

చుట్టుప్రక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో **200** మంది రైతులు మండలకేంద్రంలో బ్యానర్‌లు, ప్లేకార్డులు పట్టుకుని ఊరేగింపు తీసి పై సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండుచేస్తూ ఎమ్మార్వోకు మెమొరాండం సమర్పించారు.

ఆమ్రాబాద్ మండలంలోని కల్ములోనిపల్లి గ్రామానికి లేబర్‌యాక్ట్ క్రింద **1996** సెప్టెంబరు నెలలో రోడ్డు మరమ్మత్తు పని మంజూరు అవగా దానిని ఆ గ్రామ మండల ప్రజాపరిషత్ మెంబర్ మండల అధికారులతో కుమ్మక్కై తన పలుకుబడినుపయోగించుకుని ఆ కాంట్రాక్టును సొంతం చేసుకోవడంతో యీ విషయం తెలిసిన గ్రామస్థులు రైతుకూలీ సంఘం నాయకత్వంలో ఏకమై లేబర్‌యాక్ట్ కింద వచ్చిన పనిని లేబర్‌కే కాంట్రాక్టు యివ్వాలని డిమాండుచేస్తూ మండల అధికార్లపై వత్తిడితెచ్చి పోరాడి సాధించుకుని పని పూర్తికావడానికి ఒక కమిటీని ఏర్పర్చుకుని ప్రజలందరూ ఐక్యంగా రోడ్డుపని చేసుకున్నారు. ఆ కాంట్రాక్టు ఖర్చుకాగా మిగిలిన డబ్బును గ్రామ సమిష్టి అవసరాలకు ఉపయోగించుకోవాలని ఆలోచనతో కల్ములోనిపల్లి, తెలుగుపల్లి గ్రామాల ప్రజలు సమిష్టిగా పనిచేసుకుంటున్నాడు.

ఆమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామంలో **1996** నవంబరులో మంచినీళ్ళ ట్యాంకు మోటారు కాలిపోవడంతో ప్రజలు తాగేనీళ్ళు లేక యిబ్బంది పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో సంఘసభ్యులు సర్పంచ్‌ను అడిగితే లెక్కచేయక పోవడంతో సంఘం ప్రజలను కదిలించి ఇరవైమంది కలిసిపోయి ఎమ్.పి.టి.సి. సర్పంచ్‌ను నిలదీయడంతో ప్రజల ఐక్యతను చూసి **1997** జనవరి **3**న ట్యాంకుకు మోటార్‌ను వేయించాడు.

## కరెంటు సమస్యకు నిరసనగా

మెదక్‌జిల్లా ట్రేడ్‌యూనియన్ ఏరియాలో జనవరి-ఫిబ్రవరి నెలల్లో కరెంటుబిల్లు వసూలు క్యాంపులు పెట్టి రైతులను ఆస్తులు గుంజుకుపోతామని బెదిరిస్తూ, స్టార్టర్ డబ్బాలను విప్పుకుపోవడం, వీటికితోడు పోలీసుల అండ మూలంగా రైతాంగం దారిద్ర్యరేఖ దిగువకు రోజురోజుకు దిగజారిపోయింది. హత్నూర్ మండలం తాహేర్‌ఖాన్‌పేటలో అంజయ్య అనే లైన్‌మెన్ జనవరి నుండి కొత్త కరెంటు కనెక్షన్ యిస్తామని వేలాది రూ॥లు వసూలుచేసి బిల్లులు కూడా వసూలుచేసి బకాయిలు కట్టించి తనే ఆ డబ్బు కాజేయడంతో తిరిగి ప్రభుత్వం బకాయిలు కట్టాలనడంతో దిక్కుతోచని రైతులు స్వంత ఆస్తులు కుదువబెట్టి రెండవసారి కూడా బకాయిలుకట్టి కోలుకోలేని స్థితిలోకి నెట్టివేయడంతో ట్రేడ్‌యూనియన్ ఏరియాలో పార్టీ నాయకత్వంలో ప్రజాసంఘాలతో పోస్టర్ల ద్వారా ప్రచారంచేసి దొంగకరెంటు బిల్లు వసూలు, మోసకారితనాన్ని ప్రజల్లో బట్టబయలు చేశారు.

జిల్లాకమిటీ విద్యుత్‌కోతపై వివిధ తాలూకాల్లో రాస్తారోకో, ధర్నాలు చేయాలనే పిలుపుమేరకు మార్చి 3న నర్సాపూర్ మండలంలో రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆరువేల మందికి పైగా ధర్నాచేయగా యిందులో టి.యు. ఏరియా నుండి దాదాపు రెండు వేల మంది, శివంపేట, జిన్నారం, హత్నూర్ మండలాల నుండి రైతులు పాల్గొన్నారు. రైతుల సమన్వయాన్ని చూసిన పోలీసులు, ప్రభుత్వం యంత్రాంగం ఎలాగైనా అణచివేయాలని లాఠీచార్జీ జరిపి నర్సాపూర్ మండలం రామచంద్రాపురం గ్రామస్థుడైన ఎల్లయ్య అనే రైతును చితకబాది గాయపర్చడం కోపోద్రిక్తులైన ప్రజలు సబ్‌స్టేషన్‌లోని ఫర్నీచర్ ధ్వంసంచేసి, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను రాళ్ళతో గాయపర్చి పోలీసుల్ని హడలెత్తించారు. రైతులపై జరిగిన లాఠీచార్జికి వ్యతిరేకంగా నర్సాపూర్‌లో బంద్ పూర్తిగా విజయవంతమైంది.

కూచాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు కుర్మ దుర్గయ్య ఆత్మహత్యకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, ఉన్న కరెంటును బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతానికే పరిమితంచేసి జిన్నారం రైతాంగాన్ని అనేక యిబ్బందులకు గురిచేసిందని రైతాంగం గుమ్మడల సబ్‌స్టేషన్‌పై రెండుసార్లు నిరసనరూపంలో వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకపోవడంతో రైతులు ప్రజాసంఘాల నాయకత్వంలో ప్రచారం కొనసాగించారు. బోరుమోటార్లు, స్టార్టర్‌లు కాలిపోయి, కరెంటులేక, పంటలకు నీరందక, పెట్టిన పెట్టుబడి చేతికి రాక పెరుగుతున్న అప్పుల్ని తలుచుకుని కుమిలిపోవద్దని ప్రభుత్వాన్ని నిలదీయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. రైతు ఆత్మహత్యకు పోలీసు లాఠీచార్జీలకు నిరసనగా, జిల్లాకమిటీ పిలుపుమేరకు మార్చి **22**న బంద్‌కు పిలుపునిచ్చింది. మార్చి **21**న బొంతపల్లిలో జిన్నారం మండల రైతాంగాన్ని సమీకరించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్యానర్లపై అమరవీరులకు జోహార్లు, పీపుల్స్‌వార్ జిందాబాద్, రైతాంగ పోరాటాలువర్ధిల్లాలి, ప్రజలపై ప్రభుత్వ, పోలీసు దాడులు నశించాలి, దుర్గయ్యను ప్రభుత్వమే చంపిందంటూ, రైతాంగానికి పూర్తి నష్టపరిహారం చంద్రబాబు ప్రభుత్వమే చెల్లించాలని నినాదాలు రాసుకుని ఒకవైపు లక్ష్మాపూర్ గ్రామంలో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నా ఏమాత్రం భయపడకుండా బొంతపల్లిలో నర్సాపూర్-హైద్రాబాద్ రోడ్డుపై మూడు వేల మందికి పైగా రైతులు బైఠాయించి గంటసేపు రాస్తారోకో జరిపి, మూడు గండల పాటు ధర్నా జరిపి వాహనాలను ఏమాత్రం కదలనివ్వకుండా రైతాంగం అడ్డుకుని వందలమంది యువకులు విప్లవగీతాలు పాడుతూ **22**న బంద్‌ను విజయవంతం చేయడంకోసం యీ రాస్తారోకోను జరిపారు.

బంద్ సందర్భంగా **50** మంది రైతులు సబ్‌స్టేషన్‌పై దాడిచేసి ములుగు మండలం వైపు వెళ్తున్న ఫీడర్‌ను కట్‌చేసి, ఐదు స్థంభాల్ని ధ్వంసంచేయడంతో పోలీసులు ఐలయ్య, బాలయ్య అనే రైతులతో పాటు **48** మందిని అరెస్టుచేసి కేసులు పెట్టారు.

## మహబూబ్‌నగర్ జిల్లా :

అచ్చంపేట సెంట్రల్ గెరిల్లాదళం పరిధిలోని ఆమ్రాబాద్, అచ్చంపేట, బల్మూర్, లింగాల మండలాల్లో కరెంటుకోత, లో-వోల్టేజీ సమస్యలను పరిష్కరించాలని రైతులు ధర్నా నిర్వహించారు. ఈ మండలాల్లో వర్షాలు సరిగా పడక మెట్టపంటలు దెబ్బతినగా బోర్లు, బావుల క్రింద వేసిన పంట కరెంటుకోత మూలంగా ఎండిపోవడం, దీనికితోడు లో-వోల్టేజీ వలన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవడం వలన రైతులు పెట్టుబడులు చేతికిరాక అప్పులపాలై, అప్పులు తీర్చలేక గ్రామాలు వదిలి వలసపోతున్నారు. దీనికి తోడు కరువు సమస్య కూడా ప్రజలకు కుంగదీస్తున్నా ఆదుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయకుండా సబ్సిడీలు ఎత్తివేసి కరెంటు చార్జీలను విపరీతంగా పెంచివేసింది. దీంతో పై మండలాల్లోని రైతులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, **14** ప్రజసంఘాలవాళ్ళు కలిసి **1997** మార్చి **12** ఆమ్రాబాద్ మండలంలో, **14**న అచ్చంపేటలో, **17**న బల్మూర్‌లో, **19**న లింగాలలో ధర్నాచేసి ప్రధానంగా కరెంటుకోతను ఎత్తివేసి రోజుకు **13** గంటల పాటు కరెంటు సప్లయిచేయాలని, లో-వోల్టేజీ సమస్యను

పరిష్కరించడంకోసం ప్రతి మండలానికి ఒక సబ్‌స్టేషన్ నిర్మించి, ప్రతి గ్రామానికి అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌లను నిర్మించాలని 250 రూ॥లనుగా పెట్టిన కరెంటు చార్జీలను 50 రూ॥లకు తగ్గించాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, యీ మండలాలను కరువు మండలాలుగా గుర్తించి గ్రామగ్రామాన అన్నదాన కేంద్రాలను ఏర్పర్చాలని, యింకా కొన్ని స్థానిక సమస్యల పరిష్కారాన్ని డిమాండుచేశారు. ఈ ధర్నాలో ఆమ్రాబాద్ మండలంలో 400 మంది, అచ్చంపేటలో 800 మంది, బల్మూర్ మండలంలో 300 మంది, లింగాలలో 400 మంది రైతులు పాల్గొన్నారు. అయినా కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఏప్రిల్ 3న అచ్చంపేట, బల్మూర్‌లలో, 4న లింగాలలో రాస్తారోకో నిర్వహించి లింగాల మండలంలో సబ్‌స్టేషన్‌ను, కరెంటును సక్రమంగా సప్లయిచేయడం, కొన్ని గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్‌లను, ఆమ్రాబాద్ మండలాన్ని కరువు మండలంగా గుర్తించడం వంటి డిమాండ్లను సాధించుకున్నారు. ధర్నా సందర్భంగా పోలీసులు అరెస్టులు, గ్రామాలపై దాడులుచేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి నిరగింధం కొనసాగించినా రైతులు ఏమాత్రం భయపడకుండా ధర్నాలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక పోరాటాలు

మెదక్‌జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోను కనీస వసతులు లేకుండా ప్రారంభించడంతో కార్మికులు మేనేజ్‌మెంట్‌కు ఆరు నెలల్లో ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా పరిష్కరిస్తామని దాటవేస్తుంటే రిలే నిరాహారదీక్షలకు నోటీసు యిచ్చినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో 10 రోజులు నిరాహారదీక్షలుచేసి, మూడు రోజులు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలు, పార్టీలతో ఊరేగింపు, బహిరంగసభలు నిర్వహించారు. దీంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్ 21 డిమాండ్లలో 18 డిమాండ్లను అంగీకరించింది.

మెదక్‌డిపో కార్మికులపై పోలీసులు చేసిన దౌర్జన్యాలకు నిరసనగా 3 గంటలు రాస్తారోకో నిర్వహించి బాధ్యులైన యిద్దరు పోలీసులను సస్పెండ్‌చేయాలని డిమాండుచేయగా ఎస్.ఐ. యిద్దరు పోలీసులను సస్పెండుచేస్తున్నట్లు హామీ యివ్వడంతో రాస్తారోకో విరమించుకున్నారు.

నారాయణఖేడ్ డిపోలో డ్రైవర్లనూ చిన్న తప్పులకు కూడా సస్పెండ్‌చేస్తుండడంతో జాయింట్ కమిటీనేర్పాటుచేసి రెండు రోజులు సమ్మెచేయడంతో దిగివచ్చిన యాజమాన్యం తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంది.

ఇదే డిపోలో ఆర్టీసి అధికారి కండక్టరును ప్రయాణీకుల ముందు అవమానపరుస్తూ తిడుతూ వుంటే ఆ అధికారిని బదిలీచేయాలని మూడురోజులు సమ్మెచేయగా యాజమాన్యం బదిలీచేయడంతో సమ్మె విరమించారు.

జహీరాబాద్ డిపోలో కార్మికులు మేడేను పార్టీ ఆర్గనైజేషన్ ప్రారంభించినప్పటినుండీ ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు.

## చైతన్యంతో గ్రామాల రోడ్లను బాగుచేసుకున్న ప్రజలు

మెదక్‌జిల్లా దుబాగిక మండలం రామక్కపేట మహిళాసంఘం ఆధ్వర్యంలో రామక్కపేట నుండి అచ్చంపేటకు పోయే రోడ్డుకు రెండు రోజులు 60 మంది మహిళలు పనిచేసి 1.8 కి.మీ. రోడ్డును పూర్తిచేయగా యిందులో రెండు ట్రాక్టర్లు, ఆరుగురు కూలీలు పాల్గొన్నారు. డీజిల్ ఖర్చుకోసం మహిళాసంఘం 600 రూ॥లను సంఘం నుండి ఖర్చుచేశారు.

సిద్దిపేట మండలం అల్లూరు నుండి రాఘవాపూర్ బైపాస్ రోడ్డును ఆర్.వై.ఎల్. ఆధ్వర్యంలో రెండు కి.మీ. రోడ్డును 150 మంది ప్రజలు పనిచేసి బాగుచేశారు. ఇందులో మూడు ట్రాక్టర్లను ఉపయోగించారు. రెండు రోజులు జె.సి.బి.ని ఉపయోగించగా దీనికి డీజిల్‌ఖర్చుకు పోరంబోకు భూమిలో వున్న చెట్లను నరికి అమ్మి రోజుకు రెండు వేల రూ॥ల చొప్పున నాలుగు వేల రూ॥లను ఖర్చుచేశారు.

అల్లూరు నుండి మల్యాల గ్రామానికి 15 రోజులు 100 మంది ప్రజలు ఆర్.వై.ఎల్. ఆధ్వర్యంలో రెండు ట్రాక్టర్లు ఉపయోగించి 2.5 కి.మీ. రోడ్డును వేసుకున్నారు.

చిన్నకోడూరు మండలం విఠలాపూర్ నుండి రంగాయపల్లికి 20 రోజులు 80 మంది ప్రజలు పనిచేయగా నాలుగు రోజులు బుల్‌డోజర్‌ను ఉపయోగించారు. 8 ట్రాక్టర్లు 15 రోజులు పనిచేసి 4 కి.మీ. రోడ్డును వేసుకున్నారు.

సిద్దిపేట మండలం రాఘవాపూర్‌లో బావుల దగ్గరకు పోవడం కోసం 40 మంది ప్రజలు మూడు ట్రాక్టర్ల ద్వారా మొరంపోసి దారిని ఏర్పర్చుకున్నారు.

దుబాగిక మండలం పెద్దగుండవెల్లిలో జనవరి 1995న మార్కెట్‌కోసం భూస్వామి యింటిని కూల్చి ఆర్.వై.ఎల్. ఆధ్వర్యంలో అక్కడ భూమిని సమాంతరంగా చేసి మూడుసార్లు మొరంపోశారు. ఇందులో మూడు ట్రాక్టర్లు ఎనిమిది రోజులు 8 మంది, ఒకరోజు 50 మంది కలిసి పనిచేశారు. గ్రామంలో చెరువుకట్ట నుండి సబ్‌స్టేషన్ వరకు ½ కి.మీ. దూరం రోడ్డును వేసుకున్నారు.

## గిరిజనులకు కరువుభత్యం పంపిణీ

జిల్లాలోని ప్రజలు కరువుకాటకాలతో, కాలే కడుపులతో బతుకులు వెళ్ళదీస్తుండగా, నల్లమల అడవిలోని చెంచుప్రజల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. నాగరికతకు చాలా దూరంగా వున్నవారు అడవిలో దొరికే ఫలాలు, జిగురు, తేనె, చెంచుగడ్డలను సేకరించి వాటి ద్వారానే తమ జీవితాలను వెళ్ళదీస్తున్న వీరికి విద్య, ఆరోగ్య సదుపాయాలు అసలు లేవు. వీరికి ప్రభుత్వం కంటితుడుపు చర్యగా యిచ్చే సంక్షేమ పథకాలు దళారుల సొంతం అవుతుండం, అర్థాకలితో చనిపోయినా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మన పార్టీ నల్లమలలో వున్న చెంచు పెంటలవారికందరికీ కనీసం తిండిగింజలైనా అందివ్వాలనే ఉద్దేశ్యంతో కరువుభత్యం పేరుతో 1996లో 19 బస్తాల బియ్యాన్ని సేకరించి చెంచుపెంటలలోని సంఘాల నాయకత్వం ప్రతి పెంటవారిని పిలిచి రేషన్‌కార్డు లెక్కప్రకారం సమిష్టిగా పంపిణీచేశారు.

## మిలిటెంట్లకు నిర్వహించిన మిలిటరీ శిక్షణాక్యాంపు

మహబూబ్‌నగర్ జిల్లాలో మూడవ ప్రభుత్వదాడి ప్రారంభమై కిరాయి పోలీసులు గ్రామాలపై పడి విచ్చలవిడిగా దాడులు, అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతూ పటిష్టమైన మిలిటరీ శిక్షణతో అత్యాధునిక ఆయుధాలతో ప్రజలపై దాడిచేస్తుండడంతో గ్రామాలలోని విప్లవశక్తులకు తర్ఫీదునిచ్చి పోలీసు దాడిని

ప్రతిఘటించడంలో భాగంగా డిసెంబరు **1996**లో పానగల్లు సెంట్రల్ గెరిల్లా దళ ఏరియాలోని సంఘ కార్యకర్తలకు ఐదు రోజుల పాటు మిలిటరీ శిక్షణా క్యాంపును నిర్వహించారు. దీనిలో వ్యూహం-ఎత్తుగడలు, గెరిల్లాజోన్ పర్స్పెక్టివ్, రాజకీయ తరగతులు నిర్వహించి, మైన్స్, డబాగి బాంబులు తయారుచేయడం, ఆయుధాల పరిచయం, ఫైరింగ్ ప్రాక్టీస్, పొజిషన్స్, మూవింగ్స్, పి.టి. డ్రిల్లు మొదలైనవాటిని నేర్పారు. ఐదు రోజుల మిలిటరీ క్యాంపులో ఎంతో ఉత్సాహంతో మిలిటెంట్లు మిలిటరీ ప్రాక్టీసు చేశారు. ఈ క్యాంపుకు రక్షణగా చెంచుతమ్ముళ్ళు అంబులు పట్టుకుని పెట్రోలింగ్ చేశారు.

### ప్రజలమధ్య 'మృత్యుంజయుడు' పుస్తకావిష్కరణ సభ

మెదక్‌జిల్లాలో తీవ్ర నిరగింధం మధ్య ట్రేడ్‌యూనియన్ దళం ఏరియాలోని జిన్నారం మండలం ప్యారానగర్ (సూరాడం) గ్రామంలో ఆంధ్ర రాష్ట్రకమిటీ సభ్యుడు కా॥ ఓరుగంటి సుదర్శన్ (మహేందర్) స్మృతిలో రాసిన కవితల, పాటలతో కూడిన 'మృత్యుంజయుడు' పుస్తకాన్ని నిరుపేద రైతు బూడిద మల్లయ్య ఆవిష్కరించగా విప్లవ ప్రజానీకాన్ని ఉత్తేజపర్చింది. పట్టణాలలోని క్లబుగిలు, వివిధ హాల్స్‌కే పరిమితమైన పుస్తకావిష్కరణ సభలు ఈరోజు మారుమూల గ్రామంలో నేరుగా ప్రజల మధ్య రెండు సాయుధ దళాలు, మిలిటెంట్లు యీ సభను నిర్వహించారు. సభావేదిక ముందు అమరుల స్మారకార్థం **17** అడుగుల స్థూపాన్ని నిర్మించి **400** మందితో బ్యానర్లు, ఎర్రజెండాలు, కాగడాలతో ఊరేగింపు జరిగింది. ఈ సభలో కా॥ సంజీవ్ (సిద్ధిరాములు) అధ్యక్షత వహించగా కా॥ బాలన్న స్థూపాన్ని ఆవిష్కరించాడు. ముఖ్య అతిథి వక్తలను కా॥ ప్రభాకర్ సభకు పరిచయంచేయగా, కా॥ శ్యామలక్క జెండా ఆవిష్కరణ చేసింది. తర్వాత గెరిల్లాలు మార్చింగ్ చేశారు. సభమధ్యలో వర్కట్‌పల్లి అమరవీరులపై స్ట్రీట్‌ప్లే, గిరాయిపల్లి మృతవీరుల ఒగ్గుకథ, పాటలతో మృత్యుంజయుడు పుస్తకంలోని కవితలను కా॥ కౌముది చదివి వినిపించి కా॥ మహేందర్ నాయకత్వంలో జరిగిన పోరాటాలను వివరించి విప్లవ సాహిత్యంపై వస్తున్న విమర్శలను, సామ్రాజ్యవాద భూస్వామ్య సంస్కృతిని, సాహిత్యాలను ఎండగట్టి, కార్మికవర్గ సంస్కృతిని బలోపేతం చేయడానికి నాటికలను, వివిధ కళారూపాలను, ప్రజల కష్టాల కడగండ్ల నుండి రావాలని ప్రసంగించాడు.

**దుబ్బాక ఏరియా రామక్కపేటలో కా॥ మహేందర్ సంస్మరణ సభ**

*(తరువాయి **42**వ పేజీలో)*

# పోరుబాటలో పయనిస్తున్న ఈస్ట్‌రీజియన్ ప్రజానీకం

### భూపోరాటాలు

విశాఖజిల్లా కొయ్యూరు మండలం కంతవరం గ్రామంలో బండారు నూకరాజు **400** ఎకరాల భూమి కలిగి, రాజకీయంగా ఆర్థికంగా బలంగా వుండి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలను దోపిడీచేస్తున్నాడు. **1990**లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భూపోరాట క్యాంపెయిన్ యీ గ్రామంలో కూడా జరిగి భూపరిమితి చట్టం లొసుగులను వ్యతిరేకిస్తూ అతని **110** ఎకరాల భూమిని ప్రజలు ఆక్రమించుకోగా బూర్జువా చట్టాలనుపయోగించి వందలాది ఎకరాలను పుట్టబోయే బిడ్డపేరుతో సహా అందరి పేరునా రాసి, ఎమ్మార్వో ఆఫీసును సైతం బ్లాక్‌మెయిల్ చేస్తూ FMB (ఫీల్డ్ మేనేజ్‌మెంట్ బుక్)లను సైతం మాయంచేసి తనకనుకూలంగా మార్చుకుంటూ, రాజకీయ పార్టీలన్నింటికీ తన ఆస్తుల రక్షణ కోసం మద్దత్తునిస్తూ రహస్యంగా పోలీసులతో సంబంధం కొనసాగిస్తూ సంఘానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండడంతో అతని కుట్రలను చిత్తుచేస్తూ సంఘం అమ్మకానికి సిద్ధంగా వున్న జీడి, సరుగుడు తోటలను నిలుపుచేసి ప్రజల సమక్షంలో **25** ఎకరాలు **15** రోజులలో విడిచిపెట్టడానికి తన నిర్ణయాన్ని తెలియజేయాలని, పార్టీ నిర్ణయాలను ధిక్కరించి పోలీసులతో మిలాఖతైతే ప్రజలే నీ అంతుచూస్తారని హెచ్చరించినా నూకరాజు పోలీసులతో కలిసి తీవ్ర నిరగింధం విధించడంతో **35** మంది మిలిటెంట్లు దళం నాయకత్వంలో భూస్వామి యిల్లు, రైసుమిల్లు, నూనెమిల్లులను పేల్చివేయడంతో **98** మందికి పైగా అమాయక రైతులను అరెస్టుచేసి సెంట్రల్‌జైలుకు **56** మందిని పంపడంతో **20** మంది మిలిటెంట్లు మిగిలిన వాడి ఆస్తులైన నాలుగు వ్యవసాయ పంపుసెట్లను తగులబెట్టి, జీడి కొబగిరి తోటలను ప్రజలచే కోయించడంలో భయపడి గ్రామం విడిచి నర్సీపట్నంకు పారిపోయాడు.

అడ్డతీగల మండలం చినబకిసకర్ర గ్రామంలో ఊరుమ్మడి అవసరాలకు వున్న రెండున్నర ఎకరాల భూమిని నారాయణమ్మ గత ఇరవై సంవత్సరాలుగా ఆక్రమించుకుని సాగుచేసుకుంటుండగా గ్రామస్తులు కేసుపెట్టినా లంచం ఇచ్చి కేసు గెలుచుకోగా **1990**లో ప్రజలు సంఘ నాయకత్వంలో భూమిని స్వాధీనం చేసుకున్నారు. **1992**లో సంఘంపై నిరగింధం రావడంతో ఆమె తిరిగి భూమిని ఆక్రమించుకుని సేద్యం చేస్తుండగా తిరిగి గ్రామంలో **200** మంది సమక్షంలో ఆమె భర్తకు దేహశుద్ధిచేసి హెచ్చరించి ప్రజలందరూ కలిసి ఉమ్మడిగా సాగుచేసి గ్రామ అవసరాలకు వినియోగించుకుంటున్నారు.

### గిట్టుబాటు ధరలకై పోరాటం

పలకజీడి ప్రాంతంలో వున్న **15** గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరంలాగే తాము పండించిన వాణిజ్య పంటలైన ముశలు, నువ్వులు, ఉలవలు (ప్రధానంగా ఉలవలు) రేట్ల పెంపుదలకు ఐదుగురితో గిట్టుబాటు ధరల పోరాటకమిటీ ఏర్పడి ఉలవలు

కుంచానికి **30%** పెంచాలని రెండు క్యాంపెయిన్ బ్యాచ్‌లు డిమాండు చేస్తూ రెండురోజులు గ్రామాలలో ప్రచారంచేసి కొనుగోళ్ళు నిలిపివేసి షావుకార్లతో **400** మంది ప్రజల సమక్షంలో చర్చలు జరిపినా విఫలం అవగా ప్రజలు పట్టుదలతో తమ డిమాండ్లను కొనసాగించగా చివరకు షావుకార్లు దిగివచ్చి **28%** కుంచానికి ఒప్పుకోగా పోరాటకమిటీ సమావేశమై కొనుగోళ్ళకు అనుమతినిచ్చారు.

ఏజెన్సీవ్యాప్తంగా మే నుండి ఆగస్టు వరకు వుండే అడ్డాకుల సీజన్‌లో ఆదివాసుల నుండి అడ్డాకులను వ్యాపారులు, గిరిజన సహకార సంఘంవాళ్ళు పెద్దయెత్తున దోపిడీచేస్తూ అత్యధిక లాభాలను గడిస్తూవుంటారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించినట్లే అడ్డాకులకు కేజీకి మూడు రూ॥లను గిరిజన సహకార సంస్థ ప్రకటించగా అదే రేటును ప్రైవేటు వ్యాపారులు కొనుగోలుచేయడంవల్ల, గిరిజనులకు ఏమాత్రం గిట్టుబాటు అవదు. ఎందుకంటే విపరీతమైన ఎండలలో తాగడానికి నీరులేని కొండలలో కుటుంబం మొత్తం వారం రోజుల వరకు అడవిలో తిరిగి సేకరించి **10, 12** ఆకులను కట్టలుగా కట్టి ఎండబెట్టి, వర్షంలో తడవకుండా చూసుకుంటూ ఆ ఆకుల్ని కావళ్ళుగా కట్టుకుని చాలా దూరం మోసుకెళ్ళి అమ్మాలి. రేటు గిట్టకపోయినా తిరిగి మోసుకురాలేరు కాబట్టి వాళ్ళు అడిగిన రేటుకే అమ్మాల్సిరావడంతో అడ్డాకుల ధరల పెంపుదలకై సంఘాలు నిర్మించుకుని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి చింతపల్లి, జర్రెల ఏరియాల్లో పోస్టర్లు వేసి, ఆదివాసీ రైతుకూలీ సంఘం, ఆదివాసీ విప్లవ మహిళా సంఘం పేర్లతో పేపరు ప్రకటనలు యివ్వడంతో గిరిజన సహకార సంఘం వారు దిగివచ్చి కేజీకి ఐదు రూ॥లను పెంచారు.

## కూలీరేట్ల పోరాటాలు

**1992** నుండి పోలీసు నిరగింధాన్ని ఆసరా చేసుకున్న పేపరుమిల్లు యజమానులు **1989** నుండి గుమస్తాలను పర్మినెంటు చేస్తూరాగా, **16** మంది గుమస్తాలను **1993** మే నాటికి పర్మినెంటు చేయాల్సివుండగా **1995** వరకు కూడా పర్మినెంటు చేయకపోవడంతో కూలీలు, గుమాస్తాలు ఐక్యమై వర్క్‌బంద్‌కు పిలుపునివ్వడంతో సీలేరులో ఫారెస్టు ఆఫీసర్ కోటేశ్వరరావు ట్రాన్స్‌పోర్ట్ చేయించగా **1996** ఫిబ్రవరిలో దళం సీలేరు ఆఫీసులోనే దేహశుద్ధిచేయడంతో యాజమాన్యం దిగివచ్చి గుమాస్తాలను పర్మినెంట్ చేశారు.

**1996** అక్టోబరులో వెదురునగరం సంతలో కూలీరేట్ల గురించి పోరాటకమిటీతో చర్చలు జరిగి రేట్లు నిర్ణయం చేయగా దీనికై పోస్టర్లతో విస్తృతంగా ప్రచారంచేసి చర్చలకోసం సంత ముసుగులో **200** మంది ప్రజలను తరలించి వారి సమక్షంలో ఒప్పందం జరిగింది. పని జరుగుతున్న క్రమంలో కాంటాక్టు సిస్టమ్‌లో నరికిస్తున్న సూపర్‌వైజర్‌లను హెచ్చరించారు. **1996-97** సం॥ల కూలీరేట్లు యీ విధంగా పెంచుకున్నారు. 5 CMT స్టాక్‌కు కటింగ్ **200** రూ॥లు; 5 CMT స్టాక్‌కు డ్రాగింగ్ (**100** మీటర్లు) **55** రూ॥లు; డైలీవేజ్ క్యాంపులేబర్‌కు **37** రూ॥లు, లోకల్‌లేబర్‌కు **36** రూ॥లు పెంచి కేజీ బియ్యానికి **3.50** రూ॥ల చొప్పున, కూపుకు ఒక ఆర్.ఎమ్.పి. డాక్టర్‌ను వుంచాలని, గాయపడ్డ, మరణించినవారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని మొదలైన డిమాండ్లను వెదురుకూలీలు సాధించుకున్నారు.

## ప్రజాపంచాయితీలు

కొయ్యూరు మండలం పలకజీడి పరిసర వెనకబడిన **15** గ్రామాలలో ఒకటైన దబగిలంక గ్రామంలో ప్రజలలో అంతర్గత సమస్యల వలన గలాటాలు వస్తుండడం, మిగతా గ్రామాలలో అలాగే జరుగుతుండడంవల్ల **15** గ్రామాల నుండి **200** మంది ఒకదగ్గర హాజరై సమస్య పరిష్కారానికి ఐదుగురితో ఒక పంచాయితీ కమిటీ ఎన్నుకుని **15** గ్రామాలలో ఏ సమస్య వచ్చినా ఆ కమిటీనే పరిష్కరించాలని, కమిటీ సభ్యులు అక్రమాలకు పాల్పడితే సభ్యులను లేదా కమిటీనే రద్దుచేసే హక్కు ప్రజలదేనని తీర్మానించారు. దబగిలంక గ్రామంలో గొడవలకు కారకుడైన మాధవరెడ్డికి దేహశుద్ధిచేసి వాడు దొంగిలించిన బంగారాన్ని తిరిగి యివ్వాలని తీర్పుచెప్పడంతో మిగతా గ్రామాలలో ప్రజలు సంఘం తరపున తమ సమస్యలను పరిష్కరించుకున్నారు.

## సారాపై వ్యతిరేకంగా పోరాటం

కొయ్యూరు మండలం మారుమూల ప్రాంతంలో పలకజీడి ప్రాంతంలోవున్న గిరిజనులు, కోందులు, నూకరెడ్లు, ఒడియాలు వేసవికాలం రావడంతోనే జీలుగుకల్లు తాగడంవల్ల గ్రామాల్లో ఘర్షణలు రావడంతో ఫిబ్రవరి **20**న ప్రజాపంచాయితీలో హాజరైన పది గ్రామాల ప్రజలు సామూహికంగా **40** జీలుగుచెట్లు నరికి వేయాలని తీర్మానించుకుని, ఎండకోట, గొందికోట, ఈదులబంద, రేవులకోట గ్రామాలకు చెందిన **80** మంది ప్రజలు సామూహికంగా **40** జీలుగుచెట్లను నరికివేయగా మిగతా గ్రామాలలో చర్చించి ముసలివాళ్ళకు ఒకటి రెండు చెట్లు మినహాయించి అన్ని చెట్లను కొట్టివేయడంతో కల్లు తగ్గి గొడవలు తగ్గుముఖం పట్టాయి.

ఇదే పలకజీడి గ్రామంలో శివరాత్రి ఉత్సవాలకు హాజరయ్యే వేలాదిమంది భక్తులకు ఉత్సవకమిటీ నాయకత్వంలో పేకాట, సారాయి, జూదం సప్లయి జరుగుతుండడంతో ఈ సంవత్సరం పోస్టర్ల ద్వారా మద్యపానీయాల అమ్మకాలు నిషేధించాలని, జూదాలు ఆడరాదని ప్రచారంచేసి ఉత్సవం ప్రారంభం తర్వాత ప్రజలు సంఘం కలిసి మత్తుపానీయాలకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ వాటి అనర్థాలను వివరించి సారా కాస్తున్నవాళ్ళను ప్రజల సహకారంతో పట్టుకుని దాదాపు **710** లీటర్ల సారాను, బెల్లం ఊటలను పగులగొట్టి పేకాటను మాన్పించారు.

మద్యం సడలింపుకు వ్యతిరేకంగా తూర్పుగోదావరి జిల్లా మండలాలైన ఏలేశ్వరం, రాజవొమ్మంగి, శంఖవరంలలో, విశాఖ జిల్లాలో కొయ్యూరు, గొలుగొండ, నాతవరం మండల కేంద్రాలలో, అలాగే పైడిపాల, రౌతులపూడి, కె. అన్నవరం సెంటర్లలోనూ, కె.డి.పేట, చోద్యంలలో బంద్ జరిగింది. ఏజెన్సీ మండలాల్లో టెంటర్లు పూర్తిగా బంద్‌చేశారు. అఖిలపక్ష కమిటీల నాయకత్వంలో వివిధ మండలాలలో ర్యాలీలు నిర్వహించారు.

రాజవొమ్మంగి మండలంలో బంద్ సందర్భంగా మద్యం టెండర్లు బహిరంగంగా ఎవరూ ముందుకు రాలేదు. అఖిలపక్ష కమిటీలు మన పార్టీ నాయకత్వాన ఎక్కడికక్కడ ఏర్పడి బూర్జువా పార్టీల నాయకులతో సహా ర్యాలీ నిర్వహించగా యీ ర్యాలీలలో బలిజపాడు, చికలింత, స్కీము, జెడ్డంగి, బర్దనాపల్లి, అమ్మిరేకుల, కిమ్మలగడ్డ మొదలగు గ్రామాల నుండి స్త్రీలు, పురుషులు సుమారు **2000** మంది వరకు రాజవొమ్మంగి మండలం కేంద్రంలో బ్యానర్లు,

ప్లేకార్డులతో ఊరేగింపుతీసి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించి గ్రామాల ప్రలపై నాయకులపై ఏమాత్రం ఒత్తిడి జరిగినా బాధ్యత వహించాలని హెచ్చరించారు.

విశాఖజిల్లా కొయ్యూరులో సారాబంద్ సందర్గింగా పార్టీ, ప్రజలు డిమాండుచేసి హెచ్చరించడంతో మద్యం టెండర్లు బంద్ అయ్యాయి. రైతుకూలీసంఘం బూర్జువా లీడర్లతో సహా అఖిలపక్ష కమిటీల నాయకత్వంలో గ్రామగ్రామాన ప్రచారంచేసి మే 10న కొయ్యూరులో ర్యాలీ నిర్వహించగా ర్యాలీకి రానీయకుండా పోలీసు బ్యాచ్‌లు ఆపగా అల్లూరి వర్ధంతిసభకు వెళుతున్నామని చెప్పి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి పార్కు నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకు వెళ్ళి బహిరంగసభను ఏర్పాటుచేసి సభలో వక్తలు మాట్లాడారు.

సబ్‌ప్లాన్ ఏరియాలో మద్యంటెండర్లను ఎవరికీ తెలియకుండా రహస్యంగా వుంచి పేర్లను ప్రకటించకుండా ఏలేశ్వరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, శంఖవరం, కోటనందూరు మండలాల్లో షాపులను తెరిచి అమ్మకాలను సాగిస్తూ మిగతా మండలాల్లో షాపులను అద్దెకు యివ్వడాన్ని తిరస్కరించడంతో ఆలస్యంగా అయినా ఫోర్స్‌తో పెట్టాలని ప్రధాన షాపులను సబ్‌డిపోలుగా విభజించి అమ్మకాలు సాగిస్తుండడంతో పార్టీ హెచ్చరికలు ధిక్కరిస్తుండడంతో గెరిల్లాల నాయకత్వంలో మిలిటెంట్ల సహాయంతో ఒక బ్యాచ్‌గా ఏర్పడి బ్రాందీషాపుపై దాడిచేసి సరుకునంతా ధ్వంసంచేసి ఒక హీరోహోండాను తగులబెట్టి 500 మంది ప్రజలముందు యికమీదట ఎక్కడ అమ్మకాలు జరిగినా యిదే గతి పడుతుందని హెచ్చరించారు. షాపుపై చేసిన దాడిలో 40 వేల రూ॥ల నష్టం జరిగింది.

తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం పెదమల్లాపురం గ్రామంలో మన సంఘం వున్నప్పుడు సారా బంద్ అయ్యింది. నిరగింధం వలన సంఘం సరిగా పనిచేయకపోవడంతో యధావిధిగా బ్రాందీ అమ్మకాలు, నాటుసారా తయారీ విపరీతంగా తయారవుతుండగా ఎన్ని పద్ధతుల్లో చెప్పినా లెక్కచేయకపోగా, 1991 చివర్లో పోలీసు అవుట్‌పోస్ట్ పెట్టడంతో సారా తయారీ యింకా తీవ్రమవడంతో సంఘం నాయకత్వంలో పోస్టర్ల ద్వారా గ్రామ నాయకత్వం ఒత్తిడిచేసి, సారాబంద్ కమిటీ ద్వారా ధ్వంసంచేయడం, పెత్తందార్లపై ఒత్తిడితెచ్చినా ఏమాత్రం ఆగకపోవడంతో సంఘం నాయకత్వంలో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, మహిళలు కదిలి మల్లాపురం సారాబట్టీలపై దాడిచేసి, తయారైన సారాను తీసుకుని శంఖవరం మండలాఫీసు ఎదుట ధర్నాచేసినా పట్టించుకోకపోవడంతో ప్రధాన తయారీదార్లను దేహశుద్ధిచేసి, బ్రాందీషాపుపై దాడిచేశారు.

### అమరవీరుల సంస్మరణ సభలు – స్థూపావిష్కరణలు

జిల్లాలో జరిగిన లక్ష్మాపూర్, ఐ.వి. సాంబశివరావుల అమరుల స్మారకసభకు 150కి పైగా ప్రజలు హాజరైనారు. రెండు నిముషాల మౌనం అనంతరం అమరుల పాటలు పాడి, అమరుల ఆశయసాధనకు కృషిచేస్తాం అంటూ నినాదాలు చేశారు. మన కామ్రేడ్స్ యింత వరకు అమరులైన కామ్రేడ్స్ గురించి ప్రజలకు వివరించారు.

అమరవీరుల సంస్మరణవారాన్ని జరపడం కోసం రాజవొమ్మంగి నుండి ఏలేశ్వరం వరకు, చెరువులపాలెం నుండి అడ్డతీగలకు, వై.రామవరంకు గల తారురోడ్డుపై వంద బ్యానర్లు కట్టి, 500 పోస్టర్లు వేసి విస్తృతంగా ప్రచారంచేశారు. అదే సమయంలో డి.వి.సి. సభ్యుడైన కామ్రేడ్ అంజన్న బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా

**జూలై 28 అమరవీరుల సంస్మరణవారంలో పాల్గొన్న రైతాంగం**

**అమరవీరుల సంస్మరణవారం జరుపుకుంటున్న రాడికల్ బాలల సంఘం**

కూడా పోస్టర్లు వేశారు. పోలీసులను హెచ్చరిస్తూ ప్రజాసంఘాల పేరిట ప్రజలు తమంతట తామే పోస్టర్లు వేసి, రాజవొమ్మంగి స్థూపం వద్దకు వెళ్ళి ఎర్రజెండాను ఎగురవేశారు. లాగరాయి, లబగికి లో నైట్‌క్యాంపులుచేసి గ్రామాలలో నినాదాలు చేసి బ్యానర్లు కట్టారు. బోర్నగూడెం, పాపంపేట, వీరవరం గ్రామ రహదారుల్లో గుడ్డతో చేసిన స్థూపాలను పెట్టి కా॥ ప్రతాప్ ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఎర్రజెండానెగరేసి జోహార్లర్పించారు. రాయిపల్లి, దేవరమడుగల, వెదురునగరం, చినబకిసిన గ్రామాలలో పోలీసులు బ్యానర్లు మూడుసార్లు చింపివేసినా మళ్ళీ తిరిగికట్టి దాదాపు ఇరవై గ్రామాల్లో అడవుల్లో ప్రజలు సమావేశమై అమరులకు జోహార్లర్పించారు. మరో పది గ్రామాలకు కలిసి స్థూప నిర్మాణానికి ప్లానువేయగా శత్రునిరగింధంలో చేయలేకపోయారు. అమరుల కుటుంబాలకు సహాయంచేయాలనే పిలుపుకు స్పందించిన ప్రజలు అప్పటికప్పుడే 500 రూ॥లు యిచ్చారు. కా॥ బాలోజి సత్యనారాయణ కుటుంబాన్ని కలిసి దళం 2000 రూ॥ల సహాయం అందించింది.

మందసా మండలం రట్టి గ్రామంలో ఐదు అడుగుల స్థూపాన్ని అమరవీరుల జ్ఞాపకార్ధం ప్రజలు నిర్మించుకుని 'ప్రజావీరులు మృత్యుంజయులు' అని పేరుపెట్టి 1997 మేలో 250 మంది ప్రజల సమక్షంలో రాత్రి 7 గంటలకు స్థూపాన్ని ఆవిష్కరించి తరువాత కాగడాలు పట్టి విప్లవ నినాదాలతో గ్రామంలో ఊరేగింపు తీశారు. అలాగే లక్ష్మీపూర్ అమరుల, మాస్టారు (ఐ.వి. సాంబశివరావు)ల

త్యాగాలను గుర్తుంచుకుంటూ వారి ఆశయసాధనకు కృషిచేస్తాం అంటూ శపథంచేశారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతిసభ

అల్లూరి వర్ధంతిసభ జరపాలనే సంఘం ప్రచారంతో 25 గ్రామాల ప్రజలు 500 మంది వర్ధంతిసభకు హాజరై గిరిజనులు విల్లంబులు ధరించి పిల్లలు, పెద్దలు, యువకులు, మహిళలు అంతా వరుసలుగా నిలబడి నినాదాలు చేస్తుండగా కమాండర్ జెండానెగురవేసి అల్లూరి వర్ధంతి ప్రాముఖ్యతను వివరించి అమరులకు జోహార్లు అర్పిస్తూ పాటపాడి పీడితప్రజల పక్షాన నిలబడి తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరిని యీనాటి నల్లదొరలు, రివిజనిస్టులు, సి.పి.ఐ.వారు ప్రజలను మభ్యపెట్టి సంస్మరించుకుంటున్నట్లు నటించి ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నారని, నీతినిజాయితీలతో పీడితప్రజల పక్షాల నిలిచి పోరాడుతున్నవారే నిజమైన వారసులని ముగించగా ఆటలపోటీలలో (వాలీబాల్, విల్లంబులు) గెలుపొందిన విజేతలకు కత్తులు, అంబు (కోల)లు బహుమతిగా యిచ్చి అంతర్జాతీయగీతంతో సభ ముగిసింది.

విశాఖ ఏజెన్సీలో పార్టీ నాయకత్వాన అల్లూరి శతజయంతి సందర్భంగా ఏరియాలో అల్లూరి వారోత్సవాలు జరపడానికి మంప, రేవళ్ళ, గంగవరం, కంఠవరం, నిమ్మలపాలెం, నగరం, ఆకులపాడు, చిక్కలపాడు, తుమ్మలబంద, దొంతుల గ్రామాల ప్రజలను (కవర్ సంఘాన్ని) సమీకరించి వర్ధంతి కార్యక్రమాన్ని రూపొందించుకుని ఉత్సవ నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. స్థూపం, బిల్డింగ్ మరమ్మత్తు, స్థూపంపై తెలుపుకు బదులు ఎరుపురంగు, త్రివర్ణ పతాకానికి బదులుగా ఎర్రజెండా అమర్చి అల్లూరికి నివాళులర్పించారు. తరువాత ఆటలపోటీలు నిర్వహించి (వాలీబాల్, కబడ్డీ, విలువిద్య) బహుమతులను యిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించినా విజయవంతంగా ముగిసింది.

అలాగే మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతిసభకు స్త్రీలు, పురుషులు పది గ్రామాల ప్రజలు వచ్చి భగత్‌సింగ్‌కు నివాళు లర్పించారు. తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్‌ను బ్రిటీషువారు ఉరితీశారని యిప్పుడు నల్లదొరలే పీడితప్రజలకోసం పోరాడుతున్న వీరులను, అమాయక యువకులను ప్రజా వ్యతిరేక విధానాల పేరిట కాల్చిచంపుతున్నారని యీ బూర్జువా ప్రభుత్వాన్ని యీ బూర్జువా వారసత్వాన్ని కూల్చే బాధ్యత యువతరానిదే అంటూ వక్తలు ప్రసంగించారు.

## మేడే ఉత్సవాలు

35 మంది మిలిటెంట్లతో జరిగిన మేడే సభలో కార్మికులు పనిగంటల కాలాన్ని తగ్గించాలని చేసిన పోరాటంలో శత్రువు తూటాలకు బలైన వీరుల జ్ఞాపకార్థమే యీ మేడేని జరుపుకుంటున్నామని జెండావిష్కరణ జరిపి రెండు నిముషాలు మౌనం పాటించి అమరులకు జోహార్లర్పిస్తూ పాటపాడి పీడితప్రజల విముక్తికోసం అనేకమైన త్యాగాలు చేస్తున్న వీరులే నిజమైన నిజమైన నివాళులర్పించినవారవుతారంటూ నినాదాలు చేస్తూ వక్తలు సభను ముగించారు.

ఏజెన్సీలో ఏప్రిల్ 22న పార్టీ పుట్టినరోజును, మేడేను గుర్తింపజేస్తూ గూడెం, జర్రెల, కోరుకొండ ప్రాంతాలలో 150 పోస్టర్ల ద్వారా తెలియజేశారు. ఏప్రిల్ 22న గిల్లలబంద గ్రామంలో 50 మంది మిలిటెంట్లు, దళం యీ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఆదివాసీ రైతుకూలీ సంఘం అధ్యక్షుడు జెండానెగురవేసి పార్టీ ఆదివాసీ హక్కులకై ఎలా పోరాడుతున్నదీ మేడే ఆవశ్యకతను వివరించాడు. పాటలు, ఉపన్యాసాలతో సభ జరిగింది. మేడేని ప్రపంచ కార్మికదినంగా ప్రకటించాలని గూడెం మండలం కొత్తవాడ గ్రామం, కొన్ని ఏరియాల్లో పోస్టర్ల ద్వారా ప్రచారంచేసి కొత్తవాడలో జరిగిన సభలో 200 మంది స్త్రీ పురుషులు పాల్గొనగా గ్రామ సంఘం అధ్యక్షుడు ఎర్రజెండా నెగురవేసి ఎర్రజెండా ప్రాముఖ్యతను వివరించగా మహిళాకామ్రేడ్స్ చికాగో అమరుల గురించి ఉపన్యసించి మేడే పాటలు పాడిన తర్వాత సభ ముగిసింది.

1997 ఏప్రిల్‌లో పలాసలో రైతాంగం ఊరేగింపు జరుపుతున్న దృశ్యం

మే 1న విశాఖ ప్రాంతంలో ఎల్లవరం గెరిల్లాదళం ఏరియాలో సాంప్రదాయ నృత్యాలతో టీటుపిట్ట, గంగవరం గ్రామాల ప్రజలు 120 మందితో ధింసాలు, సాంప్రదాయిక వాయిద్యాలతో విప్లవగీతాలు పాడుతూ టీటుపిట్ట గ్రామం నుండి ఊరేగింపుగా వెళ్తూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్న యీ మేడే ఉత్సవాలు అర్ధరాత్రి లైట్లు, కాగడాల వెలుతురులో రెండు గంటలసేపు జరిగాయి. జెండాను ఎగురవేసి, మేడే ప్రాముఖ్యాన్ని వక్తలు వివరించగా చివరిగా ఇంటర్‌నేషనల్ గీతంతో ఉత్సవాలు ముగిసాయి.

## పార్లమెంటు ఎన్నికల బహిష్కరణ

ఎల్లవరం ఏరియాలో గత 16 సంవత్సరాలుగా ఎన్నికల బూటకత్వం గురించి ప్రజలకు ఆయా సందర్భాలలో విప్లవకార్యకర్తలు చేస్తున్న ప్రచారానికి తోడు ఆర్థిక, రాజకీయ పోరాటాలతో రాటుదేలుతున్న ప్రజానీకం తమకు తోచినరీతిలో ఎన్నికలను బహిష్కరించింది. పోలీసులు సంఘ నాయకులను తీసుకెళ్ళి పోలింగ్‌బూత్‌లను కాపాడుకోగా, మరోవైపు ఓట్లు వేయకుంటే రేషన్, నీటిపారుదల సౌకర్యాలు, కరెంటు, విద్య, వైద్య సౌకర్యాలను బంద్‌చేస్తామని పోలీసుల బెదిరింపులు, బహిరంగ ప్రచారాలతో భయపడి 30 గ్రామాలలో 10 శాతం మంది ఓట్లకు హాజరైనా అన్ని గుర్తులకూ కొందరు వేయగా, కొందరు వేయకుండానే మడతపెట్టి రాగా 60% పోలింగ్ జరిగిందని ప్రభుత్వం గప్పాలుకొట్టినా పేపర్లు 40% మాత్రమే పోల్ అయ్యాయని రాశాయి. కొన్ని గ్రామాల ప్రజలను, సంఘనాయకులకు అప్పగించి తిరిగి

అనుమానపడ్డ పోలీసులు వీళ్ళు మనముందే ఎన్నికల బహిష్కరణ ప్రచారం చేస్తారని తిరిగి జైల్లో పెట్టారు. ఎన్నికల బహిష్కరణ కోసం విస్తృతంగా పోస్టర్లతో ఆడియో, వీడియో క్యాసెట్లతో ప్రచారం జరిగింది. రెండు గ్రామాల్లో వీడియో క్యాసెట్లు ప్రదర్శిస్తే **700** మంది హాజరైనారు. సి.పి.ఐ. ఎన్నికల ప్రచార వాహనాలు వస్తే అడ్డుకుని తిరిగి పంపివేశారు. ఏ గ్రామాలలోకి కూడా ప్రచారకులు ప్రచారానికి ప్రజల్లోకి రాలేదు. ఈ విధంగా ప్రజలు తమ నిరసనను తెలియజేశారు.

### ఆయుధాలు, మందుగుండు స్వాధీనం

విశాఖజిల్లా అనంతగిరి మండలంలోని నిమ్మలపాడు, కర్కవలసలో చాలా గ్రామాలను నేలమట్టంచేసి ఆదివాసుల సహజ సంపదను కోట్లాది రూ॥ల విలువచేసే తెల్లరాయి (లైమ్‌స్టోన్)ని దోచుకెళ్ళడానికి మహారాష్ట్ర దోపిడీ ప్రభుత్వంచే అనుమతిపొందిన భారత బడా పారిశ్రామికవేత్త బిర్లాకు చెందిన మద్దిగరువు గోడాన్‌పై (నిల్వవుంచిన జెలటిన్ స్టిక్స్) అరకు రైతాంగ గెరిల్లాదళం నాయకత్వంలో ఏప్రిల్ **13** అర్ధరాత్రి మెరుపుదాడిచేసి **150** కిలోల జెలటిన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకుంది.

### ఊరేగింపులు, బంద్‌లు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న ఫాసిస్టు నిరగింధానికి వ్యతిరేకంగా పార్టీ యిచ్చిన పిలుపుమేరకు జూన్ **4,5** తేదీలలో బంద్‌కు సంబంధించి జి. మాడుగుల మండలంలో, చింతపల్లి మండలంలో పోస్టర్లు వేశారు. ఈ బంద్ సందర్భంగా విస్తృతంగా పోలీసు బలగాలు మోహరించినా, చింతపల్లి, పాడేరు, జి.మాడుగుల మండలాల్లో ప్రభుత్వ ఆఫీసులు, దుకాణాలు, హోటళ్ళు, బస్సులు, ప్రైవేటు వాహనాలు అన్నింటినీ ప్రజలు బంద్‌చేసి ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను తెలియజేశారు.

ఏజెన్సీలో జూన్ **4, 5** తేదీలలో **48** గంటలపాటు జరిగిన రాష్ట్రబంద్ పాడేరు, పెద్దబయలు, దుంబ్రిగూడ, అనంతగిరి, అరకు మండలాల్లో విజయవంతంగా జరిగింది. బంద్‌రోజు ఏజెన్సీ అంతా నిర్మానుష్యమై వ్యాపారసంస్థలు మూతపడినాయి. ప్రభుత్వ కార్యాలయాలకు ఉద్యోగులు హాజరుకాక మూతపడినాయి. రవాణా సౌకర్యాలు, ఆర్టీసి బస్సులు రెండురోజులు పూర్తిగా స్థంభించగా, వారాంతపు సరుకులు కూడా జరగక ప్రజలు కాలినడకనే అన్ని పనులు పూర్తిచేసుకున్నారు. బంద్‌ను విఫలంచేయడానికి పోలీసు యంత్రాంగం ఎంత ప్రయత్నించినా ప్రజలు పూర్తిగా బంద్‌ను పాటించగా అరకులోయకు వచ్చిన పర్యాటకులు హోటళ్ళు, సినిమాహాళ్ళు కూడా బందవడంతో కొద్దిగా ఇబ్బందులకు గురైనారు. ముందెన్నడూ లేని విధంగా మన్యం ప్రాంతంలో బంద్ జరిగింది.

### నిర్బంధం – ప్రతిఘటనా చర్యలు

మన్యం ప్రాంతంలో **1991** నిరగింధం నుండి ప్రజలు కోలుకుని తిరిగి సంఘాల్లో సంఘటితమవుతూ పోరాటాలలో ముందుంటున్నారు. గత సంవత్సరం జరిగిన కాఫీపోరాటం సందర్భంగా అపరాల గిట్టుబాటు ధరల కోసం జరిగిన పోరాటాల్లో విస్తృతంగా పాల్గొంటూన్నారు. ప్రజాపంచాయితీల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించడం పార్టీ నిర్వహించిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలవల్ల పార్టీ ప్రజలలో అభిమానాన్ని చూరగొంటున్నది. **1996-97**లో జరిగిన ఇన్‌ఫార్మర్స్ ఖతం కార్యక్రమం, ఆర్.వి. నగర్ ఫారెస్టు బిల్డింగ్ పేల్చివేత, దేవాదాయ స్థూపం కూల్చివేత, లంకపాకల కాఫీ, సల్ఫర్ యూనిట్ పేల్చివేత, భూస్వామి వీరన్నపడాల్ ఖతం వంటి కార్యక్రమాలలో ప్రజలు విస్తృతంగా పాల్గొనడంవల్ల మన్యం అంతా తిరిగి పూర్తి నిరగింధం కొనసాగుతుండగా వీటికితోడు లోకల్ పోలీసులు, ఏ.పి.ఎస్.పి., యాంటీ నక్సలైట్ దళాలు, స్పెషల్ కమెండో దళాలు అణచివేత కార్యక్రమంలో భాగం పంచుకున్నాయి. స్పెషల్ కమెండో దళాల్లోనివారు ప్రత్యేకంగా పార్టీని అణచడానికి ప్రత్యేక శిక్షణనిచ్చి **12** మందితో దళాన్ని ఏర్పర్చి ఏ.కె.-**47**, ఎస్.ఎల్.ఆర్.లు కేటాయించారు. సమాచారం అందగానే మోటార్ సైకిల్, హీరోహోండాలపై వచ్చి దాడిచేయడం, చలికాలాల్లో **15, 16** మంది బ్యాచ్‌లుగా కూంబింగ్‌చేయడం, దళం తిరిగే దారుల్లో మాటుగాయడం, అడవుల్లోని నీటిస్థలాల వద్ద దళం గురించి ఆరాతీయడం, రాత్రివేళల్లో గ్రామాల్లో ఎవరికీ అర్థంకాకుండా తిరగడం, మిలిటెంట్లను రాత్రివేళల్లో అరెస్టుచేయడం వంటివి చేస్తూ, ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే కాకుండా రెండు మూడు రోజుల తర్వాత అధిక బలగాలతో రావడం, పోలీసు స్టేషన్‌లపై దాడిచేస్తారనే భయంతో చిన్న క్యాంపులు ఎత్తివేసి పెద్ద పోలీసుస్టేషన్‌లతో కలిపి అధిక బలగాలను స్టేషన్‌లో వుంచి ఆరు సెంట్రీలు పెట్టుకోవడం, ఫ్లడ్‌లైట్లు ఏర్పర్చుకోవడం, తుపాకులను స్టేషన్‌లలో కాకుండా పోలీసుల యిండ్లలో వుంచడం, దళాన్ని నిర్మూలించడానికి ఇన్‌ఫార్మర్ వ్యవస్థను ఏర్పర్చుకుని మాస్టర్ల పేరుతో, కాఫీ కూలీల పేరుతో దళాన్ని గురించి ఆరాలుతీస్తున్నాడు.

భూస్వామి వీరన్నపడాల్‌ను చంపిన తరువాత ఆ సంఘటనలో పాల్గొన్నవారిని అరెస్టుచేయడం పేరుతో గ్రామాలపై పోలీసుదాడులు ఎక్కువైనాయి. మునగారిపల్లి గ్రామంపై దాడిచేసి ఆదివాసుల్ని అరెస్టుచేయగా ఎందుకు మమ్మల్ని అరెస్టుచేస్తున్నారంటూ స్త్రీలంతా **25** మంది సి.ఆర్.పి.ఎఫ్. పోలీసులపై పట్టుకున్నవారిని విడిపించడం కోసం రాళ్ళు మట్టిపెళ్ళలు, బురదమట్టి, పేడను ముఖాలపై విసిరి ప్రతిఘటించినా సిగ్గులేని పోలీసులు స్త్రీలు, పిల్లలు, ముసలివాళ్ళనే తేడా లేకుండా తుపాకీ మడమలతో గొడ్లను బాదినట్లు బాదినారు. మొదట ప్రతిఘటనలో ఉడాయించిన పోలీసులు రెండవసారి పొలాల్లోకి పోయిన ప్రజలను దొరికినవారిని దొరికినట్లుగా ఎనిమిదిమందిని అరెస్టుచేశారు. ఆ ఊరివాళ్ళను కాకుండా ఎల్లవరం, వంచుల, కొత్తూరు, కొండపల్లి గ్రామాల ప్రజలను **27** మందిని అరెస్టుచేశారు. వీరన్నపడాల్ ఆస్తుల స్వాధీనం పేరుతో ఆదివాసీల ఇండ్లలోని పాతబిందెల్ని, చెంబుగ్లాసులు, టేపరికార్డర్‌లు, డబుగిలను పోలీసులు పట్టుకుపోగా ఒక రైతు పోలీసులకు భయపడి ధాన్యం కొని యిచ్చాడు. వంచుల గ్రామంలో కూడా ప్రజల డబుగి రెండు వేల రూ॥లను పోలీసులు పట్టుకుపోగా యింకా అరెస్టుచేస్తారనే భయంతో పనుల కాలంలో పనులు కూడా ఒగ్గేసి రైతులు పారిపోతున్నారు. గిల్లలబంద గ్రామంలో రాత్రికి రాత్రే సంఘ నాయకుడు నాగేశ్వరరావును, మాజీ దళసభ్యుడ్ని అరెస్టుచేసి ఆ ఊరిలో వేటకు ఉపయోగించి కేపుతుపాకులను కూడా పోలీసులు పట్టుకుపోయారు.

విశాఖజిల్లా అనంతగిరి మండంలోని ఓలాసి, నిమ్మలపాడు దగ్గరలో గల మద్దిగరువు వద్ద గల బిర్లా పెర్కులస్ గోడాన్‌పై అరకు రైతాంగ గెరిల్లాదళం దాడిచేసి **150** కిలోల జెలటిన్ స్టిక్స్ స్వాధీనంచేసుకోవడంతో పేలుడుపదార్థాల ఆచూకీపేర జిల్లా స్పెషల్ బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. సత్యానారాయణ నాయకత్వంలో నాలుగు స్పెషల్‌బ్యాచ్‌లు అనంతగిరి, అరకు మండలాల్లోని

డొక్కాపుట్టు, పెనాంతి, డాలిమ్‌పుట్టు, మెట్టుపాడు గ్రామాలకు సత్యనారాయణ, స్థానిక మరియు సి.ఆర్.పి.ఎఫ్. పోలీసులు వచ్చి మీ అన్నలు జెలటిన్ బాక్స్ ఎక్కడ పాతిపెట్టారంటూ ప్రజలను చితకబాది, కల్లు, బియ్యం బలవంతంగా లాక్కుని కొందరు చేతులను వెనకకు మడిచికట్టి పరుగెత్తమంటూ, చెప్పండ్రా ఎక్కడ దాచిపెట్టారంటూ కొండలన్నీ ఎక్కించి తీవ్ర చిత్రహింసలు పెట్టి వదిలారు.

నిమ్మలపాడు, ఓలాసి, పినకోట, పెద్దకోట, జలాడ, కివారాల, కుంబుడ్డి, రాళ్ళగరువు, పైనంపాడు, వెంగడా, మజ్జివలస, బూర్జ, బస్కీ, గుమ్మ తదితర ప్రాంతాలలో తీవ్ర గాలింపుచర్యలు చేపట్టి ప్రజలను హింసిస్తూ జిల్లా సూపరింటెండెంట్ రాజీవ్‌రతన్ పేలుడు పదార్థాలు పట్టుకెళ్ళినవారి ఆచూకీ తెలిపితే తగిన బహుమతి యిస్తానని చెప్పినవారికి తగిన రక్షణ కల్పిస్తామంటూ ప్రజలను మధ్యపెట్టి అనంతగిరి, అరకు మండలాల్లో బిర్లా పెర్కులస్ మైన్ వ్యతిరేక కమిటీలు పెట్టుకుని ముందుకు సాగుతున్న ప్రజలను, అరకు గెరిల్లాదళాలను మట్టుబెట్టాలని తీవ్రంగా గాలింపుచర్యలు జరుపుతూ అరాచకాలను సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

తూర్పుగోదావరి ఏజెన్సీ ప్రాంతాలలో పారామిలిటరీ వచ్చివెళ్ళేది కానీ, యిపుడు రెండు సి.ఆర్.పి.ఎఫ్. కంపెనీలు జెడ్డంగి, రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం పోలీస్‌స్టేషన్ల దగ్గర పర్మినెంటుగా వుంచడంతో ప్రతి పోలీసు స్టేషన్‌లో 80 మంది పోలీసు బలగాలు వుంటుండగా ఏరియా మొత్తంమీద కూంబింగ్ చేయడానికి అనుకూలంగా సి.ఆర్.పి.ఎఫ్. బలగాలను 8 టీమ్‌లుగా విభజించి 4 టీమ్‌లను స్టేషన్ రక్షణకు, రిజర్వు బలగాలుగా వాడుతూ, మరో నాలుగు టీమ్‌లు, మూడు యాంటీ నక్సలైట్ స్క్వాడ్ పార్టీలు, డి.ఎస్.పి. నేతృత్వంలో కూంబింగ్ చేయాలనే ప్లాను వేసుకుని దళ కదలికలు తెలిసినవెంటనే కూంబింగ్స్ చేస్తున్నాయి. మల్లవరం దగ్గర దళం ఉందని తెలిసి దాదాపు ఆరు బ్యాచ్‌లు పరిసర గ్రామాలన్నీ ఏకకాలంలో తిరుగుతూ వై.రామవరం నుండి దుశ్చర్తిమీదుగా అడ్డతీగలకు 80 మంది కూంబింగ్ ఆపరేషన్ చేశారు. ఏరియాలో ప్రతిరోజూ రాత్రి వాహనాలపై తిరగడం చేస్తున్నారు. రాయిపల్లి ఆంబుష్ అనంతరం తెల్లవారే ఏరియా మొత్తంగా పది బ్యాచ్‌లు యిద్దరు డి.ఎస్.పి.ల నాయకత్వంలో సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.ఎస్.ఎఫ్., ఏ.ఎన్.ఎస్. పోలీసులు కలిసి తిరగ్గా ఆంబుష్ భయంతో ఎస్.పి. కూడా బస్సులోనే వచ్చాడు. ఎస్.పి. ఆదేశాల మేరకు యిప్పుడు వాహనాలు తారురోడ్డుపై తిరగడంలేదు. రాత్రి మాత్రమే వాహనాలు వాడుతూ తమ కదలికలను తగ్గించుకుని అర్ధరాత్రి రాయిపల్లిలో దళసభ్యుడి కుటుంబంపై దాడిచేసి చిత్రహింసలకు గురిచేశారు. పలకజీడిలో ఈపూరి తమ్మారావుని ఖతంచేసిన తర్వాత ఒక మిలిటెంట్‌ని అరెస్టుచేసి 15 రోజులు నిరగింధించి మాజీనక్సలైట్‌ను కాల్చివేస్తామని బెదిరించారు. రాయిపల్లి సంఘటన తర్వాత మాజీలను మధ్యలో వుంచుకుని కాలినడకన పెట్రోలింగ్‌కు వచ్చి వేటగాళ్ళ కేపుతుపాకుల శబ్దం విని పారిపోయాడు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రజలపై, పార్టీపై అమలుజరుపుతున్న ఫాసిస్టు చర్యలు రోజురోజుకూ పెరిగిపోతూ అక్రమ అరెస్టులు చేయడం, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో సాధారణ సానుభూతి పరుల నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకు చంపడం, ప్రజా గాయకుడు గద్దర్‌పై హత్యాయత్నాలకు నిరసనగా ఏప్రిల్ 11న గూడెం మండలం సీలేరు అటవీశాఖ ఆఫీసును తగులబెట్టారు.

కొడిసింగి గ్రామంలో వీరన్నపడాల్ ఖతంలో పాల్గొన్నారన్న సాకుతో ప్రజల్ని గూడెం పోలీసులు అరెస్టుచేసి చాకిరీ చేయించు కుంటున్నారు. వారందరినీ విడుదల చేయాలని, అక్రమ అరెస్టులు ఆపాలని, ఏరియా రాజకీయ నాయకులు పట్టించుకోవాలని డిమాండు చేస్తూ మే 17న గూడెం మండలం లంకపాకల్లోని కాఫీపల్పర్ యూనిట్‌ని ప్రజలు పేల్చివేశారు.

మన పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ దామోదర్‌రెడ్డి (సంజీవ్) మరో ఆరుగురు సభ్యుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా గూడెం మండలం ఆర్.వి. నగర్‌లో ఫారెస్టు గెస్టుహౌస్‌ను ప్రజలు పేల్చివేశారు.

1992లో కె.వి.ఎస్. సుబాగిరావును పార్టీ నాయకత్వంలో ప్రజలు చంపిన తర్వాత శరభన్నపాలెంలోని పాఠశాల భవనాన్ని పోలీసుక్యాంపుగా మార్చడంతో చుట్టుప్రక్కల గ్రామాల పోలీసు మూకల ఆగడాలతో విసిగిపోయి, పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు స్టేషన్‌లపై దాడిచేస్తుండడంతో భయపడి క్యాంపును ఎత్తివేసిన తర్వాత 1997 ఏప్రిల్ 21న ప్రజలు స్థానిక హైస్కూలు విద్యార్థులు కలిసి ఆ భవనాన్ని పేల్చివేశారు. ❑

# ప్రభుత్వం మెడలువంచి తమ డిమాండ్లను సాధించుకున్న రైతాంగం

**కూలీరేట్ల పోరాటాలు**

భవనాసి ఏరియాలో గ్రామగ్రామాన తునికాకు కూలీరేట్ల పెంపులదకు పోరాటకమిటీలు ఏర్పాటుచేసుకుని పోరాటానికి సంసిద్ధమైనారు. కాంట్రాక్టర్ల దోపిడీ గురించి అర్థంచేసుకోకుండా తునికాకు తెంపడానికి కొందరు సిద్ధంకాగా పోరాటకమిటీ వారిని పనుల నుండి విరమింపజేసింది. నిజం తెలుసుకున్న కూలీలు ఆకు తెంపడం బంద్‌పెట్టడంవల్ల శివపురం, బైర్లూటిరేంజ్‌ల కాంట్రాక్టర్లు దిగివచ్చి రేట్లు పెంచడానికి ఒప్పుకున్నారు. ఇంటిపాలంకు గత సంIIలో వున్న రేటు 54 రూIIల నుండి 57 రూIIలు, నిద్ర పాలంకు గతంలో వున్న రేటు 59 రూIIల నుండి 62 రూIIలకు పెంచుకున్నారు.

బైర్లూటి రేంజిలో అడవి నుండి బాడుగ తీసుకువచ్చే ఎద్దులబండ్లకు బాడుగరేట్లు 150 నుండి 250 రూIIలకు పెంచుకున్నారు. గుమాస్తాలు 4,000 రూIIల నుండి 4,500 రూIIలకు పెంచుకున్నారు. రెండు రేంజిలలో తునికాకు రేంజికమిటీలు ఏడుగురితో పెట్టుకున్నారు.

చెంచు ఆదివాసులు 100 కట్టలకు 80 నుండి 90 రూIIలకు పెంచుకున్నారు.

వరదరాజస్వామి ప్రాజెక్టు పంటకాలువల్లో 350 మంది కూలీలు మే నెల మండుటెండల్లో కూడా పనిచేస్తూ ప్రతి రోజూ 8 గంటల నుండి 5 గంటల వరకు పనిచేస్తూ పది కిలోమీటర్లు నడిచిపోయి తిరిగినడిచిరావడంవల్ల బాగా రాత్రి అయిపోయి యింటిదగ్గర తిట్లు తినేవారు. ఎంత పనిచేసినా సరిగా చెయ్యలేదంటూ కాంట్రాక్టర్లు తిడుతూ చిన్నపిల్లలకు బిస్కెట్లు, టీల ఆశచూపి ఎక్కువ పని

చేయించుకుంటూ చిన్నపిల్లలే నయం అని ఎక్కువమంది పిల్లల్ని కూలీలుగా తీసుకునేవారు. మహిళలకు తక్కువ కూలీ కాబట్టి ఎక్కువమందిని పిలిచేవారు. కాంట్రాక్టర్ల దోపిడీని గ్రహించిన కూలీలు రైతుకూలీ సంఘంకు ఫిర్యాదుచేసి సంఘం ఆధ్వర్యంలో కూలీరేట్లను పెంచుకున్నారు. మగవారికి 45 రూ॥ల నుండి 55 రూ॥లకు, స్త్రీలకు 35 రూ॥ల నుండి 45 రూ॥లకు, పిల్లలకు 25 నుండి 45 రూ॥లకు పెంచుకుని పనిగంటలు 10 నుండి 8 గంటలకు తగ్గించుకుని దూరం నుండి వచ్చే కూలీలను ట్రాక్టర్ల, టిప్పర్ల ద్వారా తీసుకువచ్చి, విడిచిపెట్టాలనే డిమాండ్లను సాధించుకున్నారు.

బానకచెర్ల గ్రామంలో 200 మంది కూలీలు 40 మంది వర్కర్లు రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో కూలీరేట్లు మగవాళ్ళకు రోజుకూలీ 60 నుండి 70 రూ॥లకు, స్త్రీలకు 40 నుండి 50 రూ॥లకు, వర్కర్లకు 1,500 నుండి 1,800 రూ॥లకు పెంచుకున్నారు.

## గిట్టుబాటు ధరలకై పోరాటం

## గుంటూరుజిల్లా

పల్నాటి ప్రాంతంలో ప్రత్తి, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలకై వేలాదిమంది రైతాంగం 'గిట్టుబాటు ధరల పోరాటకమిటీ' నాయకత్వంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, దోపిడీవర్గాల అనుకూల విధానాలను బహిర్గతపరుస్తూ కరపత్రాలు, పోస్టర్లతో, జీపు, లారీలలో నినాదాలు చేస్తూ, ప్రతిరోజు గ్రామంలోని గుడి మైకులలో పోరాట కార్యక్రమాలను ప్రచారంచేశారు. జనవరి 6న వివిధ మండల కార్యాలయాల ముందు వెయ్యిమందికి పైగా ధర్నాచేసి అధికారులను నిలదీశారు. 1997 జనవరి 17న దాచేపల్లి, బెల్లంకొండ, పిడుగు రాళ్ళు, దుర్గి మండలాల్లో వందలాదిమంది రైతాంగం రాస్తారోకో చేస్తూ రోడ్డుకు అడ్డంగా బండరాళ్ళు పెట్టారు. దాచేపల్లిలో 700 మంది వాహనాలను నిలిపి, ఉద్యమంలో పాల్గొంటున్న రైతాంగాన్ని సమీకరిస్తూ పిడుగురాళ్ళలో బహిరంగసభ నిర్వహించారు. 7000 మందికి పైగా రైతాంగం బహిరంగసభలో పాల్గొని, ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని, ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను, పద్ధతులను నిరసిస్తూ వక్తలు ప్రసంగించారు. ఫిబ్రవరి 1న బంద్ జరపాలని కోరుతూ రైతాంగానికి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1న ఉద్యమప్రాంతం అంతటా, జిల్లాలోని వివిధ ప్రాంతాలలోనూ వేలాదిగా రైతాంగం బంద్‌లో పాల్గొన్నారు. పెరుగుతున్న రైతాంగ ఉద్యమాన్ని బలహీనపర్చడానికి టి.డి.పి. రైతాంగ సమస్యలను పరిష్కరించే నిమిత్తమై స్టీరింగ్‌కమిటీని నిర్మిస్తున్నామని ప్రకటిస్తూ, రైతాంగ ఉద్యమంలో తీవ్రవాదులు పాల్గొంటున్నారని, వారి మాటలను రైతాంగం విశ్వసించవద్దని, రైతుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం సత్వర చర్య తీసుకుంటుందని మంత్రి కోడెల శివప్రసాద్ ప్రకటించాడు. ఫిబ్రవరి 17న దాచేపల్లి మండలంలో నిరవధిక రాస్తారోకోలో రైతాంగం పాల్గొని ఆర్డీవో హామీ యివ్వాలని డిమాండు చేయగా, ఎమ్మార్వో త్వరలో ఆర్డీవోను పిలిపిస్తానని రైతాంగ ఉద్యమ నాయకత్వంలో మాట్లాడే ఏర్పాటు చేస్తానని ప్రకటించడంతో రైతాంగం వాహనాలను వదిలివేశారు. ఆర్డీవో సమస్య పరిష్కారంలో తన నిస్సహాయతను వ్యక్తంచేయగా మార్చి 5న 'ఛలో కలెక్టరేట్'కి పిలుపుయిచ్చారు. ఈ పిలుపునందుకుని 3,000 మంది రైతాంగం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాచేసి కలెక్టర్‌ను నిలదీశారు. మొత్తం రెండు నెలలు పోరాటంలో రైతాంగం పాల్గొనడం ద్వారా ప్రభుత్వం మరియు బూర్జువా రాజకీయ పార్టీల దోపిడీ స్వభావాన్ని రైతాంగం గుర్తించారు. ఈ గిట్టుబాటు ధరల కోసం చేసిన పోరాటం జరుగుతున్నప్పుడు విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా, ఉద్యమాన్ని సమీక్షిస్తూ ఆరుసార్లు కరపత్రాలు వేయడం జరిగింది.

## అటవీశాఖపై తిరగబడ్డ ప్రజలు

ప్రతి సంవత్సరం తరూర్ తిరునాళ్ళకు పోయేవాళ్ళు ఫారెస్టువాళ్ళకు వేలాది రూ॥లు చెల్లించి కర్రను తీసుకుపోయి అమ్ముకునేవారు. అయితే యీ సం॥ ఫారెస్టు డిపార్టుమెంటువాళ్ళు రైతాంగానికి కావలసిన సామానును తరూరు తిరునాళ్ళకు తీసుకుపోనీయకుండా ఫారెస్టువాళ్ళు నాలుగు జిల్లాల నుండి ఫోర్స్‌ను పిలిపించి గ్రామాలమీదికి లారీలల్లో, జీపుల్లో, వానుల్లో పోయి కర్రను తీసుకుని ప్రజలు ఎంత బ్రతిమాలినా తన్నుకుంటూ, తిట్టుకుంటూ నైనా బలవంతంగా కర్రను గుంజుకున్నారు. తిరునాళ్ళకు పోయే అన్ని దారుల్లో బలగాలను దింపి కొన్ని నెలల తరబడి కష్టపడి సేకరించు కున్న కర్రను పట్టుకోవడం వలన కూలీలు, పేదరైతాంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. ఫారెస్టు అధికార్ల దోపిడీ, దౌర్జన్యాలను తిప్పికొట్టి వడ్లరామాపురం ప్రజలు అందరూ కలిసి రేంజర్‌ను, డిప్యూటీ ఫారెస్టు ఆఫీసర్‌ను గ్రామంలోకి పిలిపించి మాట్లాడినారు. కానీ ఫారెస్టువాళ్ళు పోనీయం అన్నారు. వారి బెదిరింపులకు భయపడక మేము ఖచ్చితంగా పోతాము అని ఊరుమ్మడిగా కలిసి డబుగిలు చెల్లించకుండా 3,500 తడకం ఎడ్లబండ్లు ఇతర సామాను తీసుకుపోయి అమ్ముకున్నారు. ముసలిమడుగు ప్రజలు కూడా 200 బండ్ల కర్రను తీసుకుపోయి అమ్ముకున్నారు. ప్రజల ఐక్యతను చవిచూసిన అధికార్లు వెనక్కి తగ్గాల్సివచ్చింది.

## కర్నూలు జిల్లా

## ప్రజావ్యతిరేకులకు శిక్షలు

నల్లమల ఫారెస్టు డివిజన్ ఆత్మకూరు ప్రాంత ఏరియాలో 1994 ఏప్రిల్ 1వతేదీ రాత్రి వేంపెంట గ్రామానికి వస్తున్న బస్సులో అగ్రకుల అహంకారంతో లంపెన్‌గా తిరుగుతూ, తాగుతూ వుండే విష్ణువర్ధన్ రెడ్డి, బోయిరెడ్డి వెంకటరెడ్డిలు స్టేజికాని దగ్గర బస్సు ఆపి బస్సెక్కి కండక్టరును టిక్కెట్టు తీసుకోము అని హెచ్చరించగా కండక్టరు గంటసేపు బస్సు ఆపివేశాడు. బస్సులో వున్న ఏసన్న మీరు టిక్కెట్ తీసుకోండి లేదా బస్సు దిగి వెళ్ళిపోండని అన్నందుకు 'మాల నా కొడకా మాకే చెబుతావా' అని చెప్పులతో యిష్టంవచ్చినట్లు కొట్టారు.

సంఘం పంచాయితీకి పిలిపించగా 'మా అన్న చంద్రశేఖర్‌రెడ్డి లేడు' తరువాత వస్తాం అంటూ ఐదు రోజులు గడిపారు. తరువాత ఏసన్నను తిట్టి, కొట్టినారు కూడా. ముఠా నాయకుడు నెమలి చంద్రశేఖర్‌రెడ్డి అతని అనుచరులు దౌర్జన్యాలను ఖండించాలంటూ పోస్టర్లు వేయగా చంద్రశేఖర్‌రెడ్డి వాడి అనుచరులు బాంబులు, కట్టెలు, కత్తులు, తాళ్ళతో సంఘం వారి యిండ్లపై దాడిచేసి తన్నుకుంటూ, దొరికినవాళ్ళను దొరికినట్లు కొట్టుకుంటూ తీసుకుపోయి పోలీసులకు అప్పజెప్పినారు. దొరకనివాళ్ళ బంధువుల యిండ్లకు ట్రాక్టర్లలో వెళ్ళి వాళ్ళ భార్యలను తీసుకువచ్చి బెదిరించి పొలం పనులకు పోకుండా చేసి వాళ్ళ పశువులను కూడా పోలీసులకు అప్పగించారు. కొందరు కోర్టుకు పోయి లొంగిపోదాం అని వెళితే కోర్టుదగ్గర కూడా అతని అనుచరులు అడ్డగించి పోలీసులకు ..... చంద్రశేఖర్‌రెడ్డి యింటిముందు 50 మంది దాకా కాపలా

**బానకచెర్లలో భూస్వాముల పట్టాభూములను రైతాంగం ఆక్రమించుకున్న పిదప భూస్వాములు సాగుచేయ సిద్ధపడగా అడ్డుకుంటున్న మహిళా రైతాంగం**

వుండేవాళ్ళు. సంఘాన్ని లేకుండా చేయాలని దళం తనపై ఏ క్షణంలోదాడిచేసినా ప్రతిఘటించడానికి తుపాకులు కొనడానికి చందాలు వసూలుచేసి ఆత్మకూరు ముఠా నాయకుడు కేధార్‌నాధ్ రెడ్డితో కలిసి మొత్తం సంఘాన్ని, దళాన్ని చంపాలని తుపాకుల లైసెన్స్‌ల కోసం కోట్ల విజయభాస్కర్‌రెడ్డితో పైరవీలు చేయించాడు. సంఘ నాయకులను చంపడానికి ప్రయత్నించాడు. పోలీసు ఔట్‌పోస్టు కూడా పెట్టించాడు. ఇన్ని చేసినా కూడా సంఘంగానీ, ప్రజలుకానీ భయపడకుండా సంఘ నాయకత్వంలో గ్రామంలో అన్ని కులాలకు చెందిన పేదప్రజలు దేవునిమాన్యం, శివాయిజమా భూముల్ని ఆక్రమించుకోవడానికి దాదాపు **500** మంది నిరుపేద ప్రజలు ఎర్రజెండాలు పట్టుకుని పెద్ద ఊరేగింపుగా పోలీసు ఔట్‌పోస్ట్ వున్నా అదరక, బెదరక 'దున్నేవానికే భూమి కావాలి' అనే నినాదాలతో గ్రామం మొత్తం తిరిగి **140** ఎకరాల భూములలో ఎర్రజెండాలు పాతి ఆక్రమించుకున్నారు. దీంతో తమ ఆటలు సాగలేదని అనుకున్న చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలముందు లొంగిపోయి 'నా బ్రతుకు నేను బ్రతుకుతాను, నన్ను వదిలేయండి, నేను సంఘంమీద దాడి చేయడానికి ప్రధాన బాధ్యుడినని, యికనుండి ఏ రాజకీయాలల్లో పాల్గొననని, **28** మందిమీద వున్న కేసులు ఎత్తివేయిస్తానని, మూడు నెలల్లో జైలులో వున్నవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తానని, **30** వేలు యిస్తానని' గ్రామసెంటర్‌లో **600** మంది ప్రజల ముందు బహిరంగంగా తప్పులు ఒప్పుకున్నాడు.

బానకచెర్ల గ్రామంలో మన సంఘం పెట్టినప్పటి నుండి సంఘ కార్యకలాపాలను వ్యతిరేకిస్తూ, డీలర్లను బెదిరించి కార్డు లేకుండానే మూటలు మూటలు బియ్యాన్ని పదేసి కిలోల చక్కెర తీసుకుపోవడం, సంఘంపేరు చెప్పి ఎమ్మార్వో ఆఫీసులో లోన్లు యిప్పించుకోవడం, పనులు చేయించుకోవడం సంఘం చూసి నిలదీసి బియ్యం, చక్కెరను బంద్‌పెట్టించగా యిదే సాకుగా గ్రామ పెత్తందారులను, భూస్వాములను కూడగట్టి భద్రయ్య సంఘంమీద దాడిచేసి, సంఘంవాళ్ళను తిట్టడం చేయగా ఎంత చెప్పినా వినకపోయే సరికి సంఘం పెత్తందారీ భద్రయ్యకు దేహశుద్ధిచేసి తప్పులను ఒప్పించి హెచ్చరించారు.

## గుంటూరుజిల్లా

దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో దళితులు, గిరిజన రైతుకూలీలు **1997** మార్చి నెలలో సంఘం నాయకత్వంలో పోరాడి భూస్వాముల నుండి దేవునిమాన్యం భూములను స్వాధీనం చేసుకోగా, పెత్తనం దెబగితిందన్న కక్షతో ఆ గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, హనిమిరెడ్డి నాయకత్వంలో **200** మంది ప్రజలపై దాడిచేసి ఎర్రజెండా దిమ్మెను పగులగొట్టగా యీ చర్యను నిరసిస్తూ **1000** మంది ప్రజలు దాచేపల్లిలో ఊరేగింపు చేసి దాడికి నాయకత్వం వహించిన భూస్వాములను ప్రజాపంచాయితీలో క్షమాపణ చెప్పించి దేహశుద్ధిచేసి దాడిలో నష్టపోయిన ప్రజలకు **36,000** రూ॥లను, జెండాదిమ్మెకు **8,000** రూ॥ల నష్టపరిహారాన్ని వసూలుచేశారు.

**1996** నవంబరులో బెల్లంకొండ మండలం నందిరాజుపాలెం గ్రామంలో పెత్తందారు పేర్రెడ్డి తన ట్రాక్టర్‌పై పనిచేస్తూ ప్రమాదవశాత్తు కాలిరిగిన వెంకయ్యకు నష్టపరిహారం యిస్తానని ప్రజాపంచాయితీలో అంగీకరించి తరువాత గ్రామ పెత్తందార్లతో కుమ్మక్కయి పంచాయితీ తీర్పును వ్యతిరేకించగా ప్రజలు సంఘం నాయకత్వంలో పేర్రెడ్డిని నిలదీసి నష్టపరిహారం యిప్పించారు. ఇదే గ్రామంలో గత సం॥ పోరాడి మాన్యంభూమిని స్వాధీనం చేసుకోగా ఆ గ్రామంలోని పెత్తందారు లక్ష్మయ్య నాయకత్వంలో పేదలు ఆక్రమించిన భూమిని తిరిగి ఆక్రమించుకోగా, ప్రజలు తిరిగి ఆక్రమించుకున్నాక ఆ భూములకు నీళ్ళు రానీయకుండా అడ్డుకుని, చింతల శ్రీను అనే గూండాను ప్రోత్సహించి సంఘం నాయకత్వంపై దాడిచేయించగా ప్రజలు విసిగిపోయి ప్రజాపంచాయితీలో వాడిచే క్షమాపణలు చెప్పించారు.

**1996** నవంబరులో బెల్లంకొండ మండలం చిట్యాల గ్రామంలో వడ్డీ వ్యాపారి పొట్ల నారాయణ తప్పుడు లెక్కలతో పేదరైతు కోర్యా నాయక్ యింటిపై దాడిచేసి క్వింటా మిరపకాయలను, ఒక కోడెదూడను స్వాధీనం చేసుకుని కోర్టులో దావా వేయగా ప్రజా పంచాయితీలో సంఘం దేహశుద్ధిచేసి క్షమాపణ చెప్పించింది.

**1996** డిసెంబరులో బెల్లంకొండ చిట్యాల గ్రామంలో ముఠా నాయకుడిగా వున్న భూక్యా సైదులు తన పొలం దగ్గర మువ్వా కాటమరాజుతో వున్న గొడవను మనసులో వుంచుకుని కక్షసాధింపుగా తన ఎద్దులను కాటమరాజు పొలంలోకి వదలగా కాటమరాజు పంట నష్టపోయి సంఘం దృష్టికి తేగా సంఘం సైదులును పిలిపించి మాట్లాడగా బరిసెతో తిరగబడినాడు. వీడి చర్యను గ్రహించిన ప్రజలు దేహశుద్ధిచేసి ప్రజాపంచాయితీలో తప్పులు ఒప్పించారు.

## వివిధ సమస్యలపై నడుంబిగించిన రైతాంగం

**1996** డిసెంబరులో దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో **30** మంది రైతుకూలీలు సంఘం నాయకత్వంలో **1-30** సెంట్ల భూమిని మాజీ ఎమ్మెల్యే మందపాటి నాగిరెడ్డి నుంచి స్వాధీనం చేసుకుని పంచుకున్నారు. అదే గ్రామంలోని పోరంబోకు భూమిని సున్నంక్వారీలో పనిచేస్తున్న కార్మికులు స్వాధీనం చేసుకుని పంచుకున్నారు.

**1996** డిసెంబరులో దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామంలో ప్రభుత్వం కృష్ణానదిలోని ఇసుకను కాంట్రాక్టర్లకు వేలం యివ్వగా ప్రజలు సంఘం నాయకత్వంలో పోరాడి ఇసుక పాటలను స్వాధీనం చేసుకున్నారు.

**1997** ఫిబ్రవరిలో దాచేపల్లి మండలం అగ్రహారం గ్రామంలో

పెత్తందార్ల మధ్య ముఠా తగాదాల కారణంగా కాయిదా పాటలు ఆగిపోగా గ్రామప్రజలు డిమాండుమేరకు సంఘం నాయకత్వంలో పాటలు నిర్వహించి **16** మంది గల కమిటీని ఏర్పర్చి **1,20,000** రూ॥లను స్వాధీనం చేసుకుని ఆ గ్రామంలోని ప్రధాన సమస్యగా వున్న చెరువు త్రవ్వకానికి ఆ డబుగిను ఉపయోగించారు.

వెలుగొండ దళం ఏరియాలో తీగలపెంట గ్రామానికి మంచినీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు సంఘం నాయకత్వంలో గ్రామ ప్రెసిడెంటును గ్రామంలో బోరింగు వేయాలని డిమాండుచేయగా గ్రామానికి రోడ్డువస్తేకాని బోరు వేయించను అనడంతో రోజ్‌గార్ నిధులను యివ్వాలని ప్రజలు పట్టుబట్టగా అంగీకరించాడు. **19,000** రూ॥లతో రోడ్డు సాధ్యంకాదని ప్రక్క గ్రామంలో చెరువుకట్ట వేయిస్తున్న కాంట్రాక్టర్‌ను డిమాండుచేసి **3,500** రూ॥లు డీజిల్ ఖర్చులు యిచ్చి ప్లొక్లెయిన్‌తో రోడ్డు పూర్తిచేయించుకుని విజయం సాధించారు. అలాగే మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతున్నారు.

### బంద్‌లు, ఊరేగింపులు

### కర్నూలు జిల్లా :

కా॥ గద్దర్‌పై నరహంతక గ్రేహౌండ్స్ పోలీసులు జరిపిన కాల్పులకు నిరసనగా మన పార్టీ యిచ్చిన రాష్ట్రబంద్ సందర్భంగా ఆత్మకూరు ఏరియాలో రైతుకూలీ సంఘం కాల్పులను నిరసిస్తూ ఆత్మకూరు, వెలుగోడు, వేంపెంట, వడ్లరామాపురం, నల్లకాల్వలలో బంద్‌ను విజయవంతం చేయాలని పోస్టర్లను వేసింది. బంద్‌ను పాటించటానికి ఆత్మకూరు పట్టణానికి అనేకమంది ప్రజలు కదలివచ్చి ప్రశాంతంగా బంద్‌చేయిస్తుంటే, విఫలం చేయడానికి సి.ఐ. నారాయణ, ఏ.ఎస్.పి. వినాయక ప్రభాకర్ ఆప్టే, ఎస్.ఐ.లు కలిసి **144**వ సెక్షన్ విధించి పట్టణానికి వచ్చే దారుల్లో భారీ బందోబస్తు ఏర్పాటుచేయగా అడ్డంకులను ఛేదించుకుని గద్దర్‌పై జరిగిన కాల్పులను ఖండిస్తూ, చంద్రబాబు విధానాలను నిరసిస్తూ నినాదాలు చేస్తూ బంద్‌కు సహకరించాలని కోరుతుండగా బంద్‌ను ఎలాగైనా విఫలం చేయాలని, మూసివేసిన షాపులను తెరుస్తూ రోడ్డుపై నిలబడిన కార్యకర్తలను బెదిరించగా ఎవ్వరూ బెదరకపోయేసరికి ఆత్మకూరులో **60** మందిని, పాములపాడులో **70** మందిని రైతుకూలీసంఘంవాళ్ళను, మహిళాసంఘంవాళ్ళను, సానుభూతి పరులను అరెస్టుచేసి రోజంతా అన్నం లేకుండా జైలుకి పంపిస్తానని బెదిరించగా 'ఏ కేసుపెట్టి జైలుకు పంపిస్తావు' అంటూ తిరిగి ప్రశ్నించి స్టేషన్‌లోనే జె.ఎన్.ఎమ్. పాటలు పాడుతుండగా బెంబేలెత్తిన ఎస్.ఐ. వెంటనే అన్నం వండించి పెట్టిస్తాం అంటూ వదిలిపెట్టగా గుంపులు గుంపులుగా విడిపోయి బంద్‌ను విజయవంతం చేశారు.

నిత్యావసర వస్తువుల అధిక ధరలకు, ప్రతి రోజు బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా జూన్ **4, 5** తేదీలలో పార్టీ యిచ్చిన **48** గంటల బంద్‌ను విజయవంతం చేయడానికి ఏరియా అంతటా పోస్టర్లు, బస్సులపై రైటింగ్ చేశారు. వేంపెంట, బానకచెర్ల, వడ్లరామాపురం, ఎర్రమఠంలలో పూర్తి బంద్ జరిగింది. ఈ గ్రామాలలో కాగడాల ప్రదర్శన, ఊరేగింపు తీశారు. కర్నూల్ నుండి గుంటూరు, ఆత్మకూరు నుండి నంద్యాల వెళ్ళే రూట్లలో బ్రిడ్జిల దగ్గర బాంబులు పెట్టినట్లుగా మన్ను, వైర్, రాళ్ళు పోసి టైర్ పెట్టడం వల్ల నాలుగు గంటలు వాహనాలు ఆగిపోయాయి. ఎర్రగూడూరు బ్రిడ్జి దగ్గర పెట్టినా కూడా రెండు జీపులలో పోలీసులు, ఏ.ఎస్.పి. వినాయక్ ప్రభాకర్ ఆప్టే వచ్చి తీసివేశారు. ఆత్మకూరు ఏరియా అంతటా గ్రామాలలోకి రెండురోజులు బస్సులు పూర్తిగా బంద్ అయినాయి. కర్నూల్, నంద్యాల, ఆత్మకూర్ రూట్లలో పోలీసు బందోబస్తు పెట్టారు.

### అనంతపురం జిల్లా

జూన్ **4, 5** తేదీలలో పార్టీ యిచ్చిన పిలుపుమేరకు రామగిరి దళం ఏరియాలో బాలేపాళెం, కోనాపురం, తల్లిమడుగుల, ముత్తం కుంట్ల, మాదాపురం, గాదికుంట గ్రామాల్లో ఊరేగింపులు తీశారు. పెన్న అహోబిలం ఏరియాలో పందికుంటలో **100** మందితో మీటింగ్ జరిగింది. పెనకచర్లలో ప్రక్క గ్రామాల నుండి వచ్చిన **100** మందితో సాయుధ ప్రదర్శన జరిపారు. కలగళ్ళులో ఊరేగింపు తీసి చంద్రబాబు దిష్టిబొమ్మను కాల్చారు. ఎర్రగుంట్లలో తెరిచిన బ్రాందీ షాపును **70** మంది ధ్వంసంచేసి రోడ్డుపై బంద్ నిర్వహించారు. MPR డ్యామ్‌లో, చెలుగుప్పలో బ్రాందీషాపును ధ్వంసంచేసి బంద్‌ను పాటించారు. రామగిరిదళం ఏరియాలో భానుకోట దగ్గరున్న మైక్రోవేవ్ స్టేషన్‌ను, గెస్టుహౌస్‌ను, పేరూర్‌లోని గెస్టుహౌస్‌ను పెన్నహోబిలం కూడేరులో ఎమ్మార్వో ఆఫీసును పేల్చివేశారు. మిగతా గ్రామాలల్లో కూడా బంద్ పూర్తిగా విజయవంతమైంది.

జూన్ **12**న కా॥ నాగరాజు హత్యకు నిరసనగా జిల్లా బంద్‌ను జరిపారు. జూన్‌లో రెండు రోజుల బంద్ సందర్భంగా పోలీసులు కామ్రేడ్ నాగరాజును కాల్చిచంపారు. దీనికి నిరసనగా **24** గ్రామాల ప్రజలు ఊరేగింపులు తీసి తమ నిరసనను తెలియజేశారు. నర్సింపల్లి, గుదోళ్ళపల్లి, మాదాపురం, ససనకోట, గంగంపల్లి, వెంకటాపురం, గాదికుంట, కొట్టాల, ఎగువపల్లిల నుండి **150** మంది; తిమ్మాపురం, గరిమేకలపల్లి, ఎమ్.సి. పల్లెల నుండి **100** మంది; కుంటిమద్ది చెర్లోపల్లి, పోలేపల్లి, కంచికుంట, వామగిరి, కొత్తపల్లి, తల్లిమడుగులకాళ్ళు, కొత్తపల్లిలో **200** మంది; శివపురం, మద్దులచెర్వు, శివపురం కొట్టాల, పేరూర్, శివపురంలలో **100** మంది ఊరేగింపులు, కాగడాల ప్రదర్శనలు చేసి సభ జరిపారు.

కా॥ నాగరాజు శవాన్ని ససనకోట, వెంకటాపురం, గాదికుంట, ఎగువపల్లి, రుద్చార్లపల్లి, పేరూరు, కొట్టాల గ్రామాలలో **24** వాహనాలలో **1500** మంది కా॥ నాగరాజు స్వగ్రామమైన పి.ఆర్. కొట్టాలలో ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఊరేగింపుతీసి సభ జరిపారు. జూన్ **12**న తిరిగి పి.ఆర్. కొట్టాలలో ఆరు గ్రామాల నుండి వచ్చిన **100** మంది ప్రజలు కలిసి ఊరేగింపుతీసి సభ జరిపారు.

ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా తగరకుంటలో అగ్రికల్చరల్ ఆఫీసును, సోమరవాండ్లపల్లి వద్ద బస్సును, MPR డ్యామ్‌లో టెలిఫోన్ ఎక్స్ఛేంజిని, ఆర్టీసి బస్సును తగులబెట్టారు.

### జన్మభూమి బహిష్కరణ

'జన్మభూమి కాదు దున్నేవారికే భూమి' కావాలని, 'శ్రమదానం కాదు శ్రమకు తగ్గ ప్రతిఫలం' కావాలంటూ రెండవ విడత జన్మభూమి కార్యక్రమానికి చంద్రబాబు బూటకపు సంస్కరణలకు వ్యతిరేకంగా ఆత్మకూరు ఏరియా మొత్తం వాల్‌పోస్టర్లు, వాల్ రైటింగ్స్, బ్యానర్లు, **3000** కరపత్రాల ద్వారా ఆత్మకూరు టౌన్‌లో రైటింగ్స్ ద్వారా ప్రజలకు తెలియజేశారు. మన ప్రజా సంఘాలున్న గ్రామాలలో జన్మభూమిని ఎలాగైనా అమలు జరపాలని ముందుగానే

పోలీసులను గ్రామాలలోకి పంపించి ప్రజలను భయపెట్టి నక్సలైట్లకు సహకరిస్తే లోన్లు, యితరత్రా అన్నింటినీ బంద్‌చేస్తామని, జన్మభూమిలో పాల్గొనకపోతే ఎన్‌కౌంటర్లు చేస్తామని బెదిరించినా ప్రజలు భయపడక ఎర్రమఠం, మాడుగుల, నల్లకాల్వ, వడ్ల రామాపురంలలో; వెంకటాపురం, కృష్ణాపురం, అమలాపురం, సిద్దాపురం గ్రామాలలో జన్మభూమిలో ప్రజలు పాల్గొనకుండా బహిష్కరించారు. వడ్లరామాపురం గ్రామాన్ని నక్సలైట్ల ప్రభావం నుండి ప్రజలను దూరం చేయడానికి ఎస్.పి. కోటేశ్వరరావు దత్తతగ్రామంగా ప్రకటించాడు. శ్రమదానం కోసం ప్రజలను పిలిస్తే ఎవ్వరూ పాల్గొనకపోగా, పోలీసులే మూడు రోజులు చెరువు తవ్వి సగంపని చేసి వెళ్ళిపోగా, ఊరిలో స్కూల్ కట్టిస్తానని, మీ గ్రామాన్ని అభివృద్ధిచేస్తాం అని చెప్పిన వీళ్ళ కపటప్రేమను గ్రహించిన ప్రజలు జన్మభూమిని బహిష్కరించారు.

చంద్రబాబు బూటకపు మూడవ విడత జన్మభూమిని బహిష్కరించాలని ఏరియాలో పోస్టర్లు వేసి మూడు గ్రామాలలో క్యాంపెయిన్ చేశారు. దాంతో నాలుగు గ్రామాల ప్రజలు పూర్తిగా, మూడు గ్రామాల ప్రజలు పాక్షికంగా జన్మభూమిని బహిష్కరించారు. వేంపెంట గ్రామంలోకి వచ్చిన అధికారులను హాస్పిటల్‌కు, పొలాలకు నీరుకావాలనీ, వడ్లరామాపురంలో రోడ్డు బాగుచేయాలనీ, నకిలీ విత్తనాలు వద్దనీ, పశువుల ఆసుపత్రి కావాలనీ, దొంగు సమస్య పరిష్కరించాలని 100 మంది ప్రజలు డిమాండుచేసి ఎమ్మార్వోను గ్రామం నుండి వెళ్ళగొట్టారు. బానకచెర్లలో రోడ్డు బాగుచేసుకోవడానికి బిలుకు తోలుకుంటే ఆ బిలుకు రోడ్డుకు పోయాలని వచ్చిన అధికార్లను మీరు అవసరం లేదు మాకు మరుగుదొడ్డు కావాలి, తాగడానికి నీరు కావాలి, ముందు అవి పరిష్కరించండి చాలు అని నిలదీయగా యిక చేసేదిలేక వెళ్ళిపోయారు. ఎర్రమఠంలో చెట్లు నాటడానికి వచ్చినవారిని తాము గతంలో చెప్పన సమస్యలు పరిష్కరించకుండా చెట్లు నాటడం అవసరంలేదంటూ స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు, సంఘం కలిసి వెనక్కి పంపారు. జన్మభూమి పేరుతో గ్రామాలలోకి వెళ్తుంటే ప్రజలు వ్యతిరేకిస్తున్నారంటూ NSS పేరుతో వచ్చి పనులుచేయగా ప్రజలు తిప్పిపంపారు.

గుంటూరుజిల్లా దుర్గి మండలంలోని నరమాలపాడు, గుడిపాటి చెరువు గ్రామాలలో ఉద్యమప్రభావం వున్న గ్రామాలన్నింటిలో జన్మభూమిని ప్రజలు బహిష్కరిస్తూ తమ నిరసనను తెలియజేశారు.

### అమరవీరుల సంస్మరణ సభలు

భవనాశి ఏరియా అంతటా జూలై 28న అమరవీరుల సంస్మరణ వారాన్ని పాటించాలని 200 వాల్‌పోస్టర్లు, 3,500 కరపత్రాలతో ప్రచారంచేశారు. మండల సెంటర్లు అయిన ఆత్మకూరు, పాముల పాడు, కొత్తపల్లి మండలాలల్లో పోస్టర్లు, కరపత్రాలు పంచారు. ఎర్రమఠం, వడ్లరామాపురం, వెంకటాపురం, నల్లకాల్వ, బానకచెర్ల, వేంపెంట, ఇస్కాల గ్రామాలలో జె.ఎన్.ఎమ్. ట్రూప్ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకున్నారు. రైతుకూలీ సంఘం, విప్లవ మహిళా సంఘం, రాడికల్ బాలల సంఘంలలో ఐదుగురితో జె.ఎన్.ఎమ్. టీమ్ ప్రోగ్రాంను యిచ్చి ప్రతి గ్రామంలో కాగడాల ప్రదర్శనలతో ఊరేగింపుతీసి గ్రామ సెంటర్‌లో ఎర్ర జెండాను ఆవిష్కరించి అమరులకు పాటలు, డ్యాన్సులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఎర్రమఠంలో 150 మందితో ఊరేగింపు, 200 మందితో బహిరంగసభ ముసలిమడుగులో 60 మందితో ఊరేగింపు 100 మందితో బహిరంగసభ, వడ్లరామాపురంలో 100 మందితో ఊరేగింపు, 200 మందితో సభ, నల్లకాల్వలో 100 మందితో ఊరేగింపు 200 మందితో సభ, బానకచెర్లలో ఎర్రజెండాలతో, బ్యానర్లతో 200 మందితో ఊరేగింపు 300 మందితో సభ, వేంపెంటలో ఎర్రజెండా బ్యానర్లతో 300 మందితో ఊరేగింపు, 500 మందితో సభ, ఇస్కాలలో 150 మందితో ఊరేగింపు 200 మందితో సభలు జరుపుకున్నారు. వేంపెంట, బానకచెర్ల గ్రామాలు అమరుల చిహ్నాలుగా వుండాలని 14వ తేదీ రాత్రికి రాత్రే వేంపెంటలో 9 అడుగుల స్థూపాన్ని 60 మంది, బానకచెర్లలో 30 మంది సంఘం, ప్రజలు కలిసి మొత్తం కలిసి 7 అడుగుల స్థూపాన్ని నిర్మించుకున్నారు.

గుంటూరుజిల్లా దుర్గి మండలం అడిగొప్పుల గ్రామంలో అమరవీరుల సంస్మరణ 'ప్రభ' నిర్మాణం చేసి 600 మందికి పైగా ప్రజలు ఊరేగింపుగా నినాదాలు చేస్తూ అమరులకు జోహార్లర్పిస్తూ సభను నిర్వహించారు. గుడిపాటి చెరువు గ్రామంలో ఎర్రజెండా నెగురవేసి సంస్మరణసభ జరిపారు. నరమాలపాడు, మిరియాల, కంచరగుంట, ముటుకూరు, నెహ్రూనగర్ గ్రామాలలో కాగడాల ప్రదర్శనలు జరిపి సభను నిర్వహించారు.

### మేడే ఉత్సవాలు

భవనాశి ఏరియాలో ఐదు గ్రామాలలో ప్రజలు మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. వేంపెంట గ్రామంలో 200 మంది కాగడాల ప్రదర్శనతో ఊరేగింపుతీసి గ్రామ సెంటర్‌లో 400 మందితో బహిరంగసభలో జననాట్యమండలి పాటలతో, నృత్యాలతో సభను జరుపుకున్నారు. సభలో ప్రపంచ ప్రజలారా, సకలదేశ కార్మికులారా ఏకంకండంటూ చికాగో అమరుల స్ఫూర్తిని కొనియాడారు. వడ్లరామాపురంలో వీధివీధినా కాగడాల ప్రదర్శన చేసి జె.ఎన్.ఎమ్. పాటలతో, నినాదాలతో గ్రామ బహిరంగసభ పెట్టగా యీ సభకు 200 మంది ప్రజలు హాజరైనారు. బానకచెర్లలో 150 మందితో, నల్లకాల్వలో 60 మందితో, ఎర్రమఠంలో 150 మందితో మేడే ఉత్సవాలు జరుపుకున్నారు. ❑

---

*(33వ పేజీ తరువాయి)*

### ముమీయా అబుజమాల్ ఉరితీతకు నిరసనగా

ఫిలడెల్ఫియా ప్రభుత్వాన్ని గడగడ వణికిస్తూ తెల్ల జాత్యంహకారానికి వ్యతిరేకంగా నల్లజాతీయుల హక్కుల కోసం పోరాడుతూ, కవిగా, రచయితగా, పౌరహక్కుల నాయకుడిగా పనిచేసిన 25 సం॥ల యువకుడైన ముమీయా అబుజమాల్‌ని అమెరికా ప్రభుత్వం 1995 ఆగస్టు 17న ఉరిశిక్ష విధించడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు తమ నిరసనను తెలియజేశారు. 1995 జూలై 3న ఫిలడెల్ఫియా నగరంలో జూలై 12న అమెరికా జాత్యంహకార పోరాటదినంగా పాటించాలని జూలై 3న జరిపిన ఊరేగింపులో పిలుపునిచ్చారు. దీంట్లో భాగంగా ఏరియావ్యాప్తంగా ఆర్.వై.ఎల్., ఆర్.సి.ఎస్.లు అతన్ని ఉరితీయడాన్ని ఖండిస్తూ, నల్లజాతి న్యాయమైన హక్కుల పోరాటాలకు మద్దత్తుగా, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని పోస్టర్లు వేసి పేపరు స్టేట్‌మెంట్లు యివ్వడమేగాక జూలై 12న కొల్లూర్, ఐనాపూర్‌లలో ఊరేగింపులు తీశారు. ❑

# సి.ఐ.ఎస్.ఎఫ్ అరాచకాల్ని నిరసిస్తూ, క్యాంపుల ఎత్తివేతకై డిమాండ్‌చేస్తూ నిరవధిక సమ్మె సాగించిన సింగరేణి కార్మికులు

**1991** మధ్య భాగంలో సింగరేణిలోకి సి.ఐ.ఎస్.ఎఫ్ క్యాంపుల్ని, కాపలాను ఏర్పర్చాక దొంగతనాలు అరికట్టబడి కంపెనీకి లాభం చేకూరకపోగా ఒకవైపు దొంగతనాలు, అక్రమంగా బొగ్గు తరలించడం పెరిగిపోగా మరొకవైపు కార్మికులపై సి.ఐ.ఎస్.ఎఫ్ దాడులు, అరాచకాలు పెరగడం, అందుకు నిరసనగా కార్మికులు అనేకమార్లు నిరవధిక సమ్మెలకు పూనుకోవడం సాగుతూ ఉంది. అనేకమార్లు నిరవధిక సమ్మెలు జరిగినా, సమ్మెలకు తట్టుకోలేక కంపెనీ అధికార్లు, సి.ఐ.ఎస్.ఎఫ్. అధికార్లు, జవాన్లు అనేకమార్లు కార్మికుల ముందు బహిరంగంగా క్షమాపణలు చెప్పినా, జవాన్లపై చర్యలు తీసుకోవడం జరుగుతూ వచ్చినా కూడా సి.ఐ.ఎస్.ఎఫ్. జవాన్ల అరాచకాలు మాత్రం ఆగిపోకపోగా దినదినం పెచ్చరిల్లుతున్నాయి. లాఠీలతో బాదడం, తూటాలు పేల్చి గాయపర్చడం, అత్యాచారాలు సాగించడం, అరెస్టులు చేసి హింసించి కేసులు పెట్టడం లాంటి దురాగతాలు సాగుతున్నాయి.

మందమర్రి డివిజన్‌లోని కె.కె. (కళ్యాణిఖని) రెండవ గనిపై **9.2.97** నాటి రాత్రి **11** గంటల సమయంలో గనిపై నుండి రెండు ఇనుప బోల్ట్‌రాడ్స్‌ను ఎవరో ఓ కార్మికుడు ఎత్తుకెళ్లుతూ పరుగెట్టాడని చెప్పి డ్యూటీలో ఉండి అటు వైపు నుండి వస్తుండే వేరొక కార్మికుణ్ని సి.ఐ.ఎస్.ఎఫ్. జవాన్లు దొరకబట్టి చితకబాదారు. ఈ విషయం మిగతా కార్మికులకు తెలిసి జవాన్ల చర్యకు ఆగ్రహించి జవాన్లను చుట్టుముట్టి దేహశుద్ధి చేశారు. జవాన్లను దేహశుద్ధి చేస్తుండగా తప్పించుకొనిపోయి సి.ఐ.ఎస్.ఎఫ్. క్యాంపులో రిపోర్టు చేయడంతో సి.ఐ.ఎస్.ఎఫ్ సబ్ ఇనస్పెక్టర్ భానుకుమార్ నాయకత్వంలో **50** మంది సి.ఐ.ఎస్.ఎఫ్ జవాన్లు కె.కె. **2** గని కార్మికులపై దాడిచేసారు. పోలీసుల రాక్షస దాడిలో **12** మంది కార్మికులు గాయపడ్డారు. అందులో ఇద్దరు కార్మికులకు తీవ్రమైన గాయాలై ఒకరికి తలపగిలింది. మరొకరికి చేయి విరిగింది. ఈ అరాచకాన్ని సహించలేక ప్రశ్నించిన కంపెనీ అధికార్లను సైతం తరిమికొట్టారు. కాలర్ పట్టి ఎత్తి తన్నారు. గాయపడ్డ కార్మికుల్ని వ్యానులో వేసుకొని వెళ్లిపోయి హాస్పిటల్‌కు తీసుకుపోకుండా కాలనీకి దగ్గర రోడ్డు పక్క పడేసి వెళ్లిపోయారు. వారిని గని మేనేజర్ మరియు కార్మికులు కల్సి దవాఖానాలో చేర్పించారు. ఉదయానికల్లా ఈ వార్త డివిజన్‌వ్యాపితంగా పాకిపోయి సి.ఐ.ఎస్.ఎఫ్ దాడిని నిరసిస్తూ కె.కె. **1,2,5,5**ఏ, ఎస్.ఎం.జి-**1,3**; కాసిపేట బ్లాక్ గనులకు చెందిన మొత్తం ఏడు గనుల కార్మికులు **10.2.97** నాటి మొదటి బదిలీ నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. దాదాపు ఐదు వందలమంది కార్మికులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోఖో జరిపారు. గంటవరకు జరిగిన రాస్తారోఖో మూలంగా రెండు కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో రాస్తారోఖో విరమణ జరిగి జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఊరేగింపుగా పోయి జనరల్ మేనేజర్ బైటకు రావాలని డిమాండ్ చేస్తూ పోలీసుల చర్యల్ని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ఆఫీసుముందు బైఠాయించారు. కార్మికుల డిమాండ్ మేరకు జనరల్ మేనేజర్ బైటకు వచ్చి కార్మికులతో మాట్లాడక తప్పలేదు. సింగరేణి నుండి సి.ఐ.ఎస్.ఎఫ్ క్యాంపులను ఎత్తివేయాలని, కార్మికులపై దాడి జరిపిన జవాన్లపై హత్యాప్రయత్నం నేరం క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, గాయపడ్డ కార్మికులకు మైన్ ఆక్సిడెంట్ రిపోర్టు రాసి వైద్య సదుపాయం కల్పించాలని (గాయాలు మానేవరకు వైద్య సదుపాయంతో పాటు జీతం చెల్లించే విధంగా) అంటూ డిమాండ్ చేసి డిమాండ్ల పత్రాన్ని సమర్పించి సమ్మెను కొనసాగించారు.

స్వంత చొరవతో కార్మికులు పోరాటాన్ని సాగిస్తుండగా పోరాటానికి దూరంగా ఉంటే కార్మికుల చేత వ్యతిరేకతకు గురికాబడుతామని కార్మికుల పోరాటం మిలిటెంటు రూపం ధరించగలదేమోననే భయంతో సాజక్‌తో పాటు జాతీయ ట్రేడ్ యూనియన్లు అఖిలపక్ష కమిటీగా ఏర్పడి, సమ్మెకు నాయకత్వం వహించేందుకు పూనుకొని పోరాటపు పోజులు పెడుతూనే సమ్మెను నీరుగార్చేందుకు పూనుకున్నారు. ఈ క్రమంలో సి.కా.స ఇచ్చిన పిలుపు మేరకు కార్మికుల సమ్మెకు మద్దతుగా, సి.ఐ.ఎస్.ఎఫ్ చర్యలకు నిరసనగా మందమర్రి పట్టణబంద్ జరిగింది. మందమర్రి కార్మికుల సమ్మెకు మద్దతుగా శ్రీరాంపూర్, బెల్లంపల్లి డివిజన్లలోని కొన్ని గనులలో ఒక రోజు సమ్మె జరిగింది. కాగా సింగరేణి నుండి సి.ఐ.ఎస్.ఎఫ్ క్యాంపుల్ని ఎత్తివేయాలనేది కార్మికుల ప్రధాన డిమాండ్ కాగా ఈ డిమాండ్‌నే పక్కకు పెట్టి మిగతా డిమాండ్లపై చర్చలు జరిపి **14-2-97**న ఒప్పందం కుదుర్చుకున్నారు. **1)** సి.ఐ.ఎస్.ఎఫ్. జవాన్లు వారికి నిర్దేశించిన చెక్‌పోస్టులోనే ఉండి కాపలా కాస్తుంటారు. గని ఆవరణలోకి రారు. **2)** ఎవరైనా కార్మికుడు దొంగతనానికి పాల్పడితే అతన్ని గని మేనేజర్‌కు అప్పగించాలి. **3)** కార్మికుడిని కొట్టిన అవతార్‌సింగ్ అనే జవానును సస్పెండ్ చేయడం. ఈ డిమాండ్లకు యాజమాన్యం ఒప్పుకున్నట్లుగా కార్మికుల ముందు అఖిల పక్షకమిటీ తెలియపర్చి సమ్మెను విరమించాలని పిలుపునిచ్చింది. జవాన్‌ను సస్పెండు చేస్తున్నట్లుగా కార్మికులముందు సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారి తెలియ పర్చి క్షమాపణ వేడుకున్నాడు. క్యాంపుల్ని ఎత్తివేసే డిమాండ్‌ను వదిలివేసినందుకు సమ్మెను విరమింపజేయడానికి కె.కె.-**2** గని కార్మికులు యిష్టపడనందుకు వివిధ రకాలుగా కార్మికులకు నచ్చ చెప్పారు. సమ్మె కాలాన్ని సెలవు దినాలుగా పరిగణింపజేయిస్తామని, గాయపడ్డ కార్మికులకు సులభమైన పనులు కల్పించగలమని నమ్మించారు. చివరకు పాక్షికమైన విజయంతో అయిష్టంగానే **15.2.97**న కార్మికులు సమ్మెను విరమిస్తూ అఖిలపక్ష నాయకత్వంపై అసహ్యాన్ని పెంచుకున్నారు. ఏరు దాటాక తెప్పను తగలేసినట్లుగా సమ్మె విరమణ జరిగాక సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించేందుకు మేనేజిమెంటు నిరాకరించడంతో తిరిగి కె.కె.**2** గని కార్మికులు ఫిబ్రవరి **18, 20** తేదీలలో రెండు రోజులు సమ్మె చేసి నిరసన తెలిపారు. ✧

# మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్, సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పార్టీయూనిటీ)లకు బహిరంగ విజ్ఞప్తి

బీహార్ ఎమ్.సి.సి., సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పార్టీయూనిటీ)ల కామ్రేడ్స్ మధ్య కొనసాగుతున్న సాయుధ ఘర్షణలు భారతదేశంలోని విప్లవ శిభిరంలో తీవ్ర విచారాన్ని, ఆందోళనను కల్గిస్తున్నాయి. ఈ సాయుధ ఘర్షణలు యిరు పక్షాలకు చెందిన సాయుధ గెరిల్లా దళాలకు, గ్రామస్థాయి ప్రజాసంఘాలకు చెందిన పలువురు సభ్యుల, సానుభూతిపరుల మరణానికి దారితీస్తున్నాయి. ఈ ఆత్మహత్యా సదృశ్య యుద్ధంలో స్త్రీలనూ, పిల్లలనూ కూడా మినహాయించకుండా చంపటం అన్నది తీవ్రంగా ఖండించదగింది. కొనసాగుతున్న యీ ఘర్షణల ఫలితంగా దక్షిణ మధ్య బీహార్‌లోని పలు గ్రామాల ప్రజల మధ్య బీభత్సకరమైన వాతావరణం నెలకొన్నది.

గత రెండు దశాబ్దాలకు పైగా వర్గశత్రువుకు వ్యతిరేకంగా రాజీలేని వర్గపోరాటాన్ని నిర్వహిస్తున్న విప్లవపార్టీల మధ్య యీ సాయుధ ఘర్షణలు రేగడం కడు విచారకరమైంది. నూతన ప్రజస్వామిక విప్లవ లక్ష్యాన్ని సమైక్యంగా పురోగమింపజేసేందుకు గాను ఉమ్మడి శత్రువులకు వ్యతిరేకంగా భుజంభుజం కలిపి విప్లవకర శక్తులు పోరాడవలసిన సమయం ఆసన్నమైన సమయంలో యీ రకమైన దాడులు విప్లవ ప్రయోజనాలకు పలు నష్టాలను కల్గజేస్తున్నాయి.

విప్లవోద్యమాన్ని పురోగమింపజేసే క్రమంలో విప్లవశక్తుల మధ్య సమస్యలు తలెత్తడం అసహజం కాదు. కాని మార్క్సిస్టు, లెనినిస్టులుగా యీ సమస్యలను కామ్రేడ్లీ పద్ధతిలో పరిష్కరించుకోవడమే ఉత్తమం. విప్లవశక్తుల మధ్య వైరుధ్యమనేది శత్రుపూరితంకాని వైరుధ్యం. కాగా తమ మధ్య ఏర్పడిన వైరుధ్యాన్ని ఎమ్.సి.సి., పార్టీయూనిటీలు శత్రుపూరిత వైరుధ్యంగానే పరిగణించడం బాధాకరమైంది. బీహార్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా విప్లవోద్యమ ప్రయోజనాలపై తీవ్రంగా ప్రభావం చూపే యీ అనారోగ్యకర పరిణామాల పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) కేంద్రకమిటీ తీవ్ర విచారాన్ని ప్రకటిస్తున్నది.

పరస్పర వ్యతిరేకంగా యిప్పటికీ సాగుతున్న దాడులను యికనుండైనా తక్షణమే ఆపివేయాలని, తమ మధ్య వివాదాలను రేపుతున్న సమస్యల పరిష్కారానికిగాను అవసరమైన చర్యలకు పూనుకోవాలని యీ రెండు పార్టీల కామ్రేడ్స్ విజ్ఞప్తి చేస్తున్నాం.

విప్లవ క్యాంపు ప్రయోజనాలను తీవ్రంగా దెబగికొడుతున్న యీ సాయుధ ఘర్షణల నేపథ్యంలో పై సోదర విప్లవ పార్టీలు రెండూ కింది చర్యలను అనుసరించాలని కోరుతున్నాం.

1. దాడులను ఎవరు మొదలుపెట్టారన్నదాంతో పనిలేకుండా రెండు పక్షాలూ తక్షణం సాయుధ ఘర్షణలను నిలిపివేసి చర్చల ద్వారా మాత్రమే విబేధాలను పరిష్కరించుకోవడానికి కట్టుబడాలి.

2. ప్రజల ప్రయోజనాలను దెబగితీసే చర్యలన్నింటినీ యిక నుండి ఆపివేయాలి. చివరకు రివిజనిస్టులతో, కుహనా విప్లవకారులతో ఘర్షిస్తున్నప్పుడు కూడా ఆత్మరక్షణా నిమిత్తమే యీ రెండు పక్షాలూ సాయుధ చర్యలను చేపట్టాలి. ఏ పరిస్థితుల్లోనూ అవతలి పక్షంలోని ప్రజలపై దాడులు జరపరాదు.

**ప్రియమైన కామ్రేడ్స్ !**

జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ విప్లవ పరిస్థితి అదొగితంగా వున్న ప్రస్తుత నేపథ్యంలో ప్రజల సమస్యలపై సమైక్య పోరాటాలను నడపడం, ఎన్నడూ లేనంతగా తీవ్రమవుతున్న రాజ్య నిరగింధపు క్రూరత్వాన్ని ఎదుర్కోవడానికి శక్తులన్నింటినీ సమీకరించడం నిజమైన విప్లవకారుల చారిత్రిక బాధ్యత. బీహార్‌లో కామ్రేడ్లీ వాతావరణాన్ని నెలకొల్పేందుకు, సరైన మార్క్సిస్టు లెనినిస్టు పద్ధతిలో తమ మధ్య వైరుధ్యాలను పరిష్కరించుకోవడానికి, తద్వారా భారతదేశంలో విప్లవక్యాంపును బలోపేతం చేయడానికీ ఎమ్.సి.సి., పి.యు. పార్టీలు తగిన చర్యలను చేపడతాయని మేం మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.

కేంద్రకమిటీ,

25.10.1997 **సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్)**